జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | బుధవారం, 28 మే 2025 | సంపుటి: 18 | సంచిక: 81 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , జేష్ఠ మాసము , ఉత్తరాయణము , గ్రీష్మ రుతువు , సూర్యోదయం : 05:51 AM , సూర్యాస్తమయం : 06:42 PM. దిన ఆనందాది యోగము : అమృత యోగము, ఫలితము: కార్యసిద్ధి , నూతన ఆభరణ వస్త్ర లాభము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## ఘనంగా పద్మ పురస్కారాలు

### అవార్డులు అందుకున్న శోభన, మందకృష్ణ

న్యూఢిల్లీ,మే27(ప్రజాజ్యోతి): ఢిల్లీలో 'పద్మ' పురస్కారాల రెండో విడత ప్రదానోత్సవం ఘనంగా జరిగింది. రాష్ట్రపతి భవన్‌లో మంగళవారం సాయంత్రం ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము పలు రంగాల్లో విశేష సేవలందించిన పలువురికి ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారాలను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో సినీనటి శోభన

మిగతా1 2లో..

## కాళేశ్వరం కమిషన్ విచారణకు కేసీఆర్ హాజరు?

హైదరాబాద్,మే27(ప్రజాజ్యోతి): కాళేశ్వరం కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. జూన్ 5వ తేదీన పీసీ ఘోష్ కమిషన్ ముందు కేసీఆర్ విచారణకు హాజరు కావాలని నిర్ణయించినట్లు తెలుస్తుంది. గులాబీ బాస్ కి కాళేశ్వరం మిషన్ నోటీసులు ఇచ్చినప్పటికీ నుంచి పార్టీలో కమిషన్ ముందు హాజరు కావాలా లేదా అని అంశంపై తర్జనభర్జన జరిగింది.. కానీ, చివరకు వచ్చే

మిగతా 2లో..

# భూ భారతి రైతు చుట్టం

## భూ భారతి పేద రైతులకు చుట్టం

- ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలి
- జూన్ 3నుంచి మూడోదశ రెవెన్యూ సదస్సులు
- ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో కొత్త టెక్నాలజీని వాడాలి
- అధికారులు క్షేత్రస్తాయిలో పర్యటించాలి
- ధాన్యం కొనుగోళ్లలో దుష్ప్రచారాలను ఎండగట్టాలి
- మంత్రులు, అధికారులతో సీఎం రేవంత్ వీడియో కాన్ఫరున్స్

హైదరాబాద్,మే27(ప్రజాజ్యోతి): భూభారతి పేద రైతులకు చుట్టమని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. దీనిపై ప్రజల్లో అవగాహన కల్పించాలని అన్నారు. జూన్ 3 నుంచి 20 వరకు మూడో దశ రెవెన్యూ సదస్సులు నిర్వహించాలని ఆయన అధికారులను ఆదేశించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో మంత్రులు, అధికారులతో సిఎం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమీక్షకు మంత్రులు, ఉన్నతాధికారులు, కలెక్టర్లు హాజరయ్యారు. ధాన్యం సేకరణ, ఇందిరమ్మ ఇళ్లు, భూభారతిపై ఈ సమీక్షలో చర్చించారు. ఇందిరమ్మ ఇళ్లకు మేస్త్రీ ఛార్జీలు, క్రషర్ ధరలను పర్యవేక్షించాలని సిఎం అన్నారు. మండలస్థాయిలో ధరల నియంత్రణ కమిటీ వేయాలని పేర్కొన్నారు. ఉచిత ఇసుక కూపన్లు సకాలంలో సరఫరా చేయాలని తెలిపారు.

మిగతా 2 లో..



## భట్టితో త్రీమెన్ కమిటీ భేటీ

### ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కమిటీ ఏర్పాటు
### 29వ తేదీన సబ్ కమిటీ సమావేశం

హైదరాబాద్,మే27(ప్రజాజ్యోతి): తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ముగ్గురు సీనియర్ ఉన్నతాధికారులతో కమిటీని ఏర్పాటు చేసింది.) రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కతో త్రిమెన్ కమిటీ- అధికారులు మంగళవారం సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఉద్యోగుల సమస్యలను డిప్యూటీ- సీఎంకు వారు వివరించారు. ఉద్యోగ సంఘాలు లేవనెత్తిన సమస్యలకు సంబంధించిన సమాచారాన్ని ప్రజాభవన్ లో డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్కకు త్రిమెన్ కమిటీ- అధికారులు వివరించారు. అయితే, ఈ నెల 29వ తేదీన సబ్ కమిటీ- సమావేశం నిర్వహిస్తామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. ఆ సమావేశంలో ఉద్యోగ సంఘాలు లేవనెత్తిన అంశాలు, వాటి పరిష్కారానికి సంబంధించిన సమాచారాన్ని సబ్ కమిటీ- భేటీలో వివరించాలని అధికారుల కమిటీ-కి డిప్యూటీ- సీఎం సూచనలు చేశారు. అలాగే, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ సంబరాలు అంబరాన్ని అంటాలని చెప్పుకొచ్చారు. రాష్ట్ర కీర్తి ప్రతిబింబించేలా విజయోత్సవాలు నిర్వహించాలని డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క వెల్లడించారు.

## వైరా మాజీ ఎమ్మెల్యే మదన్‌లాల్ కన్నుమూత

ఖమ్మం,మే27(ప్రజాజ్యోతి): వైరా మాజీ ఎమ్మెల్యే బాణోత్ మదన్ లాల్ గుండెపోటుతో మంగళవారం ఉదయం కన్నుమూశారు. నాలుగు రోజుల క్రితం అస్వస్థతకు గురైన ఆయన.. హైదరాబాద్‌లోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. గతవారం ఖమ్మంలోని ఆయన నివాసంలో తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. మెరుగైన వైద్యం కోసం ఏఐజీ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో మదన్ లాల్ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు

మిగతా 12 లో..

## ఉభయ తెలుగు రాష్ట్రాలకు కొత్త జడ్జిలు

న్యూఢిల్లీ,మే27(ప్రజాజ్యోతి): దేశంలోని వివిధ రాష్ట్రాల్లో11 హైకోర్టులకు చెందిన 21 మంది జడ్జిల బదిలీకి సుప్రీంకోర్టు కొలీజియం సిఫారసు చేసింది. మద్రాస్ హైకోర్టు జడ్జి జస్టిస్ బట్టు దేవానంద్ ఏపీ హైకోర్టుకు, కర్ణాటక హైకోర్టు జడ్జి జస్టిస్ సుమలత తెలంగాణ హైకోర్టుకు, కర్ణాటక హైకోర్టు జడ్జి జస్టిస్ లలిత కన్నెగంటి తెలంగాణ హైకోర్టుకు, పాట్నా హైకోర్టు జడ్జి జస్టిస్ అభిషేక్‌రెడ్డి తెలంగాణ హైకోర్టుకు బదిలీ చేయాలని కొలీజియం పేర్కొంది.

## మోడీ హయాంలో దేశం ఆర్థికంగా బలోపేతం

- ఎకానమిలో నాలుగో స్థానంలో భారత్
- అంజయ్యకు జరిగిన అవమానమే.. రేవంత్‌కు జరిగింది
- సిఎం రేవంత్‌కు అపాయింట్‌మెంట్ ఇవ్వని రాహుల్
- ఆపరేషన్ సిందూర్, ఆర్మీని అవమానిస్తే ప్రజలు సహించరు
- మోడీ 11 ఏళ్ల పాలనను చూసి తట్టుకోలేక పోతున్న ఖర్గే
- బీజేపీ రాజ్యసభ సభ్యులు డాక్టర్ లక్ష్మణ్

హైదరాబాద్,మే27(ప్రజాజ్యోతి): మోదీ పాలనలో న్యాయవ్యవస్థ బలోపేతం అయిందని బీజేపీ రాజ్యసభ సభ్యులు డాక్టర్ లక్ష్మణ్ ఉద్ఘాటించారు. కాంగ్రెస్ హయాంలో దేశం ఎకానమిలో పదోస్థానంలో ఉండేదని.. మోదీ పాలనలో 4వ అతిపెద్ద ఎకానమీ దేశంగా ఎదిగిందని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ మూడుసార్లు ఎన్నికల్లో ఓడిపోయిందని.. అయినా ప్రధానిగా మోదీ ఎదుగుదలను జీర్ణించుకోలేక పోతున్నారని మండిపడ్డారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ అపాయింట్‌మెంట్ ఇవ్వకపోవడమనేది తెలంగాణ ప్రజలకు జరిగిన అవమానంగా చూడాలని

మిగతా 2 లో..



## జూన్ 2నుంచి రాజీవ్ యువ వికాసం మంజూరు

### డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడి

హైదరాబాద్,మే27(ప్రజాజ్యోతి): రాజీవ్ యువవికాసంపై తెలంగాణ డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క, మంత్రి సీతక్క సమావేశం నిర్వహించారు. జూన్ 2 నుంచి 9 వరకు రాజీవ్ యువ వికాసం మంజూరు పత్రాలు పంపిణీ చేయనున్నట్లు- భట్టి విక్రమార్క వెల్లడించారు. జూన్ 15 తర్వాత రాజీవ్ యువ వికాసం యూనిట్ల గ్రౌండింగ్ ఉంటుందని, అక్టోబర్ 2 నాటికి 5లక్షల మందికి దశలవారీగా లబ్ధి చేకూరేలా ప్రణాళిక వేసినట్లు- తెలిపారు. తొలి విడతలో రూ.లక్షలోపు యూనిట్లకు

మిగతా 12 లో..



## ఉగ్రవాద ముల్లును ఏరిపడేస్తాం

### దేశాన్ని ముక్కలు చేసిన దగ్గరనుంచీ పాక్‌ది ఉగ్రబాటే

- పివోకే స్వాధీనంలో పటేల్ మాటలను లెక్కచేయని పాలకులు
- అదే ఇప్పటికీ మనలను వేధిస్తోంది
- గుజరాత్ పర్యటనలో ఎల్లెడలా దేశభక్తి కనిపించింది
- ఇది భారత్ ప్రజల హృదయాలను ఆవిష్కరించింది
- రెండోరోజు గుజరాత్ పర్యటనలో మోడీ



గాంధీనగర్,మే27(ప్రజాజ్యోతి): భారత్ నుంచి ఉగ్రవాద ముల్లును ఏరేస్తామని ప్రధాని మోడీ చెప్పారు. గుజరాత్ పర్యటనలో భాగంగా రెండోరోజు మంగళవారం ప్రధాని మోడీ గాంధీనగర్‌లో ర్యాలీ నిర్వహించారు. తర్వాత మహాత్మా మందిర్‌లో రూ.5,536 కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ప్రధాని మాట్లాడుతూ.. మరోసారి పాకిస్తాన్‌ను లక్ష్యంగా చేసుకుని కీలక వ్యాఖ్యలు చేశారు. దేశం నుండి ఉగ్రవాద ముల్లును తొలగించాలని తమ ప్రభుత్వం నిర్ణయించిందని చెప్పారు. నేను గత రెండు రోజులుగా గుజరాత్‌లో ఉన్నాను. నిన్న వడోదర, దాహోద్, భుజ్, అహ్మదాబాద్.. ఈరోజు గాంధీనగర్‌ను సందర్శించాను. నేను ఎక్కడికి వెళ్ళినా.. అది కాషాయ సముద్రం గర్జించే శబ్దంలాగా, దేశభక్తి తరంగంలా అనిపించింది. కాషాయ సముద్రం గర్జన, రెపరెపలాడే త్రివర్ణ పతాకం, ప్రతి హృదయంలో మాతృభూమి పట్ల అపారమైన ప్రేమను చూపించింది. ఇది చూడటానికి మరపురాని దృశ్యం అని

మిగతా 2 లో..

### సెప్టెంబర్ 15 వరకు ఐటీఆర్ గడువు పొడిగింపు

న్యూఢిల్లీ,మే27(ప్రజాజ్యోతి): ఆదాయపు పన్ను రిటర్నుల దాఖలుపై ఐటీ విభాగం కీలక నిర్ణయం తీసుకుంది. 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన పన్ను రిటర్నుల దాఖలు తుది గడువును సెప్టెంబర్ 15 వరకు పొడిగించినట్లు వెల్లడించింది. ఈ మేరకు ఐటీ- విభాగం కీలక ప్రకటన జారీ చేసింది. నిజానికి 2024-25 ఆదాయపు పన్ను దాఖలు చేసే తుది గడువు ఈ ఏడాది జులై 31తో ముగియనుంది. ఆ గడువును ఐటీ విభాగం తాజాగా సెప్టెంబర్ 15 వరకు పెంచింది. ఐటీఆర్ ఫారాల నోటిఫికేషన్ జారీ ఆలస్యం అయిన నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు- ఐటీ- విభాగం తెలిపింది. 2025-26 ఆర్థిక సంవత్సరానికి నోటిఫై చేసిన ఐటీ-ఆర్ ఫారాల్లో చేపట్టిన మార్పులకు అనుగుణంగా సిస్టమ్‌ను సిద్ధం చేయడానికి కొంత సమయం పడుతుందని, ఈ క్రమంలో ఎలాంటి అవాంతరాలు ఎదురు కాకుండా రిటర్నులు ఫైల్ చేయడం కోసం జులై 31తో ముగియనున్న గడువును సెప్టెంబర్ 15 వరకు పొడిగిస్తున్నట్లు- ఆదాయపు పన్ను శాఖ వెల్లడించింది.

## జూన్ 2న కవిత కొత్త పార్టీ

### షర్మిల లాగే పాదయాత్రకు సన్నాహాలు
### కేసీఆర్ డైరెక్షన్‌లోనే కవిత కొత్త పార్టీ
### ఎంపి రఘునందన్‌రావు సంచలన వ్యాఖ్యలు

మెదక్,మే27(ప్రజాజ్యోతి): తెలంగాణలో ఎమ్మెల్సీ కవిత పాదయాత్ర చేస్తారని, అలాగే జూన్ 2న కొత్త పార్టీ ప్రకటన చేస్తారని మెదక్ ఎంపి రఘునందన్ రావు తెలిపారు. జూన్ 2న కవిత కొత్త పార్టీ రాబోతుందని, పార్టీ పెట్టి షర్మిల తరహాలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పాదయాత్ర చేయనుందని అన్నారు. తుఫ్రాన్ లో రఘునందన్ రావు

మిగతా 2 లో..

## శిల్పారామంలో ఆఫ్రికన్ల సందడి

### ఆకట్టుకున్న తెలంగాణ కళా రూపాలు

హైదరాబాద్,మే27(ప్రజాజ్యోతి): ఆఫ్రికన్ ప్రతినిధులను సాంస్కృతిక ప్రదర్శనలు విశేషంగా అలరించాయి. కేంద్ర విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో 5 రోజుల పర్యటన లో భాగంగా ఆఫ్రికా ఖండంలో మధ్య, పశ్చిమ ప్రాంతాల్లోని 15 దేశాలకు చెందిన 30 మంది ఆఫ్రికన్ ప్రతినిధులు హైదరాబాద్ పర్యటన లో భాగంగా మంగళవారం శిల్పారామం

మిగతా 12 లో..

## తెలంగాణలో విస్తరిస్తున్న నైరుతి

### నైరుతికి తోడు బంగాళాఖాతంలో ఆవర్తనం
### పలు జిల్లాల్లో జోరు వానలు.. వేములవాడ జలమయం
### హైదరాబాద్‌లో దంచికొట్టిన వాన



హైదరాబాద్,మే27(ప్రజాజ్యోతి): నైరుతి రుతుపవనాలు దక్షిణ తెలంగాణలోకి విస్తరించాయి. ఉత్తర బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం ఏర్పడింది. ఈ కారణంగా రేపు, ఎల్లుండి తెలంగాణలో భారీ వర్షాలు కురవనున్నాయని వాతావరణ శాఖ ప్రకటించింది. గంటకు 40-50 కి.మీ వేగంతో ఈదురుగాలులు వీస్తాయి. భారీ వర్షాల నేపథ్యంలో బుధవారం తెలంగాణలోని 4 జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్, 14 జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేశారు. తెలంగాణలోని పలు జిల్లాల్లో బుధ, గురువారాల్లో 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. దీంతో రాబోవు రెండు, మూడు రోజులు గరిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 5 నుంచి 7 డిగ్రీలు తక్కువగా నమోదయ్యే అవకాశం ఉంది. భారీ వర్షాలు కురుస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

మిగతా 2 లో..

# సంపాదకీయం

## కోట ఆత్మహత్యల రహస్యం ఛేదించేదెవరు?

విద్యార్థుల ఆత్మహత్యలు ఆందోళన కలిగిస్తున్నాయి. ముఖ్యంగా రాజస్థాన్ కోటలో నీట్ పరీక్షల కోచింగ్ వెళుతున్న విద్యార్థులు పిట్టల్లా రాలుతున్నారు. తాజాగా కాశ్మీర్‌కు చెందిన ఓ అమ్మాయి బలవన్మరణం చెందింది. ఇటీవలే కోట ఆత్మహత్యలపై సుప్రీం తీవ్ర విచారం వ్యక్తం చేసింది. కోటలోనే ఎందుకు ఎక్కువగా ఆత్మహత్యలు జరుగుతున్నాయన్నది భేతాళ కథల్లా మారింది. ఇప్పటి వరకు అక్కడ పిల్లలు ఎందుకు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారో గుర్తించడం లేదు. గతంలో ఐఐటిల్ల వరుసగా ఆత్మహత్యలు కలవర పెట్టేవి. తరవాత మన తెలుగు రాష్ట్రాల్లో నారాయణ, చైతన్య కాలేజీల్లో చదువుకునే వారిలో ఆత్మహత్యలు కనిపించేవి. ఇప్పటికీ ఈ రెండు కాలేజీల్లో ఐఐట కోచింగ్ తీసుకుంటున్న విద్యార్థులు అడపాదడపా ఆత్మహత్యలకు పాల్పడుతూనే ఉన్నారు. ఉన్నత విద్యావంతులు కావమెలా ఉన్నా అసలు ప్రాణాలు తీసుకుంటున్న విద్యార్థులతో తల్లిదండ్రులు గుండెశోకంతో తల్లడిల్లుతున్నారు.దేశంలో రాజస్థాన్ కోటా నీట్ పోటీ పరీక్షలకు కోచింగ్ ఇచ్చేందుకు ప్రసిద్ధి చెందిన ప్రాంతంగా ప్రచారంలో ఉంది. ఇక్కడ కోచింగ్ తీసుకున్న విద్యార్థులకు మంచి మార్కులు వస్తాయని అనేక మంది భావిస్తుంటారు. ఈ ప్రాంతంలో ఇటీవల కాలంలో కోచింగ్ కోసం వచ్చిన విద్యార్థుల ఆత్మహత్యలు కూడా పెరుగుతున్న తీరు ఆందోళన కలిగించేదిగా ఉంది. గతంలో ఇదే విషయంలో సుప్రీంకోర్టు సైతం అక్కడి రాష్ట్ర ప్రభుత్వాన్ని మందలించింది. ఈ సంవత్సరం కోటాలో జరిగిన 14 ఆత్మహత్యలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటోందని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. ఈ విషయాన్ని తేలికగా తీసుకోకూడదని, తీవ్రంగా పరిగణించాలని కూడా చెప్పింది. ఈ విషయంలో కోటా ఎస్పీకి కూడా కోర్టు సమన్లు జారీ చేసింది. ఈ క్రమంలోనే తాజాగా మరో 18 ఏళ్ల విదార్థిని సూసైడ్ చేసుకుంది. జమ్మూ కశ్మీర్ నివాసి అయిన విద్యార్థిని జీషాన్ నీట్ కోసం ప్రిపేర్ అయ్యేందుకు నెల రోజుల క్రితం కోటాకు వచ్చారని మహావీర్ నగర్ పోలీస్ స్టేషన్ అధికారి ఒకరు తెలిపారు. ఆ విద్యార్థిని మహావీర్ నగర్ ప్రతాప్ కూడలి వెనుక అద్దె ఇంట్లో ఉండేది. ఈ క్రమంలోనే అద్దె ఇంట్లోని ఒక గదిలో విద్యార్థిని ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. దీంతో పోలీసులు ఆ విద్యార్థిని గురించి, ఆమె పరిచయస్తులు, స్నేహితుల గురించి సమాచారాన్ని సేకరిస్తున్నారు. పోలీసులు ఇచ్చిన సమాచారం ప్రకారం ఆ విద్యార్థిని చివరగా జమ్మూ కశ్మీర్‌లో బుర్హాన్ అనే వ్యక్తితో మాట్లాడుతున్నట్లు చెప్పారు. మాట్లాడుతూనే ఆ విద్యార్థిని తన గదికి వెళ్లిందన్నారు.ఆ క్రమంలో బుర్హాన్ తన ఫోన్ డిస్‌కనెక్ట్ చేసి, కోటాలో తనకు తెలిసిన ఒక అమ్మాయికి సమాచారం ఇచ్చి, జీషాన్ దగ్గరకు వెళ్ళమని అడిగినప్పుడు ఈ విషయం వెలుగులోకి వచ్చింది. ఆ పరిచయస్థురాలైన అమ్మాయి ఆమె ఇంటికి చేరుకునేసరికి, గది గేటు లోపలి నుంచి మూసి ఉంది. ఆ తరువాత, సమీప ప్రాంతాల వారికి విషయం తెలిపి గది డోర్ కట్టర్‌తో కత్తిరించగా, విద్యార్థిని లోపల ఫ్యాన్‌కు వేలాడుతూ కనిపించింది. ఆ సమయంలో ఆత్మహత్య చేసుకున్న గదిలో ఉరిని నిరోధించే ఫ్యాన్స్ లేవని పోలీసులు చెబుతున్నారు. ఘటనా స్థలంలో పోలీసులకు ఎలాంటి సూసైడ్ నోట్ దొరకలేదు. ఈ ఆత్మహత్యపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అయితే కోటాలో ఫ్యాన్ సూసైడ్ మరణాలను నిరోధించేందుకు ఆ ప్రాంతాల్లోని హాస్టళ్లు సహా విద్యార్థులకు అద్దెకు ఇచ్చే గదుల్లో స్ప్రింగ్‌తో వేలాడే ఫ్యాన్లను అమర్చాలని గతంలో ప్రభుత్వం ఆదేశించింది. వాటిని ఉపయోగించడం వల్ల ఫ్యాన్ సూసైడ్ మారణాలను అరికట్టవచ్చని తెలిపింది. కానీ ఈ విధానాన్ని అక్కడి వారు పాటించకపోవడం కూడా వారి మరణాలకు మరింత అవకాశాలు పెరుగుతున్నాయని పలువురు వాపోతున్నారు. దీంతోపాటు గతంలో నీట్ కోచింగ్ సమయంలో తక్కువ మార్కులు వచ్చిన వారిపై కూడా ఒత్తిడి పెరిగి ఆత్మహత్యలు చేసుకున్న కేసులు వెలుగులోకి వచ్చాయి. అయితే ఒత్తిడి వల్ల ఆత్మహత్యలు చేసుకుంటున్నారా లేక మరేదైన కారణం ఉందా అన్నది అంతు చిక్కడం లేదు. ఈ దిశగా పోలీసులు కూడా పెద్దగా దర్యాప్తు చేపట్టడం లేదు. సుప్రీం ఆదేశాలతో కదులుతారా లేదా అన్నది కూడా అనుమానమే. ఇప్పటి విద్యార్థులకు పరీక్షలు వాటి ఫలితాలు జీవన్మరణ సమస్యలుగా మారాయి. నూటికి నూరు శాతం మార్కులు, అత్యుత్తమ ర్యాంకులు కొలబద్దలుగా నిలిచాయి. పోటీ ప్రపంచపు తూకపు రాళ్లలో ఒక్క గ్రాము అటు ఇటూ అయినా విద్యార్థులు బలవన్మరణా లకు పాల్పడుతున్నారు. కోటలోనే కాదు ఇంటర్, టెన్త్ ఫలితాలు తమకు అనుకూలంగా రాకున్నా విద్యార్థులు ఆత్మహత్యలకు తెగిస్తున్నారు. పరీక్షలో ఫెయిల్ కావడాన్ని తట్టుకోలేక పోతున్నారు. ఇకపోతే ఎపిలో ఇటీవల విడుదలైన పదవ తరగతి పరీక్ష ఫలితాల తరువాత నలుగురు, ఇంటర్మీడియట్ ఫలితాల తరువాత ఇద్దరు ఆత్మహత్యలకు పాల్పడినట్లు వచ్చిన వార్తలే నిదర్శనం. వెలుగు చూడనివి ఇంకొన్ని ఉండవచ్చు. ఒక అధ్యయనం ప్రకారం రాష్ట్రంలో ప్రతిరోజూ ఒక విద్యార్థి బలవన్మరణం పాలవుతున్నాడు. వీరిలో అత్యధికులు ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థలకు చెందిన వారేనన్న విషయం ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఈ పోటీ ప్రపంచంలో విద్య, వైద్యం, గౌరవప్రదమైన జీవితం వంటి కనీస అవసరాలు సామాన్యులకు ఎండమావులుగా మారుతున్నాయి. వాటి కోసమే తల్లిదండ్రులు తమ చిన్నారులను పరీక్షల, ర్యాంకుల ఎడారుల్లో పరుగులు పెట్టిస్తున్నారు. ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థల్లో పని చేసే టీచర్లు , అధ్యాపకులదీ ఇదే స్థితి. ఎప్పటికప్పుడు కొత్త ర్యాంకర్లను ఉత్పత్తి చేయకుంటే వేలాడుతున్న కత్తి వారి మెడమీద పడటం ఖాయం! ఈ భయోత్పాత స్థితే అభం, శుభం తెలియని పసిపిల్లలకు మరణశాసన మౌతోంది. ఈ పరిస్థితి మారాలంటే ప్రజల కనీస అవసరాలు తీర్చడానికి ప్రభుత్వం పూనుకోవాలి. వాటిని ప్రాథమిక హక్కులుగా మార్చాలి. తమకు నచ్చిన అంశంపై విద్యార్థులు దృష్టి సారించాలి. పూర్తి స్థాయిలో అధ్యయనం చేయాలి. అందుకు అవసరమైన కనీస సౌకర్యాలు కల్పించడం ప్రభుత్వాల బాధ్య! ఆ బాధ్యతను అవి నెరవేర్చకుంటే నిలదీయాలి. పోటీలు పడే విద్యను దూరం చేయాలి. మంచి వాతావరణంలో పాఠాలు నేర్పే ప్రయత్నాలు మొదలవ్వాలి. అప్పుడే విద్యారంగం బాగు పడుతుంది. అలాగే ఆత్మహత్యల నిరోధం తగ్గుతుంది. వారిలో ఆత్మస్థయిర్యం పెంచేలా బోధనలు సాగాలి. ర్యాంకులు రాకుంటే జీవితం లేదన్న భావన నుంచి బయటపడేయాలి.

# ఉగ్రవాద ముల్లును ఏరిపడేస్తాం

మొదటిపేజీ తరువాయి..

ఆయన అన్నారు. 1947 లో దేశం మూడు భాగాలుగా విభజించబడింది. ఆ రాత్రినే, కాశ్మీర్‌లో మొదటి ఉగ్రవాద దాడి జరిగింది. మన దేశంలో కొంత భాగాన్ని ముజాహిదీన్ పేరుతో ఉగ్రవాదులను ఉపయోగించి పాకిస్తాన్ స్వాధీనం చేసుకుంది. ఆ రోజున, మనకు పిఓకె వచ్చే వరకు




మన సాయుధ దళాలు ఆగకూడదని సర్దార్ పటేల్ చెప్పినా.. ఎవరూ ఆయన మాట వినలేదు. ఇప్పుడు మనం గత 75 సంవత్సరాలుగా ఈ ఉగ్రవాదాన్ని ఎదుర్కొంటున్నాం. పహల్గామ్ కూడా దానికి ఒక ఉదాహరణ. పాకిస్తాన్‌తో యుద్ధాలు జరిగినప్పుడు, మేము పాకిస్తాన్‌ను మూడుసార్లు ఓడించాం అని మోడీ చెప్పారు. ఒక శరీరం ఎంత బలంగా ఉన్నా, ఒక ముల్లు గుచ్చుకుంటే అంతా నొప్పిగా మారుతుందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. పాకిస్థాన్ మద్దతుతో దేశంలోకి ప్రవేశిస్తున్న ఉగ్రవాదమే ఆ ముల్లు అని, దాన్ని తొలగించాల్సిన సమయం వచ్చిందని ఆయన గుర్తు చేశారు. దేశ భద్రత, అభివృద్ధి, సంస్కృతి, జాతీయ గౌరవం గురించి మోడీ కీలక వ్యాఖ్యలు చేశారు. గుజరాత్‌లోని ప్రతి మూలలో దేశభక్తిని చూశానని, ఇది కేవలం గుజరాత్‌కు మాత్రమే పరిమితం కాదన్నారు. ప్రతి భారతీయుడి హృదయంలో ఉందని మోదీ పేర్కొన్నారు. గుజరాత్ పర్యటనలో రెండో రోజు వడోదర, దాహోద్, భుజ్, అహ్మదాబాద్ వంటి ప్రాంతాలను సందర్శించిన తర్వాత మోదీ గాంధీనగర్‌లో పలు కార్యక్రమాలను ప్రారంభించారు. 1947 విభజన తర్వాత మొదలైన ఉగ్రవాద దాడులను గుర్తు చేసిన ఆయన, ఆ రోజు ముజాహిదీన్‌ను అంతమొందించి, సర్దార్ పటేల్ సలహాను పాటించి ఉండి ఉంటే, ఈ 75 ఏళ్ల ఉగ్రవాద చక్రం మనకు కనిపించేది కాదన్నారు. పాకిస్థాన్ ఇప్పటికీ ఉగ్రవాదాన్ని ఒక పరోక్ష యుద్ధంగా వినియోగించుకుంటోందని, కానీ అది నిజానికి ఒక వ్యూహాత్మకమైన యుద్ధమేనన్నారు ప్రధాని మోదీ.

ఇటీవలి కాలంలో జరిగిన భారత ఉగ్రవాద వ్యతిరేక చర్యల గురించి కూడా ప్రధాని వివరించారు. 22 నిమిషాల్లో భారత్ 9 పాకిస్థాన్ ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేసింది. ఇది కెమెరాల ముందే జరిగింది. ఇక రుజువుల కోసం ఎవరిని అడగాల్సిన అవసరం లేదు. శవపేటికలపై పాక్ జెండాలు పెట్టి, వారికి సెల్యూట్ చేయడం ద్వారా, వారు ఉగ్రవాదాన్ని తమ అధికారిక విధానంగా చెప్పుకున్నారు. ఈ వ్యాఖ్యల ద్వారా ప్రధాని మోదీ, దేశ భద్రతపై మౌనంగా ఉండకుండా, ధైర్యంగా ఎదుర్కొంటామని స్పష్టం చేశారు. 2014 మే 26న నేను ప్రధాని పదవిని స్వీకరించాను. అప్పటి భారత ఆర్థిక వ్యవస్థ ప్రపంచంలో 11వ స్థానం. కానీ ప్రస్తుతం అది నాలుగో స్థానానికి చేరిందని మోదీ గుర్తు చేశారు. ప్రపంచమంతా కరోనా, ప్రకృతి వైపరీత్యాలు, ఆర్థిక సంక్షోభాలు వంటి సవాళ్లను ఎదుర్కుంటున్నప్పటికీ భారతదేశం తన గమ్యాన్ని వదులుకోలేదని ఆయన అన్నారు. మన లక్ష్యం 2047 నాటికి అభివృద్ధి చెందిన భారత్. స్వాతంత్ర్యం పొందిన 100 సంవత్సరాల సందర్భంగా, మన దేశాన్ని ప్రపంచంలో అగ్రస్థానంలో నిలబెట్టే లక్ష్యంతో ముందుకెళు_న్నామన్నారు. శాంతియుత సహజీవనం భారత్ లక్ష్యమని, కానీ, ఆ శాంతిని సవాలు చేస్తే, భారతదేశం తక్షణమే స్పందిస్తుందని, ఇది వీరుల భూమి అని మోదీ వెల్లడించారు.

# మోడీ హయాంలో దేశం ఆర్థికంగా బలోపేతం

మొదటిపేజీ తరువాయి..

లక్ష్మణ్ తెలిపారు. గతంలో అంజయ్యకు అవమానం జరిగిందని..ఇప్పుడు రేవంత్‌రెడ్డికి జరుగుతుందని లక్ష్మణ్ గుర్తుచేశారు. మంగళవారం హైదరాబాద్‌లోని బీజేపీ ప్రధాన కార్యాలయంలో ఎంపి లక్ష్మణ్ మీడియాతో మాట్లాడారు. మావోయిస్టులు ఆయుధాలు వదిలి జనజీవన స్రవంతిలో కలిస్తే చర్చలు ఉంటాయని స్పష్టం చేశారు. కొంతమంది ఆపరేషన్ సిందూర్‌ను, ఆర్మీని అవమానించడాన్ని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. కుటుంబ కలహాలు, ఆర్థిక సమస్యల నేపథ్యంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత లేఖ రాసిందని తెలుస్తోందని అన్నారు. గత కేసీఆర్ ప్రభుత్వంలో ఆర్థిక మంత్రిగా ఈటల రాజేందర్ నోటీసులకు సమాధానం ఇస్తారని లక్ష్మణ్ చెప్పుకొచ్చారు. మల్లికార్జున ఖర్గే 11 ఏళ్ల మోదీ పాలనను పీడకలగా చెప్పడం సరికాదని అన్నారు. ఎమర్జెన్సీని తెచ్చింది కాంగ్రెస్ పార్టీ అది ఓ పీడకల అని విమర్శించారు. ఓబీసీ రిజర్వేషన్‌ను అడుగు అడుగునా అడ్డుకుంది ప్రతిపక్షనేత రాహుల్ గాంధీనే అని విమర్శించారు. కాంగ్రెస్ 50 ఏళ్ల పాలనలో చేయలేనిది మోదీ 11 ఏళ్లలో చేశారని అన్నారు. యువతకు ఉద్యోగాలు కల్పించడంలో దేశం అగ్రస్థానంలో ఉందని లక్ష్మణ్ చెప్పారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన బడ్జెట్ రూ. 50లక్షల కోట్లలో.. కేవలం ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌కు రూ. 11లక్షల కోట్లను మోదీ కేటాయించారని లక్ష్మణ్ స్పష్టం చేశారు. మోదీ హయాంలో దేశం వందశాతం అభివృద్ధి చెందితే కాంగ్రెస్ హయాంలో 50శాతం కూడా అభివృద్ధి చెందలేదని విమర్శించారు. మోదీ హయాంలో 7.4శాతం జీడీపీ వృద్ధి చెందిందని గుర్తుచేశారు. అతి త్వరలోనే మూడో ఆర్థిక దేశంగా భారతదేశం అవతరించపోతుందని ఉద్ఘాటించారు. ఇప్పటి–కై–నా మల్లికార్జునఖర్గే ఆలోచించి మాట్లాడాలని లక్ష్మణ్ హితవు పలికారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ 11 ఏళ్ల పాలన పైనా ఏఐసీసీ అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గే విషం చిమ్మారని లక్ష్మణ్ ఆరోపించారు. మీడియా స్వేచ్ఛకు ప్రాధాన్యత ఇచ్చారు.. ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేశారు మోడీ.. దేశంలో అభివృద్ధి తారాస్థాయికి చేరుకుంటుందని గుర్తు చేశారు. కానీ, ఎమర్జెన్సీ పెట్టింది కాంగ్రెస్ అని మండిపడ్డారు. అయితే, ప్రపంచంలో నాల్గవ ఆర్థిక శక్తిగా భారత్ చేరుకుంది.. బీజేపీ, మోడీకి పెరుగుతున్న ఆదరణను కాంగ్రెస్ జీర్ణించుకోలేక పోతుందన్నారు. ఇక, పేదరికం అనుభవించిన వ్యక్తి మోడీ అని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ తెలిపారు. మోడీనీ కులం పేరుతో రాహుల్ గాంధీ దూషించారు.. ఇక, రాహుల్ గాంధీ ప్రధాని అవుతాడని ఖర్గే భయంకరమైన కలలు కంటున్నాడని ఎద్దేవా చేశారు. దేశంలో యువత ఉద్యోగాలు చేసే వారుగా కాకుండా.. ఉద్యోగాలు ఇచ్చే వారీగా తయారు చేస్తున్నారు మోడీ అని పేర్కొన్నారు. ప్రపంచ వ్యాప్తంగా దేశ ప్రతిష్ట పెరుగుతుంటే.. మోడీనీ నాయకునిగా కీర్తిస్తుంటే గర్వకారణం కాదా అనేది ఖర్గే చెప్పాలని లక్ష్మణ్ డిమాండ్ చేశారు.అయితే, ఆపరేషన్ సింధూర్ లాంటి దాడులతో పాకిస్తాన్ కు కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు ఎప్పుడైనా చెశారా అని ఎంపీ లక్ష్మణ్ ప్రశ్నించారు. మిమ్మల్ని నమ్మే పరిస్థితిలో భారత ప్రజలు లేరు.. రేవంత్ రెడ్డి మూడు రోజులు ఢిల్లీలో పడిగాపులు పడ్డారు.. కొండను తవ్వి ఎలుకను కూడా పట్టలేదని విమర్శించారు. ఇది తెలంగాణ ప్రజలకు అవమానం.. గతంలో అంజయ్యకు కూడా అవమానం జరిగింది.. ఢిల్లీకి వెళ్ళి కలవడంలో తప్పులేదు.. కానీ, ఇలా పడిగాపులు పడడం తెలంగాణ ప్రజలకు అవమానం అని పేర్కొన్నారు. ఇక, బీజేపీ వెనుక రాజకీయాలు, వెన్నుపోటు రాజకీయాలు చేయదు.. ఏదైనా సరే ముందు నుంచే చేస్తుందని లక్ష్మణ్ చెప్పుకొచ్చారు.

# భూ భారతి రైతు చుట్టం

మొదటిపేజీ తరువాయి..

ఇటుక తయారీ, సెంట్రింగ్ యూనిట్ల ఏర్పాటుకు రుణాలు ఇవ్వాలని అన్నారు. క్షేత్రస్థాయిలో ప్రాక్టికల్ సమస్యలను గుర్తించి పరిష్కరించాలని అధికారులకు తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో కొత్త టెక్నాలజీని వాడాలని సూచించారు. 29, 30 తేదీల్లో ఇన్‌ఛార్జ్ మంత్రులు జిల్లాల్లో పర్యటించాలని ఆదేశించారు.ఈసారి 15 రోజుల ముందే రుతుపవనాలు వచ్చాయన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈసారి అత్యధికంగా 64 లక్షల 50 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని తెలిపారు. ఇప్పటివరకు 90 శాతం ధాన్యం సేకరణ పూర్తయిందని ఈ సందర్భంగా అధికారులు, కలెక్టర్లను అభినందిస్తున్నానన్నారు. రుతుపవనాలు ముందుగా రావడంతో మిగతా ధాన్యం సేకరించడం ఇబ్బందిగా మారింది.. ధాన్యం కొనుగోలు చేసి ఇప్పటి వరకు రైతులకు రూ. 12184 కోట్లు– చెల్లించాం.. గతంలో ఎప్పుడూ లేని విధంగా ధాన్యం సేకరించిన 48 గంటల్లో రైతుల ఖాతాల్లో డబ్బులు వేస్తున్నామని తెలిపారు. చేసిన మంచి పనిని చెప్పుకోకపోవడం వల్లే చిన్న చిన్న సంఘటనలు ప్రచారంలోకి వస్తున్నాయి.. కొన్నిచోట్ల రాజకీయ ప్రేరేపిత సంఘటనలు జరుగుతున్నాయి.. అనారోగ్యంతో రైతు చనిపోతే ధాన్యం కొనుగోలు వల్లనే అని దుష్ప్రచారం చేశారు.. కలెక్టర్లు ఎప్పటికప్పుడు ధాన్యం కొనుగోలు వివరాలను వెల్లడించాలి.. కలెక్టర్లు ప్రో యాక్టివ్ గా ఉండాలి.. వైఫల్యాలు ఉంటే సరిదిద్దుకోవాలి.. తప్పుడు ప్రచారం చేస్తే వివరణ ఇవ్వండి.. చిన్న చిన్న సమస్యలు ఉంటే తక్షణమే పరిష్కరించండి.. ఒక్క నిముషం వృధా చేయొద్దు.. నిర్లక్ష్యం వహించొద్దు.. అవసరమైతే లోకల్ గోడౌన్స్ హైర్ చేయండి.. మిల్లర్లు, దళారులు రైతులను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈసారి 29 శాతం వర్షపాతం అధికంగా ఉంది.. సీజన్ ముందు రావడంతో వ్యవసాయ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలి.. రైతులకు విత్తనాలు, ఎరువులు సిద్ధంగా ఉన్నాయి.. పంటల వివరాలు, స్థానిక అవసరాలను గుర్తించి రైతులకు ఇబ్బంది కలుగకుండా చూడాలి.. నకిలీ విత్తనాలు అమ్మే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి.. అవసరమైతే అలాంటి వారిపై పీడీ యాక్ట్ పెట్టండి.. నకిలీ విత్తనాలపై రైతులకు అవగాహన కల్పించాలి.. కలెక్టర్లు క్షేత్రస్థాయిలో పర్యటించాలి.. జిల్లాలవారిగా పర్యవేక్షణకు ప్రత్యేక అధికారిని నియనించుకోండి.. భూభారతి పేద రైతులకు చుట్టం.. భూభారతిపై అవగాహన సదస్సులు నిర్వహించాలి.. భూభారతి చట్టాన్ని ప్రజలకు చేరువ చేయండి.. జూన్ 3 నుంచి 20 వరకు మూడో దశ రెవెన్యూ సదస్సులు నిర్వహించాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్లు చాలా కీలకం.. క్షేత్రస్థాయిలో బాగా జరగాలంటే అది కలెక్టర్ల చేతిలోనే ఉంది.. మండలస్థాయిలో ధరల నియంత్రణ కమిటీ– వేయాలి.. మేస్త్రీ చార్జీలు, క్రషర్ ధరలను పర్యవేక్షించాలి.. ఉచిత ఇసుక కూపన్లు సకాలంలో సరఫరా చేయాలి.. ఇటు–క తయారీ, సెంట్రింగ్ యూనిట్స్ ఏర్పాటు–కు రుణాలు అందించండి..29, 30 తేదీల్లో జిల్లాల.. ఇంచార్జ్ మంత్రులు సంబంధిత జిల్లాల్లో పర్యటించాలి.. జూన్ 1 నాటికి పూర్తి నివేదిక అందించాలి.. జూన్ 2న రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని అన్ని జిల్లాల్లో ఘనంగా నిర్వహించాలని అన్నారు.



# తెలంగాణలో విస్తరిస్తున్న నైరుతి

మొదటిపేజీ తరువాయి..

చాలా ప్రాంతాల్లో పిడుగులు పడే అవకాశం కూడా ఉన్నందున పాత భవనాలు, చెట్ల కింద ఉండకూడదని హెచ్చరిస్తున్నారు. పొలాలకు వెళ్లే రైతులు మరింత అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. నైరుతి రుతుపవనాల ప్రభావంతో తెలంగాణ రాష్ట్రంలో భారీగా వర్షాలు కురుస్తున్నాయి. దాదాపు అన్ని ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడుతున్నాయి. ఇక, హైదరాబాద్ నగరంలో సాయంత్రం 7.30 గంటలకి వాన ప్రారంభమైంది. ఉరుములు, మెరుపులతో వర్షం కురుస్తుండటంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ తెలిపింది. హైదరాబాద్ నగరంలో జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, మెహిదీపట్నం, టోలిచౌకి, ఫిలింనగర్, మణికొండ, గచ్చిబౌలి, మియాపూర్, లింగంపల్లి, పటాన్ చెరు, ఆర్సీపురం, బీరంగూడ, సికింద్రాబాద్, మలక్ పేట్, దిల్ సుఖ్ నగర్, ఆరాంఘర్, పంజాగుట్ట, చిలకలగూడ, కుత్బుల్లాపూర్, షాపూర్, సూరారం, దుండిగల్, కొండాపూర్, పాటీ–÷–నతో పాటు– పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురుస్తుంది. అయితే, వర్షం నీరు రోడ్డుపై చేరడంతో పలు చోట్ల భారీగా ట్రాఫిక్ అయింది. ఐటీ– సెక్టార్ ఏరియాలో ట్రాఫిక్ నిలిచిపోవడంతో వాహనదారులు తీవ్ర అవస్థలు పడ్డారు. రాష్ట్రంలోని పలు జిల్లాలో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిశాయి. జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, ఆదిలాబాద్, రాజన్నసిరిసిల్ల, మహబూబాబాద్, జగిత్యాల జిల్లాల్లో భారీ వర్షం కురిసింది. రానున్న రెండురోజులు కూడా ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వానలు పడొచ్చిన ఐఎండీ తెలిపింది. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాటారం, మహాదేవపూర్, మహాముత్తారం, పలిమెల మండలాల్లో మంగళవారం సాయంత్రం వర్షం కురిసింది. కొన్ని చోట్లు– ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడింది. ఉదయం నుంచి ఎండలో అల్లాడిపోయిన ప్రజలకు సాయంత్రానికి కొంత ఉపశమనం కలిగింది. వరంగల్ జిల్లాల్లో కూడా వర్షం కురిసింది. వరంగల్ సిటీ–, హనుమకొండ తోపాటు– వరంగల్ రూరల్ చుట్టు– పక్కల ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసింది. నర్సంపేట డివిజన్ లోని పలు ప్రాంతాల్లో ఈదురు గాలులతో కూడిన సాధారణ వర్షం కురిసింది. తొలకరి వర్షాలతో రైతులు వ్యవసాయ పనులు చేపట్టారు. మరోవైపు ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ, నేరడిగొండ, గడియత్నూర్ బజార్, సిరికొండ మండల్లాలో భారీవర్షం కురిసింది. భారీవర్షాలతో వాగులు వంకలు పొంగిపొర్లి ప్రవహించాయి. రాజన్న సిరిసిల్లా జిల్లాలో కూడా వానలు పడ్డాయి. వేముల వాడలలో దాదాపు రెండు గంటలపాటు– వర్షం దంచికొట్టింది. పలు కాలనీలు జలమయమయ్యాయి. 16 వవార్డు నీటమునిగింది.. దీంతో భక్తులకు చెందిన కారు, ఆటో పూర్తిగా వరదలో చిక్కుకుంది. భారీ వర్షాలతో వేములవాడ రూరల్ మండలం హనుమాజీపేట నక్క వాగు భారీగా వరద నీరు చేరడంతో పొంగిపొర్లుతోంది. ఇక మహబూబాబాద్ జిల్లాలోని బయ్యారం, మహబూబాబాద్, కొత్తగూడ మండలాల్లో ఉరుములు , మెరుపులతో కూడిన వాన పడింది. జగిత్యాల జిల్లాలో కూడా మంగళవారం సాయంత్రం భారీ వర్షం కురిసింది.

## కాళేశ్వరం కమిషన్ విచారణకు కేసీఆర్ హాజరు?

మొదటిపేజీ తరువాయి..

నెల 5న విచారణకు వెళ్లడానికి నిర్ణయం తీసుకున్నారు కేసీఆర్. మరోవైపు, జూన్ 6న ఈ–టె–ల రాజేందర్, చివరగా జూన్ 9వ తేదీన హరీష్ రావు హాజరవ్వాలని నోటీసుల్లో పీసీ ఘోష్ కమిషన్ పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి జరిగిందంటూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆ ప్రాజెక్టుపై విచారణకు కమిషన్ వేసింది. జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలో ఏర్పా–టైన కాళేశ్వరం కమిషన్ విచారణ దాదాపుగా తుది దశకు చేరుకుంది. అయితే, ప్రాజెక్టు నిర్మాణం జరిగినప్పుడు ముఖ్యమంత్రిగా ఉన్న కేసీఆర్, ఇరిగేషన్ శాఖ మంత్రిగా పని చేసిన హరీష్ రావు, ఆర్థిక శాఖ మంత్రిగా పని చేసిన ఈ–టె–ల రాజేందర్ కమిషన్ ముందు హాజరు కావాలని నోటీ–సులు అందజేసింది.

## ఘనంగా పద్మ పురస్కారాలు

మొదటిపేజీ తరువాయి..

పద్మభూషణ్ అందుకోగా.. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ పద్మశ్రీ పురస్కారాన్ని అందుకున్నారు. అలాగే, ఏపీ నుంచి వి.రాఘవేంద్రాచార్య పంచముఖి, ప్రొఫెసర్ కేఎల్ కృష్ణ పద్మశ్రీ అవార్డులను రాష్ట్రపతి చేతుల మీదుగా అందుకున్నారు. పద్మభూషణ్ అవార్డును కన్నడ నటుడు అనంత్ నాగ్ అందుకున్నారు. ఈ కార్యక్రమానికి ఉ



పరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్, లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా, ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్రమంత్రులు అమిత్ షా, జైశంకర్, కిషన్ రెడ్డి, ధర్మేంద్ర ప్రధాన్, ప్రహ్లాద్ జోషీ సహా పలువురు హాజరయ్యారు. కేంద్ర ప్రభుత్వం ఈ ఏడాది గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఏడుగురికి పద్మవిభూషణ్, 19 మందికి పద్మభూషణ్, 113 మందికి పద్మశ్రీ పురస్కారాలను కేంద్రం ప్రకటించిన విషయం తెలిసిందే. వీరిలో నందమూరి బాలకృష్ణ, డాక్టర్ నాగేశ్వర్ రెడ్డి వంటి తెలుగు ప్రముఖులు సహా మొత్తం 71 మందికి ఏప్రిల్ 28న పురస్కారాలు ప్రదానం చేయగా.. తాజాగా మరికొందరికి అవార్డులను అందజేశారు.

## జూన్ 2న కవిత కొత్త పార్టీ

పర్యటించారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ.. బిఆర్ఎస్ లో జరుగుతున్న పరిణామాలపై జోస్యం చెప్పారు. మాజీ సిఎం కెసిఆరే కవితతో పార్టీ పెట్టిస్తున్నారని అన్నారు. తండ్రి, కుమార్తె మధ్య మధ్యవర్తులెందుకని ప్రశ్నించారు. కవిత గెలిచినప్పుడు కెసిఆర్ దేవుడయ్యారని, ఇప్పుడు దెయ్యం ఎలా అయ్యారని విమర్శించారు. దెయ్యాల మధ్య పదేళ్ల రాజకీయం ఎందుకని రఘునందన్ ఎద్దేవా చేశారు. ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత రాసిన లేఖ రాష్ట్ర రాజకీయాల్లో సంచలనమైంది. ఈ లేఖపై ఇప్పటికే అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీజేపీ నేతలు తమదైన శైలిలో వ్యంగ్య బాణాలు సంధిస్తున్నారు. అలాంటి వేళ మెదక్ ఎంపీ , బీజేపీ నేత రఘునందన్ రావు మరోసారి స్పందించారు. ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. తండ్రి, కుమార్తెల మధ్య మధ్యవర్తులెందుకని ఆయన సూటిగా ప్రశ్నించారు. జూన్ 2వ తేదీన కవిత కొత్త పార్టీ రాబోతోందని ఆయన జోస్యం చెప్పారు. అనంతరం తెలంగాణలో కవిత పాదయాత్ర చేస్తారని ప్రకటించారు. కవిత గెలిచినప్పుడు కేసీఆర్ దేవుడయ్యారని.. మరి ఇప్పుడు దెయ్యం ఎలా అయ్యారంటూ ఎంపీ రఘునందన్ సందేహం వ్యక్తం చేశారు. ఏప్రిల్ 27వ తేదీన బీఆర్ఎస్ రజతోత్సవ సభ వరంగల్‌లో నిర్వహించారు. ఈ సభకు పార్టీ నేతలతోపాటు– కార్యకర్తలంతా భారీగా తరలి వచ్చారు. అనంతరం ఈ సభలో తన తండ్రి కేసీఆర్ ప్రసంగంతోపాటు– కొన్ని అంశాలతో కూడిన లేఖను ఆయనకు బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత రాశారు. అయితే ఈ లేఖ ఇటీవల సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ లేఖను లక్ష్యంగా చేసుకుని బీఆర్ఎస్ పార్టీపై కాంగ్రెస్, బీజేపీ అగ్రనేతలు తమదైన శైలిలో విమర్శలు గుప్పిస్తున్నారు. ఆ తర్వాత కేసీఆర్‌తో ఆ పార్టీ ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు హరీష్ రావు, కేటీఆర్ వరుసగా సమావేశమవుతున్నారు. మరోవైపు.. కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో భాగంగా మేడిగడ్డ రిజర్వాయర్ నిర్మాణంపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌ను రేవంత్ రెడ్డి సర్కార్ ఏర్పాటు చేసింది. ఈ కమిషన్ ఎదుట హాజరుకావాలంటూ కేసీఆర్‌తోపాటు– హరీష్ రావు, ఈటల రాజందర్‌లకు నోటీసులు జారీ అయ్యాయి. జూన్ 5వ తేదీన కమిషన్ ఎదుట హాజరు కావాలంటూ బీఆర్ఎస్ చీఫ్‌కు జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ జారీ చేసిన ఆదేశాల్లో స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో ఈ టాపిక్ డైవర్షన్ కోసమే ఈ లెటర్ పాలిటిక్స్ అనే ఓ చర్చ సైతం రాష్ట్రంలో కొనసాగుతోంది.



# సబ్ జూనియర్ అథ్లెటిక్స్ పోటీలలో పతకాలు సాధించిన బెల్లంపల్లి విద్యార్థులు





**బెల్లంపల్లి, మే 27(ప్రజాజ్యోతి) :** మంచిర్యాల ప్రభుత్వ డిగ్రీ కళాశాల క్రీడా మైదానంలో జరిగిన జిల్లా స్థాయి సబ్ జూనియర్ అథ్లెటిక్స్ పోటీలలో పతకాలు సాధించిన విద్యార్థులను మంగళవారం స్థానిక తిలక్ స్టేడియంలో పలువురు వక్తలు అభినందించారు.

ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రచార కన్వీనర్ నాతరి స్వామి మాట్లాడుతూ క్రీడాకారులు క్రీడా నైపుణ్యాన్ని పెంచుకొని అభివృద్ధి చెందాలని కోరారు. క్రీడల వల్ల క్రీడాకారుల్లో స్నేహ భావం పెంపొందు తుందని అన్నారు.

గెలుపొందిన క్రీడాకారులను, కోచ్ సంతోష్ యాదవ్ ను ఆయన అభినందించారు. పతకాలు సాధించిన ఎం.హన్సిత్, శ్రీ నైన్, జి.లాహిత వర్మ, ఐ. చాణక్య, కె.ఈషాన్ వర్మ, ఎ.చిన్మయి చైత్రిక, ఎ.అక్షయ, ఎం.పార్థు, బి. కార్తికేయ, వి సుహాన్, ఎండి. సానియా,ఎండి.గౌసుద్దీన్, టి. మనో రిత్విక్, డి.దీక్షిత్, బి. లక్ష్మి సహస్ర, మొత్తం 24 మంది మెడల్స్ సాధించారు.

ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమం లో వాకర్సు అసోసియేషన్ సభ్యులు నగేష్ గోవర్ధన్, రాజన్న, సంతోష్, గణేష్ ఏకదంత మిత్రమండలి సభ్యులు శ్రీనివాస్, క్రీడాకారుల తల్లిదండ్రులు సీనియర్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## వానలో వారసంతలు

- అర్థ రూపాయి అభివృద్ధికి ఖర్చు చేయకపోయే - వారసంతలో వసూళ్ల పర్వం




**కొమరం భీమ్ జిల్లా ప్రతినిధి మే 27 ప్రజాజ్యోతి :** కొమరం భీమ్ జిల్లా కేంద్రంలో గల వివిధ మండలాల్లో వారసంతలు వర్షంలోనే ఎక్కువ వారసంతలు కొనసాగుతున్న వైనం వాంకిడి మండల కేంద్రంలోని వారసంత వర్షపు నీటితో నీటిమయంలోనే వారసంత ప్రతి సంవత్సరము పంచాయితీ అధికారులు వారసంతా వేలంపాట నిర్వహిస్తూ లక్షల రూపాయలు వేచిస్తూ వారసంతకు కనీస వసతులు కల్పించలేని పరిస్థితి ఇక్కడి ప్రజల అమాయకతాన్ని ఆసరాగా తీసుకొని అంగట్లో కనీస వసతులు కల్పించలేని అధికారులపై చట్టపర చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందంటున్నా స్థానికులు జిల్లాలో గల వివిధ మండలాల్లో ఉన్నటువంటి వారసంతల్లో వర్షాకాలంలో ఎండాకాలంలో వార సంతకు కావలసిన కనీస వసతులు కల్పించి ప్రజలకు మేలు చేయాల్సిన అవసరం ఉందంటున్న ప్రజలు.

## గురుకుల పాఠశాల పూర్వ విద్యార్థులకు వృత్తి నైపుణ్య శిక్షణ...



**బెల్లంపల్లి, మే 27(ప్రజాజ్యోతి) :** తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో గతంలో విద్యను అభ్యసించి నిరుద్యోగులుగా ఉన్న పూర్వ విద్యార్థులకు గురుకుల విద్యా సంస్థ వృత్తి నైపుణ్య శిక్షణ ఇవ్వడానికి ప్రణాళిక రూపొందించిందని కాసిపేట గురుకుల బాలుర పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ ఉటూరి సంతోష్ కుమార్ మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురుకుల పాఠశాలలో 2017 నుంచి ఇప్పటివరకు పదవ తరగతి, ఇంటర్, డిగ్రీ పూర్తి చేసి ఉన్నత చదువు అభ్యసించలేని స్థితిలో ఉండి నిరుద్యోగులుగా ఉన్న విద్యార్థులకు గురుకుల విద్యా సంస్థ ఉన్నతి ఫౌండేషన్ సహకారంతో వివిధ రంగాల్లో వృత్తి నైపుణ్య శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. 18 నుంచి 25 సంవత్సరాల మధ్య వయసు గల విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ,30 రోజులపాటు ప్రతిరోజు మూడు గంటల శిక్షణ ఉంటుందన్నారు. ఆసక్తిగల విద్యార్థులు కళాశాలలో ఈనెల 30 తేదీలోగా దరఖాస్తు పూర్తి చేయగలరని మరిన్ని వివరాలకు కళాశాల పనివేళల్లో సంప్రదించగలరని పేర్కొన్నారు .విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని జీవితంలో స్థిరపడాలన్నారు.

# శని జయంతి సందర్భంగా సాయి భోజన్

- బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో కార్యక్రమం
- బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహణ



**బెల్లంపల్లి, మే 27(ప్రజాజ్యోతి) :** హిందూ సనాతన ధర్మంలో అత్యంత పవిత్రమైన రోజు అయినటువంటి శని జయంతిని పురస్కరించుకుని మంగళవారం మధ్యాహ్నం సనాతన ధర్మ బాయిజమ్మ సాయి భక్తి ప్రచార ధార్మిక సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణులకు, బాలింతలకు, దయాలసిస్ రోగులకు, అన్నార్తులకు సాయి భోజన్ అన్నదానం చేసినట్లు ట్రస్ట్ వ్యవస్థాపకులు ప్రముఖ విద్యావేత్తలు డాక్టర్ కాంపల్లి శంకర్ -రాజేశ్వరి తెలిపారు . ఈ సందర్భంగా ఆస్పత్రిలోని, గర్భిణీలు, బాలింతలు, రోగులు, అన్నార్తులు, ఆసుపత్రి సిబ్బంది, సాయి భోజన్ అన్నదాన కార్యక్రమాన్ని వినియోగించుకున్నారు. వారందరూ అన్నదానం చేయడం పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ, బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ వారికి మరియు దాతలకు కృతజ్ఞతలు తెలియజేశారు. శని దేవుని జన్మదినం అయిన తెలుగు సంవత్సరంలోని వైశాఖమాస అమావాస్యను తాము అత్యంత పవిత్రమైనదిగా భావిస్తామని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.

**అన్నదానం చేద్దాం.. కలిసి రండి :** ట్రస్ట్ ద్వారా "ఆకలితో ఉన్నవారిని అతిథి సత్కారంతో ఆదరిద్దాం-అన్నదానంతో తృప్తి పరుద్దాం" అని బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ వ్యవస్థాపకులు ప్రముఖ విద్యావేత్తలు డాక్టర్ కాంపల్లి శంకర్-రాజేశ్వరి పిలుపునిచ్చారు. సేవే లక్ష్యం, సేవే మార్గంతో ట్రస్ట్ కొనసాగుతుందని, మానవ సేవే మాధవ సేవ అని త్రవిద్య, శ్రవిద్య, త్రయాక్షర్ సూచించారు. ఈ సేవా కార్యక్రమంలో ట్రస్ట్ మేనేజర్ బొద్దున సతీష్, సభ్యులు రాజేశ్వరి, జెరిపోతుల చంద్రకళ సేవకులు పోతరాజుల తిరుపతి, కాడపాక మహేందర్, పేరం రమేష్, సాయి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

- సేంద్రియ వ్యవసాయంపై దృష్టి సారించాలి
- రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమంలో
- ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ వెల్లడి




**ఖానాపూర్ మే 27 (ప్రజా జ్యోతి) :** ఖానాపూర్ నియోజకవర్గంలో రైతులు తమ పంట పొలాలలో పండించే పంటలను శాస్త్రవేత్తల సలహాలు సూచనలు పాటిస్తే మేలు చేకూరుతుందని ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ పేర్కొన్నారు.మంగళవారం ఇంద్రవెల్లి మండలంలోని ముత్నూర్ గ్రామంలోని రైతు వేదిక భవనంలో "రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు" కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.రైతులు రసాయనాల వాడకాన్ని తగ్గించి, సేంద్రియ వ్యవసాయ సాగుపై దృష్టి సారించాలని అన్నారు. రసాయనాల వాడకం వల్ల భూకాలుష్యం పెరిగి,మానవ మనుగడకు తీవ్ర నష్టం వాటిల్లుతుందన్నారు. పురాతన కాలంలో పండించిన పంటలను మళ్ళీ సాగు చేయాలని సూచించారు. ఖానాపూర్ నియోజకవర్గంలో నకిలీ విత్తనాలు,ఎరువులు సరఫరా కాకుండా అధికారులు పకడ్బందీగా చర్యలు చేపట్టాలని అన్నారు.నకిలీ విత్తనాలు అమ్మే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ జయశంకర్ అగ్రికల్చర్ యూనివర్సిటీ శాస్త్రవేత్తలు,వ్యవసాయ అధికారులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పార్టీలను అడ్డుపెట్టుకొని అభాసు పాలు చేస్తున్నారు

### ఏ భూమి ఆక్రమించలేదు

- పిఏసిఎస్ చైర్మన్ అమంద శ్రీనివాస్

**ఖానాపూర్ మే 27(ప్రజాజ్యోతి) :** ప్రభుత్వ అసైన్డ్ భూమిని ఆక్రమించుకున్నామని సిపిఐ పార్టీ సహకార దర్శి ఎల్ఆర్ ఉపాలి తదితరులు స్థానిక తహసీల్దార్‌కు ఫిర్యాదు చేసిన దాంట్లో నిజం లేదని ఎలాంటి భూమిని అక్రమంగా స్వాధీ నం చేసుకోలేదని ఖానాపూర్ మండలం సత్తనపల్లి పిఏసిఎస్ చైర్మన్ అమంద శ్రీనివాస్ అన్నారు ఆరోపిస్తున్న భూమి 2002 నుండి రెవెన్యూ శాఖలో పహాని ఉందని తాతల తండ్రుల కాలం గత 60 సంవత్సరాల నుండి తాము సాగు చేసుకుంటున్నామని సర్వేనెంబర్ 267/82 67/7 పట్టేదారు లొక జనార్దన్ రెడ్డి పేరు మీద ఉన్న కాస్తు చేస్తున్నామన్నారు మిగతా రెండు ఎకరాల లావిన్ పట్టా కొనుగోలు చేసుకుని ఉన్నామన్నారు రాజకీయ ఎదుగుదల చూడలేక కొంతమంది బురద చల్లేందుకు ఎరగా పార్టీలను వాడుకుని ఆరోపిస్తున్నారని చట్టపరంగా భూమిపై అన్ని హక్కులుకలిగి ఉన్నామని శ్రీనివాస్ తెలిపారు ఆరోపణలు చేసి తమను బదనం చేయ చూస్తున్న రని అన్నారు మొత్తం ఐదు ఎకరాల భూమిలో సాగు తో పాటు కౌలుకు కూడా ఇతరులకు కొంత భూమిని ఇచ్చి చేసుకుంటున్నామని గిట్టని వారు ఖానాపూర్ మండలానికి కొత్తగా వస్తున్న ప్రతి ఎంఆర్ఓ కు ఫిర్యాదు చేయడం పరిపాటయిందని చట్టం న్యాయపరంగా భూమి తమకే చెంది ఉందని అన్నారు రెవెన్యూ శాఖ పరంగా విచారణ జరుపుకోవాలని అన్నారు. ఇక ముందైనా తమపై నిరాధార ఆరోపణ చేయరాదని శ్రీనివాస్ కోరారు తమపై గుంటెడు భూమి కూడా లేదని మా తాతలు తండ్రుల కాలం నుంచి సాగు చేస్తున్న మన్నారు.

## పోడు భూముల్ని అడ్డుకున్న

# అటవీశాఖ గిరిజన, దళిత రైతులు

- అటవీ అధికారులతో వాగ్వివాదం తోపులాట - 40 ఏళ్లుగా సాగు స్వాధీనం చేసుకుంటే ప్రాణాలర్పిస్తం
- పోడు భూమి రైతుల హెచ్చరిక - స్థానిక ఎమ్మెల్యే జిల్లా అధికారులుచొరవ తీసుకోవాలని డిమాండ్




**ఖానాపూర్ మే 27 (ప్రజాజ్యోతి) :** గత 40ఏళ్లుగా పోడు భూములను సాగు చేసుకుంటున్న నిర్మల్ జిల్లా పెంబి మండలంలోని ఇటికాల గ్రామానికి చెందిన దళిత గిరిజన రైతులను అటవి శాఖ అధికారులు అడ్డగించడంతో ఇరువర్గాల్లో వాగ్వివాదం తోపులాట జరిగింది గత 1985 సంవత్సరంలో అప్పటి ముఖ్య మంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు స్వయంగా ఇటికాల సందర్శించిన సందర్భంగా అక్కడి గిరిజన దళిత 45 కుటుంబాలకు 70 నుండి 80 ఎకరాల పోడు భూమిని సాగు చేసుకోవాలని కేటాయించారు అప్పట్నుంచి సాగు చేసుకుంటున్న రైతులను సోమవారం అటవీశాఖ అధికారులు పెద్ద ఎత్తున మోహరించి ఇది అటవి శాఖకు సంబంధించిన భూమని చెట్లు నాట దానికి గుంతలు తవడంతో రైతుల అటవీ శాఖల మధ్య ఉద్రిక్తతకు దారి తీసి తోపులాడుకున్నారు గుంతల తవ్వే క్రమంలో మహిళా రైతు పోసాని అడ్డంగా పడుకొని నిరసన వ్యక్తం చేశారు దీంతో మిగతా 45 కుటుంబాలకు చెందిన రైతులు అటవీ శాఖ అధికారులను అడ్డుకొని భూమిని తమకు వదిలేయాలని లేకపోతే ప్రాణాలు అర్పిస్తామని హెచ్చరించారు దీంతో పెంబి అటవీశాఖ అధికారులు తాత్కాలికంగా వెను తిరగడంతో సమస్య సద్దుమణిగింది 40 ఏళ్ల కాలంలో లేని సమస్యను అటవీ శాఖ అధికారులు సృష్టించడంతో దళితులు గిరిజనులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎమ్మెల్యే జిల్లా అధికారులు చొరవ చూపాలి. కడెం ప్రాజెక్టు కింద తమ భూములు తరచూ వరదల్లో కొట్టుకుపోవడంతో పోడు భూముల్లో పత్తి పంట వ్యవసాయం చేస్తున్నామని ఇప్పటివరకు ఎలాంటి సమస్యలేని మాకు అటవీశాఖ అధికారులు ముక్కు మడిగా భూమి తమదేనంటూ లాక్కోవడం అన్యాయమని ప్రాణాలైనా అర్పిస్తాం కానీ భూమిని వదిలే సమస్య లేదని రైతులు అన్నారు ఈ విషయంలో స్థానిక ఎమ్మెల్యే బొజ్జు పటేల్ జిల్లా అధికారులు చొరవ తీసుకొని సమస్యను శాశ్వత పరిష్కారం దిశలో పట్టాలి ఇవ్వాలని కోరుతున్నారు.

## నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు

- లైసెన్స్‌లు రద్దు చేసి, కేసులు నమోదు చేస్తాం
- జైనూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడ్మేత విశ్వనాథ్ రావ్



**జైనూర్ మే 27 (ప్రజాజ్యోతి) :** కొమురం భీం అసిఫాబాద్ జిల్లా జైనురు మండల కేంద్రంలోని డీలర్లు నిబంధనలు పాటిస్తూ రైతులకు నాణ్యమైన విత్తనాలను విక్రయించాలని, నకిలీ విత్తనాలు విక్రయిస్తే చర్యలుంటాయని జైనూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడ్మేత విశ్వనాథ్ రావ్ హెచ్చరించారు. మంగళవారం మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఆయన ఏర్పాటు చిసీన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ. సీడ్స్ ఫర్టిలేజర్ వ్యాపారులు నకిలీ విత్తనాలు అమ్మితే వ్యాపార లైసెన్స్ లు రద్దు చేసి కేసులు నమోదు చేస్తాం అన్నారు. రైతులు కూడా నకిలీ విత్తనాలు కొని మోసపోవద్దు అని అన్నారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు లోకేన్దర్ షేకు,లింగు, మాజీ సర్పంచ్ లు , ఆదివాసీ నాయకులు శంకర్, అమృత్, దత్తు, మండల మాజీ కో అప్షన్ సభ్యుడు ఫేరోజ్ ఖాన్, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కోట్నక దౌలత్ రావ్, హైదర్ తదితరులు ఉన్నారు.

## గురుకుల పూర్వ విద్యార్థులకు వృత్తినైపుణ్య శిక్షణ



**బెల్లంపల్లి, మే 27(ప్రజాజ్యోతి) :** సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో విద్యను అభ్యసించి నిరుద్యోగులుగా ఉన్న పూర్వ విద్యార్థులకు గురుకుల విద్యా సంస్థ వృత్తి నైపుణ్య శిక్షణ ఇస్తున్నట్లు కాసిపేట గురుకుల బాలుర కళాశాల ప్రిన్సిపాల్ సంతోష్ కుమార్ మంగళవారం తెలిపారు. 18 నుంచి 25 సంవ త్సరాల మధ్య వయసు గల విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలనిన్నారు. ఆసక్తిగల విద్యార్థులు కళాశాలలో ఈనెల 30 తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

## అటవీ జంతువుల కోసం విద్యుత్ తీగలు అమర్చితే కఠిన చర్యలు తీసుకుంటాం

- రైతులు పంట పొలాలు, చేనుల చుట్టూ అటవీ జంతువుల కోసం విద్యుత్ తీగలు అమర్చితే కఠిన చర్యలు తీసుకుంటాం
- తహసీనుద్దీన్ ఎస్ఐ దండేపల్లి



**దండేపల్లి, ప్రజాజ్యోతి :** దండేపల్లి మండలంలోని రైతులు చట్ట వ్యతిరేకంగా పంట పొలాల చుట్టూ విద్యుత్ తీగలను అమర్చితే చర్యలు తప్పవని దండేపల్లి ఎస్సై తహసీనోద్దీన్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు దండేపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని వ్యవసాయ భూమి యజమానులు గాని వ్యవసాయం చేసే రైతులు గాని పంట పొలాల చుట్టూ లేదా భూముల చుట్టూ విద్యుత్ తీగలు అమర్చడం వలన మూగజీవాలు, మరియు మనుషులకు విద్య షాక్ కు గురై మరణించే అవకాశం ఉంటుంది కాబట్టి రైతులు తమ పంట పొలాల చుట్టూ ఎలాంటి విద్యుత్తు వైర్లు అమర్చకుండా కంచెను వేసుకోవాలని అన్నారు. రైతులు ఎవరైనా పంట పొలాల చుట్టూ అటవీ జంతువుల కోసం విద్యుత్ తీగలు అమర్చితే అలాంటి చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందనిఅన్నారు.

## అనాథ పిల్లలకు ఇందిరమ్మ ఇల్లు




**సిర్పూర్(టి) ప్రజాజ్యోతి మే 28 :** సిర్పూర్ టీ మండలం లో అనాథ పిల్లల కోసం గత నెల 6తేదీన జిల్లా కలెక్టర్ గారికి సిర్పూర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రిజవాన్ ఉల్లా ఖాన్ ఆధ్వర్యంలో దరఖాస్తు తో విన్నపం తెలుపడం జరిగింది. పలు పత్రిక వార్త కథనాలు చుసిన మాజీ ఎమ్మెల్సీ ఫారుక్ హుసేన్ మంత్రివర్యులు సీతక్క జిల్లా కలెక్టర్ సూచనలు చేసినట్టు సమాచారం. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేదల సొంతింటి కలను నెరవేర్చడానికి కాంగ్రెసు ప్రభుత్వం కృషి చేస్తోంది మరొక్క సారి నిరూపణ అయినట్టు తెలుస్తోంది. ఈ పథకంలో అనాథ పిల్లలకు కూడా గృహనిర్మాణానికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు సమాచారం.

**ఇందిరమ్మ ఇళ్ల పథకం - అనాథలకు ప్రాధాన్యత :** తొలి విడతలో ఇళ్లు లేని నిరుపేదలకు, ముఖ్యంగా దివ్యాంగులు, ఒంటరి మహిళలు, అనాథలు, వితంతువులు, ట్రాన్స్‌జెండర్లు, పారిశుద్ధ్య కార్మికులకు ప్రాధాన్యత ఇస్తామని ప్రభుత్వం ప్రకటించడం ప్రభుత్వం తీసుకున్న మంచి నిర్ణయం అని. అనాథ పిల్లలకు ఈ పథకం కింద ఇందిరమ్మ ఇళ్లను కేటాయించినందుకు అనాథ పిల్లలు సిర్పూర్ టీ మండల ప్రజలు సంతోష వ్యక్తం చేశారు. ఈ సంధర్బంగా పలువురు నాయకులు ప్రజలు పత్రిక మిత్రులను అభినందిస్తూ. వారికి అభినందనలు తెలిపారు.

## పూర్వ విద్యార్థులు స్నేహితునికి ఆర్థిక సాయం



**ఖానాపూర్ మే 27 (ప్రజా జ్యోతి) :** ఖానాపూర్ లో గల 1996 1997 పదవ తరగతి బ్యాచ్ తరఫున స్నేహితుడు సీతారాం 18 వేల నగదు తో పాటు 3700 నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు స్నేహితుల ఉదార స్వభావం పట్ల సీతారాం కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు.

## తాజా మాజి సర్పంచుల అక్రమ అరెస్ట్ శోచనీయం

- బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రాజ గంగన్న



**ఖానాపూర్ మే 27 (ప్రజా జ్యోతి) :** అధికార ప్రభుత్వానికి వ్యతిరేకంగా సీఎం ముట్టడి తలపెట్టిన తా మాజీ సర్పంచుల కార్యక్రమాన్ని విచ్చిన్నం చేసేందుకు నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలంలోని పలు సర్పంచులను అక్రమంగా అరెస్టు చేయడం శోచనీయమని బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తాళ్లపల్లి రాజా గంగన్న అన్నారు అర్ధరాత్రి 12 గంటలకు మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు బాధనకుర్తి తాజా మాజీ సర్పంచ్ పార్షిప్ శ్రీనివాస్ మస్కాపుర్ సోమార్పేట్ తాజా మాజీ సర్పంచులు అడిదెల మహేందర్ కొడారి గోపాలను ఖానాపూర్ పోలీసులు ముందస్తు చర్యగా అరెస్టు చేశారు.

## లైసెన్స్ సర్వేయర్లకు కిట్లు అందజేసిన జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ





ప్రజాజ్యోతి మే 27.(గద్వాల డివిజన్) జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శిక్షణ పొందుతున్న లైసెన్స్ సర్వేయర్లకు గద్వాల జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ మంగళవారం శిక్షణ కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ,రాష్ట్ర ప్రభుత్వం భూమి హక్కుల రికార్డులను పారదర్శకంగా నిర్వహించేందుకు లైసెన్స్ సర్వేయర్లను ప్రారంభించిందని పేర్కొన్నారు. శిక్షణ పొందుతున్న అభ్యర్థులు ప్రాక్టికల్ పనితీరులో నైపుణ్యం కలిగి ఉండేందుకు,ఈ కిట్లు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. శిక్షణకార్యక్రమంలో థియరీతో పాటు ఫీల్డ్ ట్రైనింగ్ కూడాఉన్నందున,అభ్యర్థులు కష్టపడి నేర్చుకోవాలని సూచించారు. భూభారతి చట్టం ప్రకారం రిజిస్ట్రేషన్,మ్యుటేషన్ వంటి ప్రక్రియల్లో సర్వే మ్యాప్‌లు తప్పనిసరిగా ఉండడంతో, గ్రామీణ ప్రాంతాల్లో లైసెన్స్‌డ్ సర్వేయర్ల ప్రాధాన్యత గణనీయంగా పెరుగుతుందని తెలిపారు.ఈ శిక్షణ విజయవంతంగా పూర్తిచేసిన అభ్యర్థులకు పరీక్ష,అనంతరం లైసెన్స్‌డ్ సర్వేయర్ సర్టిఫికెట్ జారీ చేయబడుతుందని,ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శాఖ ఏ.డి.రామ్ చందర్,శిక్షణ పొందుతున్న అభ్యర్థులు తదితరులు పాల్గొన్నారు.

## వడ్లు వర్షానికి తడిచిపోకుండా జాగ్రతలు తీసుకోవాలి

– జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



వనపర్తి ప్రతినిధి, మే 27 (ప్రజా జ్యోతి): కొనుగోలు కేంద్రాల్లో ఉన్న వడ్లు వర్షానికి తడిచిపోకుండా జాగ్రతలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మంగళవారం గోపాల్ పేట మండలంలోని ఎదుట్ల గ్రామ ఐ.కే.పి కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. అకస్మాత్తుగా వర్షాలు పడుతున్నందున కొనుగోలు కేంద్రంలో వడ్లు తడిచిపోకుండా టార్పాలిన్ లు కప్పి తగు జాగ్రాతకు తీసుకోవాలని సూచించారు. తేమ శాతం సరిపోయిన వడ్లు త్వరగా తూకం చేసి లారీల్లో ఎక్కించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. లారీలు ఎక్కువగా వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని హమాలీల సంఖ్య పెంచి ధాన్యం త్వరగా తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని సివిల్ సప్లై అధికారిని ఆదేశించారు. మండలంలో ఇంకా వరి కోతలు జరుగుతున్నాయని రైతులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. అనంతరం కలెక్టర్ గోపాల్ పేట మండలంలోని ఆధునిక వ్యవసాయ గోదాములను సందర్శించారు. గోదాములో పడి ఉన్న పాత గన్ని బ్యాగులను తరలించి గోదాం ఖాళీ చేయించాలని పౌర సరఫరాల అధికారులను ఆదేశించారు. ధాన్యాన్ని త్వరగా తరలించడం, ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్లతో మాట్లాడి జాప్యం లేకుండా చూడాలని సివిల్ సప్లై అధికారిని ఆదేశించారు. సివిల్ సప్లై అధికారి విశ్వనాథ్, గోపాల్ పేట తహసిల్దార్ పాండు నాయక్, తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## కోస్గి బస్టాండ్‌లో ఫింగర్ ప్రింట్ డివైస్‌తో తనిఖీలు







నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి మే27:నారాయణపేట జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు కోస్గి బస్టాండ్ లో దొంగతనాలు నిర్మూలించడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని కోస్గి పోలీసు కానిస్టేబుల్ అంబయ్య గౌడ్ తెలిపారు. కోస్గి బస్టాండ్ లో ఫింగర్ ప్రింట్స్ డివైస్ తో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించడం జరిగిందని, బస్టాండ్ లో ప్రయాణికుల మాటున కొంతమంది వ్యక్తులు రద్దీగా ఉన్న సమయంలో దొంగతనాలకు పాల్పడుతున్నారని అలాంటి వాటికి చెక్ పెట్టడానికి ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రజలు ప్రయాణికులు దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. బస్టాండ్ లో ప్రయాణికులు బస్సు ఎక్కి దిగే సమయంలో జాగ్రత్తలు పాటించాలని మరియు తమ విలువైన బంగారు వస్తువులను బ్యాగులను, పర్సులను జాగ్రత్తగా ఉంచుకోవాలని మరియు అపరిచిత వ్యక్తులు ఏమైనా తినుబండరాలిస్తే తీసుకోరాదని ప్రయాణికులకు సూచించారు. అనుమానాస్పదంగా ఎవరైనా కనిపిస్తే వెంటనే డయల్ 100 కి లేదా లోకల్ పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు.

## అమ్మాయిలను వేధిస్తే చట్టప్రకారం కఠినచర్యలు: షి టీమ్ పోలీసులు




మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, మే 27 (ప్రజా జ్యోతి): మంగళవారం రోజు జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు మఖ్తల్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు పలు సామాజిక అంశాలు అయినా ఈవ్ టీజింగ్, ర్యాగింగ్, డ్రగ్స్, గంజాయి, ట్రాఫిక్ చట్టాలు, సెల్ ఫోన్ వినియోగం వల్ల ఏర్పడే అనర్థాలు, పోటీ పరీక్షల గురించి, లీడర్షిప్ లక్షణాలు తదితర విషయాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా షి టీమ్ పోలీసులు బాలరాజు, చెన్నయ్య లు మాట్లాడుతూ కళాశాలలో, తమ ఊర్లలో ఎవరైనా అమ్మాయిలను వేధిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. కాలేజీల్లో ఈవ్ టీజింగ్, ర్యాగింగ్ వల్ల విద్యార్థులు భయంతో సూసైడ్ చేసుకునే అవకాశాలుంటాయి కాబట్టి అలాంటి వాటికి దూరంగా ఉండాలని, చాలా మంది విద్యార్థులు చదువు మధ్యలో ఆపేయడం జరుగుతుంది. ఎవరైనా ర్యాగింగ్ కు పాల్పడితే పేట షీ టీం సెల్ నంబర్ 8712670398 కి సమాచారం ఇవ్వాలని కోరారు. అలాగే విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని గంజాయి, డ్రగ్స్ కి బానిసలై తమ లక్ష్యాలను నెరవేర్చుకోక ఇతర చెడు వ్యసనాలకు అలవాటు పడటం జరుగుతుంది. కావున అలాంటి వాటికి దూరంగా ఉండి చదువుపై శ్రద్ధ కనబరిచి తమ నైపుణ్యాలను పెంపొందించుకొని ఉన్నతంగా ఎదగాలని తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. విద్యార్థులు శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండాలంటే ప్రతిరోజు ఆటలు ఆడాలని, ఆటలు ఆడడం వల్ల ఆరోగ్యంగా ఉండడం జరుగుతుందని తెలిపారు. ఆటలు ఆడడం వల్ల లీడర్షిప్ లక్షణాలు పెంపొందుతాయని తెలిపారు. ప్రతి ఒక్కరు లీడర్షిప్ లక్షణాలు పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో షి టీమ్ పోలీసులు బాలరాజు, చెన్నయ్య, జ్యోతి, కవిత, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## భూభారతి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

– జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి మే27:నారాయణపేట జిల్లా మద్దూరు మండలం భూభారతి పైలెట్ ప్రాజెక్టుగా ప్రభుత్వం ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మద్దూర్ తాసిల్దార్ కార్యాలయాని పర్యవేక్షించారు.భూభారతి ద్వారా వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని అధికారులుకు ఆదేశించారు. దరఖాస్తులను పరిశీలించి సమస్యలను రైతులకు వివరించి రైతుల సమస్యలు తీర్చాలని అధికారులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ మహేష్ గౌడ్,ఆర్డిఓ,ఆర్ఐ లు,జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమిస్తాం

– సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎల్ దేశనాయక్




నాగర్ కర్నూల్ మే 27 ( ప్రజా జ్యోతి ప్రతినిధి) కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని వాటిని వ్యతిరేకంగా ప్రజలను చైతన్యవంతం చేసి ఎర్రజెండా పార్టీ ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దేశ నాయక్ పిలుపునిచ్చారు. మంగళవారం నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణ కేంద్రంలో. రాజకీయ శిక్షణ తరగతులు అచ్చంపేట ఉప్పునుంతల పదర అమ్రాబాద్ ముఖ్య కార్యకర్తలకు కార్యక్రమానికి బి రాములు అధ్యక్షతన నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దేశనాయక్ మాట్లాడుతూ ప్రజలకు భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను కాల రాసే ప్రయత్నం కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తుందని దానికి వ్యతిరేకంగా ప్రజలు తిప్పి కొట్టాలని వారు అన్నారు కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ రంగంలో నూతన వ్యవసాయ చట్టాలను తీసుకొచ్చి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తుందని వారు అన్నారు. లేబర్ చట్టాలను తీసుకొచ్చి కార్మికుల హక్కులను కాలరాసే ప్రయత్నం చేస్తుందని కార్మికులు వాటిని తిప్పికొట్టాలని అన్నారు కేంద్ర ప్రభుత్వం నిరుద్యోగులకు ప్రతి ఏటా రెండు లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని నిరుద్యోగులని మోసం చేశారని వారు గుర్తు చేశారు రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను తక్షణమే హమాలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు నల్లమల్ల ప్రాంతంలో పరిశ్రమలను స్థాపించి నిరుద్యోగ యువతీ యువకులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని వారికి ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయాలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు నల్లమల్ల ప్రాంతంలో పాలిటెక్నిక్ కళాశాలను మరియు డిగ్రీ మహిళా కళాశాలను ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ గ్రామ కమిటీలు ఏర్పాటు చేసి ఆ గ్రామంలో ఉన్న కాంగ్రెస్ కార్యకర్తలకు మాత్రమే ఇల్లు మంజూరు చేస్తున్నారని వారు గుర్తు చేశారు అసలైన ఇందిరమ్మ అభ్యర్థి కి మంజూరు చేయడం లేదని ఆరోపించారు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు ఈ హామీ సరిగా అమలు కావడం లేదని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. నేటికీ పూర్తిస్థాయిలో రుణమాఫీ కాలేదని రైతు భరోసా పథకం ఎకరానికి 15000 ఇస్తామని చెప్పి ఇప్పటివరకు ఏ ఒక్క విడత కూడా అమలు కాలేదని వారు అన్నారు మహాలక్ష్మి పథకంలో భాగంగా పేద మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా నేలకు 2500 భృతి ఇస్తామని చెప్పి నీటికి ఇవ్వలేదని వారు విమర్శించారు ఆత్మీయ భరోసా ధార భూమి లేని పేదలకు 12,000 రూపాయలు ఇస్తామని చెప్పి దాని మూసే ఎత్తడం లేదని ప్రశ్నించారు రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు ఈ ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి వి సైదులు. ఉప్పునుంతల మండల కార్యదర్శి నాగరాజు పదర మండల కార్యదర్శి సయ్యద్ ఎస్డబ్ల్యుఎఫ్ నాయకులు జి పర్వతాలు ఎస్ వెంకటయ్య అయిద్వా మహిళా సంఘం జిల్లా నాయకురాలు నిర్మల సైదమ్మ రజిత పెంటమ్మ జంగమ్మ గోదాం కార్యదర్శి రేణయ్య వెంకటయ్య గోపాల్ బక్కయ్య సీనియర్ నాయకులు బి రాములు శివకుమార్ తదితరులు పాల్గొన్నారు

## మద్దూరు మండలంలో జిల్లా కలెక్టర్ విస్తృత పర్యటన

– ఎస్‌డిఎఫ్ రోడ్ల నిర్మాణ పనుల పరిశీలన

– గడువులోపు నిర్మాణ పనులు పూర్తి చేయాలని ఆదేశం




నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి మే27: నారాయణపేట జిల్లా కలెక్టర్ మంగళవారం జిల్లాలోని మద్దూరు మండలంలో విస్తృతంగా పర్యటించి ఆ మండలంలో ఎస్. డీ. ఎఫ్ ( స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్) తో కొనసాగుతున్న బీటి రోడ్డు నిర్మాణ పనులు, బ్రిడ్జి నిర్మాణ పనులు, బీటీ రెన్యువల్ నిర్మాణ పనులను పరిశీలించారు.ముందుగా నారాయణపేట మండలం బండ గొండ నుంచి మద్దూరు మండలం చెటన్వార్ బీటీ రోడ్డు, అలాగే బండ గొండ నుంచి మద్దూరు మండలం మోమినాపూర్ బీటీ రోడ్డు పనులతో పాటు హై లెవల్ బ్రిడ్జి నిర్మాణ పనులను పరిశీలించి నాణ్యతతో పనులు చేయించాలని పంచాయతీరాజ్ శాఖ అధికారులకు సూచించారు. ఆ తర్వాత మోమినాపూర్ నుంచి గనిమోనిబండ,అభంగాపూర్ ( నారాయణ పేట మండలం) లింక్ బీటీ రోడ్డు పనులు, అప్పిరెడ్డిపల్లి ( మద్దూరు) నుంచి రెనివట్ల రాళ్ల బావి బీటీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించి గడువులోపు పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. చివరగా రెనివట్ల నుంచి మోమినాపూర్ వరకు పూర్తయిన బీటీ రోడ్డు ను కలెక్టర్ పరిశీలించారు. ఆయా రోడ్డు నిర్మాణ పనులను తొందరగా పూర్తి చేయించేలా చర్యలు తీసుకోవాలని పంచాయతీరాజ్ శాఖ ఈ.ఈ. హిర్యా నాయక్, ఏ.ఈ విలోక్ ను కలెక్టర్ ఆదేశించారు. కొత్త బీటీ రోడ్ల పనులతో పాటు రెన్యువల్ బీటీ రోడ్ల పనులు కూడా ప్రారంభించి వెంటనే పూర్తి చేయించాలని అధికారులకు సూచించారు.

**భూనేడు కళాశాల నిర్మాణ పనుల పరిశీలన**

కొత్తపల్లి మండలం భూనేడు జెడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణ లో రూ. 6 కోట్ల వ్యయంతో నిర్మించే ప్రభుత్వ జూనియర్ కళాశాల భవన నిర్మాణ పనులను కలెక్టర్ సిక్తా పట్నాయక్ పరిశీలించారు. నిర్మాణ పనులు ఇంకా పిల్లర్ల స్థాయిలోనే ఉన్నాయని, పనుల్లో వేగం పెంచాలని అధికారులను ఆదేశించారు. పాఠశాల ఆవరణలో పనులు జరుగుతున్నాయని, పాఠశాల పునః ప్రారంభం అయితే మళ్ళీ పనులకు ఆటంకం కలిగే అవకాశం ఉంటుందని, పనులను తొందరగా పూర్తి చేయించాలని అధికారులకు ఆమె సూచించారు.

**మద్దూరు గురుకుల పాఠశాల నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించాలి**

మద్దూరు మండల కేంద్రంలో రూ. 30 కోట్ల నిధులతో చేపట్టే సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల/కళాశాల నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. మంగళవారం మద్దూరు పర్యటనలో భాగంగా ఆమె మండల కేంద్రానికి సమీపంలో గురుకుల పాఠశాల /కళాశాల నిర్మాణానికి గుర్తించిన 3 ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించారు. నిర్మాణ పనులు ఇంకా ఎందుకు ప్రారంభం కాలేదని అధికారులను ప్రశ్నించారు. స్పందించిన అధికారులు ముందుగా అనుకున్న ప్లాన్ కంటే కొంచెం మార్పు చేయడం జరిగిందని, ఆ స్థలంలో వెనక వైపు ఉన్న ఓ ప్రార్థన మందిరాన్ని ముందు వైపు నిర్మించడం జరుగుతుందని, అలాగే సాయిల్ ( నేల) పరీక్ష చేయిస్తున్నామని, రెండు రోజులుగా వర్షం కురుస్తున్నందున పనులు ఇంకా ప్రారంభించలేదని నిర్మాణ పనులు పొందిన కంపెనీ నిర్వాహకులు కలెక్టర్ కు వివరించారు. ఇసుక కోసం ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకున్నా రవాణా లో కొంత జాప్యం జరుగుతోందని కంపెనీ నిర్వాకుడు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చాడు. స్పందించిన కలెక్టర్ స్థానిక తహసిల్దార్ తో మాట్లాడి ఇసుక రవాణా కు ఆటంకం లేకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.అనంతరం కలెక్టర్ మద్దూరు తహసిల్దార్ కార్యాలయానికి వెళ్ళి అక్కడ కొనసాగుతున్న భూ భారతి దరఖాస్తుల వెరిఫికేషన్ ను పర్యవేక్షించారు.

## ఫర్టిలైజర్ షాప్లపై కలెక్టర్ ఆకస్మిక తనఖి

– నాణ్యమైన విత్తనాలను సప్లై చేయడానికి చర్యలు చేపడతాం – జిల్లాలో కల్తీ విత్తనాలు అమ్ముతే చర్యలు – జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



నాగర్ కర్నూల్ మే 27 (ప్రజా జ్యోతి ప్రతినిధి) విత్తనాలు,ఎరువులు,క్రిమిసంహారక మందుల షాప్, ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ,మంగళవారం ఆకస్మికంగా నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని శ్రీనివాస ఫెర్టిలైజర్ షాపును సందర్శించి తనిఖీ చేశారు. కాగా దుకాణంలో అందుబాటులో ఉన్న విత్తనాలు, ఎరువులు, రైతులకు విక్రయిస్తున్న తీరును, రిజిస్టర్ నిర్వహణ దసరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించేందుకు అన్ని చర్యలు తీసుకుంటాం. మోసపూరితంగా విత్తనాలు విక్రయించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం అని స్పష్టం చేశారు. జిల్లా కేంద్రంలో విత్తనాల సరఫరా, నాణ్యతపై నియంత్రణ కోసమై విత్తనాలు, ఎరువులు, క్రిమి సంహరక మందులు, నిల్వల వివరాలు, నాణ్యత ప్రమాణాలు, ధరల పట్టికలు పరిశీలించారు. కచ్చితంగా ఈ పాస్ ద్వారానే విక్రయించాలని, ఎం ఆర్ పి ధరకే ఎరువులను విక్రయించాలని లేనిచో కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. రైతులకు ఎరువులను అధిక ధరలకు అమ్మితే, కల్తీ ఎరువులను సరఫరా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, హెచ్చరించారు, ఎరువుల షాపులలో లైసెన్స్, స్టాక్ రిజిస్టర్, బిల్ రిజిస్టర్, యూరియా, డిఏపి, తదితర పురుగుల మందులు ఫర్టిలైజర్స్ స్టాకులను సీడ్స్ డీలర్స్ పక్కాగా మెయింటైన్ చేయాలని, లేనిపక్షంలో సంబంధిత వారిపై చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ అన్నారు, వ్యవసాయ అధికారుల నిబంధనలను తూచా తప్పకుండా దుకాణదారులు అమలు చేయాలని, మండల గ్రామస్థాయిలలో ప్రత్యేక స్పెషల్ టాస్క్ ఫోర్స్ కమిటీ లు నిరంతరం నిఘా, తనిఖీలు చేయడం జరుగుతుందని రైతులు ఎటువంటి సందేహాలకైనా స్థానిక వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించాలని కలెక్టర్ సూచించారు.ఈ తనిఖీల్లో కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ అధికారి చంద్రశేఖర్ తదితరులు ఉన్నారు.

# ధాన్యం దిగుమతులు కొనసాగించాలని నేషనల్ హైవే 365పై ధర్నా నిర్వహించిన అన్నదాతలు..

### రైతుల ధర్నాకు సంపూర్ణ మద్దతు తెలిపి రోడ్డుపై బైఠాయించిన బిఆర్ఎస్ నాయకులు..



**ఖానాపురం మే 27 (ప్రజాజ్యోతి) :** రైతుల ధర్నాకు బిఆర్ఎస్ పార్టీ మద్దతుతో దిగివచ్చిన సివిల్ సప్లై,రెవెన్యూ అధికారులు.. శ్రీనివాస బాయిల్డ్ రైస్ మిల్ ఖానా పురంకు అదనపు దిగుమతుల కోసం గోదాం ఇప్పించిన అధికారులు. రైతుల ధర్నాకు మద్దతు తెలిపి, ధాన్యం దిగుమతుల కోసం ప్రత్యేకంగా గోదాం ఇప్పించుటకు అధికారులపై ఒత్తిడి చేసి గోదాం ఇప్పించిన బిఆర్ఎస్ పార్టీకి కృతజ్ఞతలు తెలిపిన రైతులు. ఈ సందర్భంగా రైతుల ధర్నాకు మద్దతు తెలుపుతూ మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు నర్సంపేట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. ధాన్యం దిగుమతులు విషయంలో ప్రభుత్వం చిత్తశుద్ధి లేకుండా అలసత్వం వహించడం ఎంతవరకు సమంజసం అని అన్నారు. రైతులు పండించిన ధాన్యం కటింగ్‌పై ఉన్న శ్రద్ధ దిగుమతుల విషయంలో ప్రభుత్వానికి లేదా అని మండిపడ్డారు.ధాన్యం దిగుమతుల విషయంలో ప్రభుత్వం స్థానిక ఎమ్మెల్యే పూర్తిగా పెయిల్ అయ్యారని అన్నారు రైతులు ఆరిగోస పడుతుంటే స్థానిక అధికార పార్టీ నాయకులు ఏం చేస్తున్నారని, కనీసం మండలంలో ఉన్న గోదాములు ఇప్పించలేని చేతకానితనంలో ఉన్నారని ఇదేనా ప్రజాప్రభుత్వం రీతి అని మండిపడ్డారు. ధాన్యం కొనుగోళ్ల విషయంలో ప్రభుత్వాన్ని నమ్ముకుంటే రైతులను నట్టెంట ముంచుతున్నారని మండిపడ్డారు. తేమ,తాలు పేరుతో రైతుల ధాన్యాన్ని కట్టింగ్ పేరుతో మిల్లర్లతో అధికార పార్టీ నాయకులు కుమ్మక్కై సిండికేట్‌గా మారి రైతులను నిలువుగా దోచుకుంటున్నారని అన్నారు. మిల్లర్ల వద్ద రైతుల ధాన్యాన్ని కటింగ్ లేకుండా చూడాల్సిన బాధ్యత పూర్తిగా అధికారులేదని,దీనికి అధికారులే పూర్తి బాధ్యత వహించాలని అన్నారు. తక్షణమే సివిల్ సప్లై అధికారులు, స్థానిక రెవెన్యూ అధికారులు వచ్చి ధాన్యం దిగుమతుల విషయంలో శ్రీనివాస మిల్లుకు అదనపు గోదాం ఇప్పించాలని రైతుల ధర్నాకు సంపూర్ణ మద్దతు తెలిపి జాతీయ రహదారిపై భీష్మించి



కూర్చోవడంతో అధికారులు శ్రీనివాస బాయిల్డ్ రైస్ మిల్ కు మంగళవారిపేట ప్రయివేటు గోదాంను అలాట్మెంట్ జారీ చేశారు. ఈ సందర్భంగా రైతులకు అండగా నిలబడి మద్దతు తెలిపి రైతుల ధాన్యం దిగుమతులకు గోదాం ఇప్పించుటకు కృషిచేసిన బిఆర్ఎస్ పార్టీ నాయకులకు రైతులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు వల్లెపు సోమయ్య, గుగులోతు సుమన్ సొసైటీ డైరెక్టర్ ఆబోతు అశోక్ తేజావత్ బాలు నాయక్ రైతులు బోదాసు యాకయ్య గౌడుగు నాగరాజు తేజావత్ ఈర్యానాయక్ ఆబోతు కుమారస్వామి దున్నపోతుల ఎల్లస్వామి బోదాసు వెంకన్న బానోత్ భీమా నాయక్ పెద్ద ఎత్తున రైతులు పాల్గొన్నారు.

# టిజీ జర్నలిస్ట్ ఫోరం రజతోత్సవ సభకు తరలి వెలుదాం

### హనుమకొండ జిల్లా కమిటీ



**పరకాల, మే 27, ప్రజాజ్యోతి :** తెలంగాణ జర్నలిస్టుల దిక్సూచి అల్లం నారాయణ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో పురుడు పోసుకున్న తెలంగాణ జర్నలిస్టుల ఫోరం రజతోత్సవాలను జయప్రదం చేద్దామని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ (హెచ్ 143) హనుమకొండ జిల్లా అధ్యక్ష, కార్యదర్శి మస్కపురి సుధాకర్, అర్షం రాజ్‌కుమార్ పిలుపునిచ్చారు. తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం ఆవిర్భవించి మే 31వ తేదీతో 25వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా హైదరాబాద్ జలవిహార్‌లో నిర్వహిస్తున్న సంబరాల సభ గోడ పత్రిక ను మంగళవారం పరకాల అమరదామంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సుధాకర్, రాజ్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం నిర్వహించిన చారిత్రాత్మక పాత్రను తెలియజేయడం కోసం మే 31న టీజేఎఫ్ రజతోత్సవాలను నిర్వహిస్తుందని తెలిపారు. తెలంగాణ కోసమే తెలంగాణ జర్నలిస్టులు నినాదంతో 2001 మే 31న ఆవిర్భవించిన తెలంగాణ జర్నలిస్టుల ఫోరం తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు 2014 వరకు అన్ని వర్గాల ప్రజలను, ఉద్యమ సంఘాలను సంఘటితం చేసిన ఘనత టీజేఎఫ్‌దని గుర్తు చేశారు. ఇంతటి చారిత్రక నేపథ్యం కలిగిన జర్నలిస్ట్ ఫోరం రజతోత్సవ సంబరాలకు హన్మకొండ జిల్లా నుండి జర్నలిస్ట్ లు అధిక సంఖ్యలో తరలివచ్చి విజవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు, వరంగల్ ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షుడు తుమ్మ శ్రీధర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు పేరుమాండ్ల వెంకటేశ్వర్లు, జిల్లా కమిటి నాయకులు బొమ్మగాని ఆదర్శ్, దొమ్మటి శ్రీకాంత్, పరకాల యూనియన్ నాయకులు, పరకాల, శాయంపేట, నడికూడ మండలాల నుంచి జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# భూసేకరణ వేగవంతంగా పూర్తి చేయాలి

– హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య – వివిధ శాఖల అధికారులతో సమీక్ష



**హనుమకొండ జిల్లా ప్రతినిధి: మే 27, ప్రజాజ్యోతి :** గౌరవెల్లి ప్రాజెక్ట్, గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే కోసం భూసేకరణ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అధికారులను ఆదేశిం చారు. మంగళవారం హనుమ కొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో గౌరవెల్లి ప్రాజెక్ట్, గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హై వే భూసేకరణ ప్రక్రియ పై వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో గౌరవెల్లి ప్రాజెక్టు సంబంధించిన భూసేకరణ ప్రక్రియ గురించి హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, పరకాల నియోజకవర్గ పరిధిలో గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే భూసేకరణ ప్రక్రియ పురోగతి పై పరకాల ఆర్డీవో డాక్టర్ నారాయణ జిల్లా కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ భూసేకరణ మొదటి దశ లో గుర్తించిన రైతులకు జూన్ 30నాటికి పరిహారం అందించేందుకు చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. వివిధ ప్రాంతాల్లో రైల్వే శాఖకు అందించాల్సిన భూసేకరణ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. భూసేకరణ అయిన రైతులకు పరిహారం అందించాలన్నారు. ఈ సమావేశంలో గౌరవెల్లి ప్రాజెక్ట్ డీఈ చైతన్య, ఆర్ అండ్ బీ ఈఈ సురేష్ బాబు, నేషనల్ హైవే అధికారులు, తహసీల్దార్లు విజయ లక్ష్మీ, జ్యోతివరలక్ష్మి దేవి, జగన్ మోహన్ రెడ్డి, బావ్ సింగ్, సత్యనారాయణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా గంగభవాని జాతర

– భారీగా హాజరైన భక్తులు
– సాంప్రదాయ బద్ధంగా ఉత్సవాలు నిర్వహించిన యాదవ కుల పెద్దలు



**మరిపెడ,మే27(ప్రజాజ్యోతి) :** యాదవుల కులదైవం శ్రీ శ్రీ శ్రీ గంగాభవాని జాతర ఉత్సవాలను తాళ్ల ఉకల్ గ్రామంలో యాదవ కులస్తులు ఘనంగా నిర్వహించారు. మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం తాళ్ళవుకల్ గ్రామంలో నెలకొని ఉన్న యాదవుల కులవేల్పు ఆరాధ్య దైవం గంగమ్మ తల్లి కి గ్రామములోని యాదవ కులస్తులందరూ సాంప్రదాయబద్ధంగా ప్రతి సంవత్సరం దేవాలయాన్ని ప్రత్యేకంగా అలంకరించి యాదవ పూజారుల ఆధ్వర్యంలో మూడు రోజులు జాతర ఉత్సవాలు నిర్వహించి,ప్రత్యేక పూజలు చేసి మొక్కలు చెల్లించుకుంటారు. ఈ జాతరకు గ్రామస్తులే కాక చుట్టుపక్కల ప్రాంతాల నుండి ప్రజలు భారీ ఎత్తున తరలివస్తారు. ఉత్సవాలలో భాగంగా చివరి రోజు మంగళవారం గ్రామంలోని యాదవ కులస్తులు బోనాలు చెల్లించి,వేటపోతులు కోసి నైవేద్యం సమర్పించి,సాంప్రదాయ రీతిలో నృత్యాలు చేస్తూ పరవశించి పోయారు. గంగా భవాని పండుగకు బంధు గణాన్ని ఆడబిడ్డలను పిలిచి పండుగను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని యాదవ కుల పెద్దలు,భక్తులు,తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ సిందూర్ జేవన్‌లకు సన్మానం



**వర్ధన్నపేట, మే 27 (ప్రజాజ్యోతి) :** అపరిషాన్ సింధూర్ యుద్ధంలో జవానులు జరిపిన యుద్ధంలో పాల్గొన్న జవాన్లు స్వగ్రామానికి తిరిగి రాగా వారికి స్థానిక గ్రామస్తులతో పాటు వర్ధన్నపేట ఎస్సై చందర్ పలువురు సన్మానం చేశారు. జవానులు స్వగ్రామానికి రావడంతో ఆర్మీ జవాన్లకు ఘన స్వాగతం పలికారు. వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామానికి చెందిన వారు ఆర్మీలో విధులు నిర్వహిస్తున్నారు. కాగా కేంద్ర ప్రభుత్వం భారత్ పాక్ యుద్ధం సందర్భంగా చేపట్టిన 'ఆపరేషన్ సింధూర్'లో పాల్గొన్న జెల్ల శ్రీనివాస్, సట్ల హరీశ్ లను వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు వరంగల్ అర్బన్ జిల్లా యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కేఆర్ దిలీప్ రాజ్ ఆదేశాల మేరకు ఆర్మీ జవాన్లను గ్రామస్తులుతో కలిసి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పత్రి భాను ప్రసాద్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు తుల్లా రవి, ఎస్సై చందర్ పలువురు శాలువాలతో సత్కరించారు.

# మరో పోరాటానికి కమ్యూనిస్టులు సన్నిద్ధం కావాలి

– సిపిఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు టి సాగర్




**మరిపెడ, మే 27 (ప్రజాజ్యోతి) :** స్వాతంత్రం వచ్చి 75 ఏళ్లు పూర్తి చేసుకున్న నేటికీ కార్మిక, కర్షక, విద్యార్థి యువజన సమస్యల తోపాటు ఆర్థిక, సామాజిక,రాజకీయ సమస్యలు పరిష్కారం కాలేదని వాటి పరిష్కారానికి మరో పోరాటానికి కమ్యూనిస్టులు సన్నిద్ధం కావాలని సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు టి సాగర్ పిలుపునిచ్చారు. మహబూబాద్ జిల్లా మరిపెడ పట్టణ కేంద్రంలో జరుగుతున్న రాజకీయ శిక్షణ తరగతులాల్లో భాగంగా మంగళవారం జాతీయ ఉద్యమ చరిత్ర–"తెలంగాణ సాయుధ పోరాటం"అంశంపై మూడో రోజు క్లాసును బోధించడానికి టీ సాగర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ క్లాసులకు ప్రిన్సిపాల్ గా అలవాల వీరయ్య వ్యవహరించగా,జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ తో కలిసి సాగర్ మాట్లాడుతూ మనకంటే వెనకాల స్వాతంత్రం వచ్చిన చైనా ఇవాళ ప్రపంచ దేశాలకు సవాలు చేస్తు అభివృద్ధిలో దూసుకుపోతుంటే మనం అమెరికాను చూసి భయపడుతున్నామన్నారు. ఈ దేశంలో కులం మతం ప్రాంతం మధ్య తేడాలను చూపుతో దేశ సంపద పెట్టుబడిదారులకు ధరదాస్తం చేస్తున్న పాలకులు అమెరికాకు అడుగులకు మడుగులొత్తుతున్నారని ఆరోపించారు. స్వతంత్ర ఉద్యమం నుండి అనేక ప్రజాసంఘాల పేరుతో ప్రజలకు సేవ చేస్తూ కమ్యూనిస్టు పార్టీలు ముందున్నాయన్నారు. వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం ప్రపంచానికే ఒక మైలురాయిలుగా మిగిలిందన్నారు. కమ్యూనిస్టుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఆ పోరాటంలో వేలాదిమంది కమ్యూనిస్టులు బలిదానమయ్యారని. లక్షలాది ఎకరాల భూములను పేదలకు పంచడం జరిగిందన్నారు. కానీ ఈరోజు ఆ పోరాటానికి ఎలాంటి సంబంధం లేని ఆర్ఎస్ఎస్ బిజెపి సంస్థలు ఆ పోరాటానికి మేమే నిజమైన వారసులమని చెప్పుకోవడం సిగ్గుచేటు అన్నారు. ఆ పోరాటం జరిగినాడు ఆర్ఎస్ఎస్ బిజెపి పార్టీలు అడ్రస్ లేవని ఎద్దేవా చేశారు. ఈ దేశంలో ఆర్థిక సామాజిక రాజకీయ సమస్యలు పరిష్కారం అవ్వటానికి కమ్యూనిస్టు పోరాటాలే ఏకైక మార్గమని రానున్న కాలంలో కమ్యూనిస్టు కార్యకర్తలు ఈ పోరాటంలో ముందుండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గునుగంటి రాజన్న, సుర్న పు సోమయ్య, కుంట ఉపేందర్, కందనూరి శ్రీనివాస్, మండల కార్యదర్శి గుండ గాని మధుసూదన్, నాయకులు బాణాల రాజన్న, దుండి వీరన్న, జిన్న లచ్చయ్య, బోడపట్ల రాజశేఖర్, కందాల రమేష్, కొండ ఉప్పలయ్య, దొంతు మమత, తదితరులు ఉన్నారు.



# మనోహర్‌ను పరామర్శించిన నాగుర్ల



**పరకాల, మే 27, ప్రజాజ్యోతి :** పరకాల సదాశివ ఫెర్టిలైజర్స్ ప్రొప్రైటర్ మనోహర్ అనారోగ్యంతో పరకాలలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా మంగళవారం పరామర్శించిన తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విముక్తి కమిషన్ మాజీ చైర్మన్, ఉమ్మడి వరంగల్ జిల్లా ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్స్, సీడ్స్ అండ్ డీలర్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు నాగుర్ల వెంకటేశ్వర్లు. ఈ కార్యక్రమంలో పరకాల మండల ఫర్టిలైజర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గందే వెంకన్న తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన నాగుర్ల





**పరకాల, మే 27, ప్రజా జ్యోతి :** నడికూడ మండలం నర్సక్క పల్లి గ్రామానికి చెందిన ఆమదాపురం శంకర్రావు అకాల మరణం చెందగా విషయం తెలుసుకొని వారి నివాసానికి వెళ్లి వారి చిత్రపటానికి నివాళులర్పించి బాధితుడి కుమారులు రాజు, శ్రీనివాస్, శ్రీధర్ కుటుంబ సభ్యులను తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విముక్తి కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు పరామర్శించారు. వారితో పాటు విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ మోటె చిరంజీవి, రైతు రక్షణ సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వరికెల కిషన్ రావు, మాజీ ఉపసర్పంచ్ ధర్మారావు, నాయకులు కోడె పాక అన్న మొగిలి, కోడెపాక సారయ్య, ఐలయ్య, జూపాక భాస్కర్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లుపై సమీక్ష సమావేశం





**పరకాల, మే 27, ప్రజాజ్యోతి :** పురపాలక సంఘం పరకాలలో 2025 సంవత్సరము మొదటి విడతలో మంజూరు అయిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణములు చేపట్టుటకు ప్రభుత్వం రూపొందించిన నియమ నిభంధనలపై అలాగే లబ్ధిదారులు నిర్మాణము చేపట్టే క్రమంలో వారు కొనుగోలు చేయు మెటీరియల్ రేట్లు ఎక్కువ కాకుండా చూడడం కొరకు కార్యచరణలో భాగంగా మంగళవారం రోజు పరకాల మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్ ఆధ్వర్యంలో సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ ముట్టడుతూ ప్రభుత్వ నిబంధనలు పాటిస్తూ నిర్మాణంలో లబ్ధిదారులకు ఎక్కువ ఖర్చు కాకుండా సూచించిన రేట్లకు కొనుకోలు చేసే విధంగా అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో లేబర్ ఆఫీసర్ జి వినోద్ కుమార్, హౌసింగ్ ఏఈ ఆకాంక్ష, మున్సిపల్ వార్డు ఆఫీసర్లు పాల్గొన్నారు.

# ఉచిత శిక్షణకు నిరుద్యోగుల నుండి దరఖాస్తులు



**ఆత్మకూరు, మే 27 (ప్రజాజ్యోతి) :** ఉచిత శిక్షణ మరియు ఉపాధి అవకాశాలకు నిరుద్యోగుల నుండి దరఖాస్తులు స్వీకరించినట్లు శ్రీ టెక్నాలజీ ఇంచార్జ్ రాజేందర్ తెలిపారు. మంగళవారం ఆత్మకూరు మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో వివిధ గ్రామాలకు చెందిన నిరుద్యోగ యువతీ యువకుల నుంచి దరఖాస్తు తీసుకున్నారు. ఈ మేరకు మండలంలోని 18 మంది యువకులు ఉద్యోగ శిక్షణకు దరఖాస్తులు అందించారు. వీరికి వరంగల్ నుంచి పోచం మైదాన్ నందు గల దీన్ దయాల్ శిక్షణ కేంద్రంలో శిక్షణ ఇచ్చి కేంద్ర ప్రభుత్వం సర్టిఫికెట్ ఇవ్వమన్నారు ఈ శిక్షణ సమయంలో ఉచిత వసతి, భోజన వసతి, యూనిఫామ్ బుక్స్ 3000 స్కాలర్షిప్ అందించినట్లు శ్రీ టెక్నాలజీ ఇంచార్జ్ రాజేందర్ తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. మండలంలోని నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉపాధి అవకాశాలు పొందాలని తెలిపారు.

# పెద్దమ్మతల్లి గుడికి మాజీ ఎంపీటీసీ 50 వేల విరాళం



**శాయంపేట మే 27 ప్రజాజ్యోతి :** మండలంలోని సాధనపల్లి గ్రామంలోని పెద్దమ్మ తల్లి గుడి నిర్మాణానికి మాజీ జడ్పీటీసీ వంగాల రమాదేవి నారాయణరెడ్డి దంపతులు 50 వేల రూపాయలను మంగళవారం వారి నివాసంలో ముదిరాజ్ కులాస్తులకు విరాళంగా అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుట పెద్దమ్మతల్లి ఆశీస్సులతొ సాదనపల్లి గ్రామ మండల ప్రజలు ఎల్లప్పుడు సుఖసంతోషలతో పాడీ,పంటలతో ఆయురారోగ్యలతో వుండాలి అని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ షేక్ గౌస్ గ్రామ పెద్దలు, ముదిరాజ్ కుల సంఘం అధ్యక్షులు మిట్టపల్లి తిరుపతి, సాదు శ్రీను, మిట్టపల్లి సదానందం, మిట్టపల్లి శ్రీను, మాజీ. సర్పంచ్ కత్తుల సాంబయ్య బేర్గు రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# 6 కేజీల గంజాయి పట్టివేత



**శాయంపేట 27 ప్రజా జ్యోతి:** మండలంలోని మాందారిపేట స్టేజ్ వద్ద 6 కేజీల గంజాయిని పట్టుకున్నట్లు సీఐ రంజితరావు తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం ఎస్సై పరమేష్ సిబ్బందితో మంగళవారం వాహనాలు తనిఖీలు నిర్వహిస్తుండగా అక్కడ ఒక వ్యక్తి బ్యాగుతో అనుమానంతో కనబడగా అతనిని తనిఖీ చేయగా తన వద్ద నుండి 6 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకొని నిందితున్ని రిమాండ్కు పంపినట్లు సీఐ తెలిపారు. గంజాయి విక్రయిస్తున్న అతను మహారాష్ట్ర చంద్రపూర్ జిల్లా బల్లాపూర్, గ్రామానికి చెందిన సయ్యద్ షార్ గా గుర్తించారు. అతను ఒడిస్సాలో జితేందర్ కుమార్ వద్ద గంజాయిని కొనుగోలు చేసి మహారాష్ట్రకు తీసుకెళ్తున్నట్లు తెలిపారు.

# వనదేవతలను దర్శించుకున్న ఆటవీశాఖ శిక్షణార్థులు

– శిక్షణ పొందే ఆటవీ శాఖ బీట్ ఆఫీసర్లు




**ములుగు జిల్లా ప్రతినిధి మే 27(ప్రజా జ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర ఫారెస్ట్ అకాడమీ నుండి 33 జిల్లాల వారి యొక్క శిక్షణలో భాగంగా, క్షేత్ర స్థాయి పర్యాటనలో మంగళవారం వనదేవతలను దర్శించుకొని, తరువాత చిలకలగుట్ట అటవీ సమీపంలో ఆటవీ సంరక్షణలో భాగంగా తీసుకునే చర్యల కోసం తెలుసుకున్నారు. అటవీ ట్రైనింగ్ బీట్ ఆఫీసర్ల శిక్షణ అనేది,అటవీ శాఖలో పని చేసే బీట్ ఆఫీసర్లకు, అందించే శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ శిక్షణలో అటవీ సంరక్షణ వన్యప్రాణుల రక్షణ అక్రమ రవాణా నివారణ, ఇతర అటవీ సంబంధిత పనులపై, శిక్షణ ఇవ్వబడుతుంది. అటవీ సంరక్షణ అంటే అటవీ ప్రాంతాలను,ఎలా కాపాడాలి..? అటవీ సంపదను ఎలా కాపాడుకోవాలి..? అనే అంశాలపై,శిక్షణ ఇస్తారు. వన్యప్రాణుల రక్షణ అడవి ప్రాంతాల్లో ఉండే వన్య ప్రాణులను,రక్షించు కోవడానికి,వాటిని కాపాడడానికి అవసరమైన పనులను,గురించి శిక్షణ ఇస్తారు. అక్రమ రవాణా, నివారణ,అక్రమంగా అటవీ ఉత్పత్తులను తరలించకుండా నివారించడానికి, అవసరమైన శిక్షణ ఇస్తారు. అటవీ సంరక్షణలో బీట్ ఆఫీసర్లను మరింత సమర్థవంతం చేయడమే, శిక్షణ యొక్క ప్రధాన లక్ష్యం. వారు అటవీ సంరక్షణలో, తమ పాత్రను మరింత బాధ్యత యుతంగా పోషించగలిగేలా శిక్షణ ఇస్తారు. అటవీ సంపదను రక్షించడంలో, అటవీ చట్టాలను అమలు చేయడంలో,బీట్ ఆఫీసర్లను అవసరమైన నైపుణ్యాలను, పెంపొందించడమే శిక్షణ లక్ష్యం. అటవీశాఖలో ఇతర సిబ్బందికి కూడా శిక్షణ నిర్వహిస్తారు. ఉదాహరణకు ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్లు, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్లు, డిప్యూటీ రెంజ్ ఆఫీసర్లు అటవీ శాఖలో శిక్షణను, క్రమం తప్పకుండా అందిస్తూ సిబ్బందికి నైపుణ్యం పెంపొందిస్తారు. అటవీ శాఖలో శిక్షణను అందించడం ద్వారా అటవీ సంరక్షణలో మెరుగైన ఫలితాలను సాధించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఊరట్టం సెక్షన్ ఆఫీసర్ సాగర్ రెడ్డి,బీట్ ఆఫీసర్ శ్రీనాథ్,సీతారాం నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఆధార్ కార్డ్ తరహాలో రైతులకు ఫార్మర్ కార్డ్

- ఇప్పటికే నమోదు ప్రారంభం
- జిల్లా లో దాదాపు 3 లక్షల రైతుల నమోదు కు అవకాశం



**గరిడేపల్లి,మే 27(ప్రజా జ్యోతి):** రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వాలు ఇప్పటికే అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టాయి. వాటికి ఇంకా సమర్ధవంతంగా అమలు చేయాల్సిన అవసరం ఉంది. ఇందులో భాగంగానే కేంద్ర ప్రభుత్వం రైతులకు రైతు కార్డు లేదా ఫార్మర్ రిజిస్ట్రీ ని ప్రవేశపెట్టింది. ఇది కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల నుంచి లభించే వివిధ ప్రయోజనాలను పొందేందుకు రైతులకు సహాయపడుతుంది.

### రైతు కార్డు అంటే ఏమిటి?

రైతు కార్డు అనేది కేంద్ర ప్రభుత్వం రైతులకు జారీ చేసే అధికారిక గుర్తింపు పత్రం.ఇది 11 యూనిక్ నెంబర్లతో ఉంటుంది.దీనివల్ల రైతు వివరాలు ప్రభుత్వ డేటాబేస్‌లో నమోదు అవుతాయి.ఈ కార్డు రైతు పేరు,భూమి వివరాలు,బ్యాంక్ ఖాతా వివరాలు మరియు పంటల సమాచారం వంటి వివరాలను కలిగి ఉంటుంది. దీని ద్వారా రైతుల వివరాలు ఒకే చోట డిజిటల్ గా భద్రపరిచి పథకాల అమలును మరింత ఖచ్చితత్వంతో అమలు చేసేందుకు దీనిని రూపొందించారు.

### జిల్లాలో దాదాపు 3 లక్షల మంది రైతులు నమోదయ్యే అవకాశం

సూర్యపేట జిల్లాలోని 23 మండలాల్లో దాదాపు 2 లక్షల 80 వేల పైచిలుకు రైతులు ఉన్నారు.ఇప్పటికే ఆయా మండలాల్లో గ్రామాలు,క్లస్టర్ ల వారీగా ఏఈఓ లు ఈ రైతులను ఫార్మర్ రిజిస్ట్రీ లో నమోదు చేస్తున్నారు.వీటిని ఆయా మండలాల ఏఓ లు పర్యవేక్షిస్తున్నారు.తెలంగాణ లో అన్ని రాష్ట్రాల కంటే లేట్ గా ఈ ప్రక్రియ మొదలు కావడంతో త్వరగా పూర్తి చేసేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు.

### రైతు కార్డు ఉపయోగాలు:

రైతు కార్డు ద్వారా ప్రభుత్వ పంటల సాగుకు అవసరమైన విత్తనాలు,ఎరువులు, పై సబ్సిడీలు పొందవచ్చు. ప్రధాన్ మంత్రి ఫసల్ భీమా యోజన వంటి పథకాల ద్వారా పంట నష్టానికి భీమా సౌకర్యం లభిస్తుంది.ప్రభుత్వ పథకాల గురించి, వాతావరణ సూచనలు,మార్కెట్ ధరల సమాచారం వంటి వివరాలను మొబైల్ ద్వారా పొందే వీలుంటుంది.తెలంగాణలో రైతు బంధు వంటి పథకాల కింద నేరుగా నిధులు రైతుల బ్యాంక్ ఖాతాల్లోకి జమ చేయబడతాయి.ఇది రైతు కార్డు ఆధారంగా జరుగుతుంది.గుర్తింపు ఉన్న రైతులకు ప్రభుత్వం అందించే విత్తనాలు,వ్యవసాయ పరికరాల పంపిణీలో ప్రాధాన్యం ఇవ్వబడుతుంది. రైతు కార్డు ఉన్నవారికి నేరుగా తమ ఉత్పత్తులను రైతు బజార్లలో విక్రయించే అవకాశం ఉంటుంది.



### ఎలా దరఖాస్తు చేయాలి?

రైతులు మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో లేదా ఆయా క్లస్టర్ ఏఈఓ ల ద్వారా అప్లై చేసుకోవచ్చు.ఆధార్, పట్టా పాస్ బుక్,మొబైల్ నెంబర్ ల ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు.

త్వరలో సిఎస్‌సి,మీసేవ కేంద్రాల్లో కూడా ఈ సేవలు అందుబాటులోకి రానున్నాయి దేశంలో దాదాపు 19 రాష్ట్రాల్లో ఈ ప్రక్రియ కొనసాగుతోంది. తెలంగాణ లో అగ్రి స్టాక్ తెలంగాణ ఫార్మర్ రిజిస్ట్రీ పేరిట ఈ కార్యక్రమం కొనసాగుతోంది.

## పెర్టిలైజర్ షాపుల్లో ఆకస్మిక తనిఖీలు చేసిన ఏవో

**చింతపల్లి మే 27 (ప్రజాజ్యోతి)**

చింతపల్లి మండలంలోని మాల్ పట్టణ కేంద్రంలోని ఉన్న వివిధ పెర్టిలైజర్ షాపుల్లో పోలీస్ అధికారులతో కలిసి వ్యవసాయ అధికారి ఏ,వో శ్రావణి కుమారి ఆధ్వర్యంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.నిలువ చేసిన విత్తన,ఎరువులు,



క్రిమిసంహారక మందులను ప్రభుత్వ నిబంధనాలకు లోబడి అమ్మకాలు చేపట్టాలన్నారు. రైతులకు విత్తనాలు గాని క్రిమిసంహారణ మధులు అమ్మకాలు జరిపిన ప్రతిదానిమీద బిల్లులు కచ్చితంగా ఉండాలన్నారు.మందుల దుకాణానికి సమీపాన ధరల పట్టిక ఏర్పాటు చేసుకోవాలన్నారు.రైతులు కొనేటప్పుడు నకిలీ విత్తనాలు, కాలం చెల్లిన వాటిని గుర్తించలన్నారు.అనుమతులు లేకుండా అక్రమంగా పెర్టిలైజర్ షాపులు నిర్వహించిన, కాలం చెల్లిన మందులు కానీ విత్తనాలు అమ్మితే పిడియాక్ట్ కేసు పెట్టి కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ రాజు, ఎస్ఐ రామూర్తి,ఏ,వో శ్రావణి కుమారి హేచ్చరించారు.

## జర్నలిస్టుల సమస్యల పరిష్కారాన్ని కృషి చేస్తా..

### టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు జయశంకర్

**కొండమల్లేపల్లి, మే 27(ప్రజాజ్యోతి):** జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని టియుడబ్ల్యూజే143 జిల్లా అధ్యక్షులు జయశంకర్ తెలిపారు.మంగళవారం కొండమల్లేపల్లిలో ఏర్పాటు చేసిన జర్నలిస్టుల సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. హైదరాబాదులో





మే 31న ఏర్పాటు చేయబోయే జర్నలిస్టుల రజతోత్సవ సభని జర్నలిస్టు అందరూ కలిసి పెద్ద ఎత్తున పాల్గొని సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం రజతోత్సవ సభ పోస్టర్ను ఆవిష్కరించారు జర్నలిస్టులు అందరూ ఐక్యమత్యంగా ఉండి తమ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు టీయుడబ్ల్యూజే ఎల్లప్పుడూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందని అన్నారు కార్యక్రమంలో దేవరకొండ నియోజకవర్గం జర్నలిస్టు అధ్యక్షుడు అంజనేయులు యాదవ్ అన్యబోయిన మట్టయ్య, వీరస్వామి వెంకటరెడ్డి నరహరి సయ్యద్ పాష, గురుపాదం సురేష్ నవీన్ మరియు జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

## కూలీలు వందరోజుల పని దినాలను సద్వినియోగం చేసుకోవాలి: ఎంపీడీవో హరిసింగ్

**నడిగూడెం, మే 27, ప్రజాజ్యోతి:** ఉపాధి కూలీలకు వంద రోజుల పని దినాలను కల్పించేందుకు ప్రణాళిక బద్ధంగా పనిచేయాలని ఎంపీడీవో హరిసింగ్ ఫీల్డ్ అసిస్టెంట్లకు సూచించారు.





మంగళవారం కరివిరాలలో పని చేస్తున్న ఉపాధి కూలీల హాజరును,నర్సరీని, చెన్నకేశవాపురం గ్రామంలో సెగ్రికేషన్ షెడ్ ను పరిశీలించారు.అనంతరం మాట్లాడుతూ మండలంలోని సెగ్రి కేషన్ షెడ్లను ఉపయోగంలోకి తేవాలని,గ్రామాలలో తడి,పొడి చెత్తను సేకరించాలని పంచాయతీ కార్యదర్శులను కోరారు. తడి చెత్త, పొడి చెత్త వేరు వేరుగా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అన్వర్, టిఎ సురేష్, ఫీల్డ్ అసిస్టెంట్ ఉషారాణి, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో "ప్రసవాలు ఆరోగ్యదాయకం"

### – తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి

**భూదాన్ పోచంపల్లి, మే 27 (ప్రజాజ్యోతి):** ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు ఆరోగ్యదాయకం అలాగే పేదలకు లాభదాయకంవని తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం రోజున జిల్లా కలెక్టర్ ఆదేశలా మేరకు భూదాన్ పోచంపల్లి మండలంలోని మెహర్ నగర్ గ్రామంలో గర్భిణి పావురాల



సుస్మిత ఇంటిని అధికారులు సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా తహసీల్దార్ పండ్లను అందించారు. గర్భిణులు సమయానికి మందులు వేసుకోవాలని, ఈ సమయంలో జాగ్రతగా ఉండాలని సూచించారు. అలాగే పౌష్టికాహారం తీసుకుంటే పుట్టే బిడ్డ కూడా ఆరోగ్యంగా ఉంటుందని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్ఐ వెంకట్ రెడ్డి ఏఎన్ఎం సుమతి ఆశా వర్కర్ కవిత తదితరులు పాల్గొన్నారు.

## గుంటకండ్ల సావిత్రమ్మ 12వ వర్ధంతి వేడుకలు

**నాగారం మే 27 ప్రజా జ్యోతి.**

నాగారం మండలం తన స్వగ్రామ నాగారంలో మంగళవారం తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రివర్యులు సూర్యాపేట తాజా శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి సునీత తన తండ్రి రామచంద్రారెడ్డి నాగారం మండల మాజీ వైస్ ఎంపీపీ గుంతకండ్ల మణిమాలరమేష్ రెడ్డి సురేష్ రెడ్డి సునీత మహేష్ రెడ్డి అరుణ కుటుంబ సభ్యులతో కలిసి సావిత్రమ్మ సమాధి వద్ద పూలమాలవేసి నివాళులర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం గ్రామాల్లో గ్రామస్తులకు అన్నదాన కార్యక్రమం



చేపట్టారు. ఈ కార్యక్రమంలో నాగారం బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కలేట్లపల్లి ఉప్పలయ్య తిరుమలగిరి మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ గుండగానిఅంబయ్య గౌడ్ మాజీ ఎంపీపీ కూరమణి వెంకన్న బిఆర్ఎస్వి జిల్లా అధ్యక్షుడు కలేట్లపెల్లి శోభన్ బాబు చిప్పలపల్లి సోమయ్య చిరంజీవి కన్నెబోయిన బద్రి మల్లేష్ కన్నేబోయిన బాలమ్మ సైదులు యాదగిరి ఎల్లయ్య బాలు ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు వెంటనే విద్యుత్ సామాగ్రి అందజేయాలంటూ ట్రాన్స్కో ఆఫీస్ ముందు ఆందోళన

**మిర్యాలగూడ, మే 27,( ప్రజాజ్యోతి ):** వ్యవసాయానికి అవసరమైన మోటర్లు ట్రాన్స్ఫార్మర్లు మంజూరైనప్పటికీ విద్యుత్ సామాగ్రి అందించకపోవడంతో రైతుల ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే విద్యుత్ సామాగ్రి పంపిణీ చేయాలంటూ రైతు సంఘం



ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలోని ట్రాన్స్కో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించా రు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వీరేపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గత సీజన్లో వ్యవసాయానికి మోటర్లు ట్రాన్స్ఫార్మర్లు అవసరం ఉందని రైతులు డీడీలు కట్టి ఎదురుచూస్తున్నారని గత యాసంగి సీజన్ పూర్తయి ఇప్పుడు వానకాలం సీజన్ మొదలైందని అయినా ఇప్పటివరకు ట్రాన్స్ఫార్మర్లు మోటర్లు బిగించలేదనిఆరోపించారు. ముఖ్యంగా నల్గొండ స్టోర్లో విద్యుత్ సామాగ్రి పంపిణీ చేయడం లేదని ఆరోపించారు. డీడీలు కట్టి, మంజూరై , వర్క్ ఆర్డర్ ఇచ్చినప్పటికీ మెటీరియల్ లేక విద్యుత్ పనులు ప్రారంభం కావడం లేదన్నారు. ఇదేమిటిని అధికారులను ప్రశ్నిస్తే కాంట్రాక్టర్లను అడగాలని సూచిస్తున్నారని, కాంట్రాక్టర్లును అడిగితే అధికారులు మెటీరియల్ ఇవ్వడం లేదనిసమాధానం చెబుతున్నారని దీనివల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అదేవిధంగా ఓఆర్సి కింద దరఖాస్తు చేసుకున్న పోల్స్ ఇవ్వడం లేదని ఆరోపించారు. తక్షణమే విద్యుత్ మెటీరియల్ అందించి రైతులకు కరెంట్ ఇబ్బందులను తొలగించాలని డిమాండ్ చేశారు. అనంతరం కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర నాయకులు డబ్బికార్ మల్లేష్, నాయకులు డా.మల్లు గౌతమ్ రెడ్డి, బావాండ్ల పాండు, రవి నాయక్, రైతు సంఘం జిల్లా నాయకులు పాదూరి శశిధర్ రెడ్డి, గోవింద్ రెడ్డి గోవర్ధన సైదమ్మ కొన్ రెడ్డి వెంకట్ రెడ్డి, కందుకూరి రమేష్, పిల్లుట్ల సైదులు, నాగులు హుస్సేన్, చౌగాని వెంకన్న, నాగేశ్వరరావు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి

### – మునగాల ఎస్ఐ ప్రవీణ్ కుమార్

**మునగాల, మే 27 (ప్రజాజ్యోతి):** యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, డ్రగ్స్ మాదకద్రవ్యాల వైపు ఆలోచన వస్తే మన తల్లిదండ్రులను గుర్తు చేసుకోవాలని మునగాల ఎస్సై ప్రవీణ్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ..సమాజంలో యువత మంచి, చెడు తెలుసుకొని క్రమ శిక్షణతో



మెలగాలని, అప్పుడే నిర్దేశించుకున్న లక్ష్యాన్ని సాధించి గొప్ప స్థానానికి చేరుకునే అవకాశం లభిస్తుందని అన్నారు. యువత చెడు అలవాట్ల వైపు ఆకర్షితులైతే వచ్చే నష్టాలు, కుటుంబంలో మన తల్లిదండ్రులు, మన కుటుంబీకులు పొందే దుఃఖం వివరిస్తూ చెడు అలవాట్లకు మొదటి నుంచే దూరంగా ఉండాలని తెలిపారు.నేటి యువత రేపటి భావి భారత పౌరులని, డ్రగ్స్‌కు ఆకర్షితులైతే దేశ భవిష్యత్తు నాశనం అవుతుందని, దీనిని గుర్తించి డ్రగ్స్ వల్ల కలిగే విపరీత పరిణామాలపై అవగాహన పెంచుకొని దూరంగా ఉండాలని ఎస్సై సూచించారు.సమాజంలో పెరుగుతున్న సాంకేతికత కారణంగా చిన్న పిల్లలు సెల్ ఫోన్ వాడకం పెరగడం వల్ల ఆలోచనా విధానం మారిపోతుందని, దీని వల్ల అనేక నష్టాలు వస్తున్నాయని అన్నారు. ఒక పరిణతి వచ్చే వరకు సెల్ ఫోన్ ఇవ్వకపోవడం మంచిదని, ప్రతి ఇంట్లో పిల్లల ఫోన్ వాడకంపై తల్లిదండ్రుల పర్యవేక్షణ ఉండాలని సూచించారు.

## వరికి ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి పెట్టాలి

**చిట్యాల, మే 27(ప్రజాజ్యోతి):** చిట్యాల మండలంలో సుంకేనపల్లి,ఆరెగూడెం, చిన్నకాపర్తి, శివనేనిగూడెం, ఉరుమడ్ల గ్రామాలలో రైతులకు ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన సదస్సులు నిర్వహించడం జరిగింది. ఈ సదస్సులలో ఆయా గ్రామాల ఏఈఓ లతోపాటు మండల వ్యవసాయ అధికారి పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా సుంకెనపల్లి, ఆరెగూడెం గ్రామాలలో ఎంఎఓ రైతుల తో



మాట్లాడుతూ వరి పంట సాగు చేస్తున్న రైతులు వర్షాభావ పరిస్థితులు, ఎండిపోయిన బోర్లచే దిగుబడులు రాక కష్టపడుతున్న తరుణంలో ప్రత్యామ్నాయ పంటల పై దృష్టి పెట్టాలని సూచించారు. రైతులు కంది జొన్న వేరుశనగ శనగ ఆముదము పొద్దుతిరుగుడు,తృణ ధాన్యాలు వంటి పంటలతో అధిక లాభాలు వస్తాయని,ఈ ప్రత్యామ్నాయ పంటల విత్తనాలు వ్యవసాయ శాఖ అందుబాటులోకి చేస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు(పీఎం కిసాన్) రైతు గుర్తింపు నెంబర్ ఉన్న రైతుకు మాత్రమే వస్తాయని పట్టాదారు పాస్ బుక్ కలిగిన ప్రతి రైతు రైతు గుర్తింపు నెంబర్ ను పొందడానికి సంబంధిత ఏఈఓ సంప్రదించాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఏఈఓ లు వీణ కుమారి, కృష్ణకుమారి, వాసుదేవ్, మనీషా, శశాంక,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాద బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలి

### తక్షణ సహాయం అందజేసిన మాజీ జెడ్పిటిసి బుజ్జి మోతిలాల్

**పాలక వీడు, మే 27(ప్రజా జ్యోతి):** జాన్ పహాడ్ దర్గా వద్ద అగ్నికి ఆహుతైన దుకాణదారు లను, చిరు వ్యాపారులను ప్రభుత్వం ఆదుకుంటుందని మాజీ జెడ్పిటిసి మాలోత్ బుజ్జి మోతిలాల్ నాయక్ తెలిపారు. మంగళవారం బాధితులను



కలిసి పరామర్శించి స్వయంగా ఆర్థిక సహాయం అందజేసిన సందర్భంగా మాట్లాడారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల పూజా సామాగ్రి మొత్తం దగ్ధమై తీవ్ర నష్టం వాటిల్లిందని విచారం వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం ఆర్థిక సాయం అందజేయాలని సంఘటన స్థలం నుండే జిల్లా కలెక్టర్ తో ఫోన్లో మాట్లాడారు. ఇదే విషయమై రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో మాట్లాడి బాధిత కుటుంబాలకు సహాయ సహకారాలు అందించేందుకు కృషి చేస్తానని భరోసా కల్పించారు. తక్షణ సహాయం క్రింద స్వయంగా బాధితులు ఎస్ కే భాష , ఎస్.కె అబ్దుల్ రహమాన్, బానోతు సైదాలకు ఒక్కొక్కరికి రూ 5 వేలు, సపావత్ నంద కు రూ 3 వేల చొప్పున అందజేశారు. కార్యక్రమంలో నీమా నాయక్, షరీఫ్, బుల్లబ్బాయి, రాము శోభన్, ప్రేమ్ కుమార్, శ్రీను, కిషన్, నాగేందర్, విక్రమ్ తదితరులున్నారు.

## తీర్థయాత్రలకు ప్రత్యేక రైళ్లు

- ఉత్తర భారతంలోని పుణ్యక్షేత్రాలు దర్శించవచ్చు
- జూన్ 5 నుంచి 13 వరకు జ్యోతిర్లింగాల యాత్ర
- జూన్ 14 నుంచి 22 వరకు గంగా రామాయణ యాత్రలు
- ఒక్కో టికెట్ ధర 14,700 నుంచి 35 వేల వరకు..
- అందుబాటులో సాధారణ ఏసీ, టూ టైర్ ఏసి టికెట్లు
- ప్రయాణంతోపాటు వసతులన్నీ టికెట్ ధరలోనే..
- సౌత్ సెంట్రల్ జోన్ జాయింట్ జనరల్ మేనేజర్ కిషోర్

**నల్లగొండ, మే 27 (ప్రజాజ్యోతి ప్రతినిధి):** ఉత్తర భారతంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రాల సందర్శన కోసం సౌత్ సెంట్రల్ జోన్ రైళ్లు ప్రత్యేక తీర్థ యాత్రలను చేపట్టినట్లు సౌత్ సెంట్రల్ జోన్ జాయింట్ జనరల్ మేనేజర్ పి కిషోర్ తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇప్పటివరకు తీర్థయాత్రల కోసం ప్రత్యేక బస్సులు కార్లు టూరిజం శాఖల ద్వారా భక్తులు వెళ్తున్నారని తెలిపారు. ఇకనుంచి ఉత్తర భారతంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రాల సందర్శన కోసం సౌత్ సెంట్రల్ జోన్ రెండు రైళ్లను సిద్ధం చేసినట్లు వివరించారు. జూన్ 5వ నుంచి 13వ తేదీ వరకు ఐదు జ్యోతిర్లింగాల



యాత్రను చేపట్టినట్లు తెలిపారు. అందులో ఉజ్జయిని లోని మహాకాళేశ్వర్, ఓంకారేశ్వర్, త్రయంబకేశ్వర్ లోని భీమశంకర్, గృశ్నేశ్వర్, ఎల్లోరా, మోచ్, నాగపూర్ ప్రాంతాలలోని జ్యోతిర్లింగాలను దర్శించుకోవచ్చు అన్నారు. దీనికి సాధారణ టికెట్ ధర 14700 నుంచి 29వేల తొమ్మిది వందల వరకు ఏసి నానేసి టూ టైర్ ఏసీలను లలో ప్రయాణించవచ్చునని తెలిపారు. అలాగే రెండో విడతలో జూన్ 14 నుంచి 22వ తేదీ వరకు గంగా రామాయణ యాత్రలు చేపట్టినట్టు తెలిపారు. ఈ యాత్రలో కాశి, వారణాసి, అయోధ్య, నైమిశరణ్య, ప్రయాగ్రాజ్, శ్రుంగవరపూర్ ప్రాంతాలను సందర్శించవచ్చన్నారు.

## విత్తన దుకాణాల్లో తనిఖీలు

**నాంపల్లి,మే,27(ప్రజాజ్యోతి):** మండల కేంద్రంలోని పలు విత్తనాల దుకాణంలో వ్యవసాయ శాఖ, పోలీసుల ఆధ్వర్యంలో ఆకస్మికంగా తనిఖీలు చేపట్టారు.




వానాకాలం ప్రారంభం అవుతున్న వేళ అధీకృత డీలర్స్ విత్తన చట్టం 1966 కి లోబడి తమ క్రయ విక్రయాలు చేస్తున్నారా మరియు నాణ్యత ప్రమాణాలు గల విత్తనాలు అమ్ముతున్నారా లేదా అని, దుకాణాలకు సంబంధించి లైసెన్స్, అందుబాటులో ఉన్న విత్తనాల నాణ్యత ,సంబంధిత పత్రాలను పరిశీలించారు.ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి బండారు శివ మాట్లాడుతూ రైతులు లైసెన్స్ పొందిన దుకాణాల నుండే విత్తనాలను కొనుగోలు చేయాలని విత్తన రకం, సంబంధిత బిల్లులను తీసుకొని అట్టి బిల్లులను పంటకాలం పూర్తి అయ్యేవరకు జాగ్రత్తగా రైతులు భద్రపరచుకోవాలన్నారు. స్కీం ల పేరిట,బంపర్ డ్రా ల పేరున అమ్మే విత్తనాలను కొనుగోలు చేసుకోవద్దని,అలా కొనుగోలు చేసుకుంటే మోస పోతారని సూచించారు. నకిలీ విత్తనాలు అమ్మితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎవరైనా నకిలీ విత్తనాలు అమ్మితే వ్యవసాయ అధికారికి తెలియజేయాలన్నారు.తనిఖీ చేసిన వారిలో మండల వ్యవసాయ అధికారి బండారు శివ, ఎస్సై మొగుళ్ళ శోభన్ బాబు, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## లబ్ధిదారులను గ్రామసభల ద్వారా ఎంపిక చేయాలి

**భూదాన్ పోచంపల్లి, మే 27 (ప్రజాజ్యోతి):** ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిదారులను గ్రామసభల ద్వారా ఎంపిక చేయాలని సిపిఎం మండల కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి అన్నారు. మంగళవారం రోజున సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మండలంలోని కనుముక్కల గ్రామపంచాయతీ కార్యదర్శి నరసింహకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్




ప్రభుత్వం అధికారంలోకి రాకముందు అనేక వాగ్దానాలు చేసి నేడు వాగ్దానాలను అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి సభ్యులు మంచాల మధు మండల కమిటీ సభ్యులు నెలకంటీ జంగయ్య పురుషోత్తం రెడ్డి జంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నిజామాబాద్ వెల్‌నెస్ సెంటర్‌లో మందుల తీవ్ర కొరత

– నెల రోజులుగా బీపీ మాత్రలు లేవు: రోగులు ఆవేదన




**నిజామాబాద్ ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులు, పెన్షనర్లు, జర్నలిస్టుల ఆరోగ్య సంరక్షణ కోసం ఏర్పాటు చేసిన నిజామాబాద్ వెల్‌నెస్ సెంటర్ ప్రస్తుతం మందుల కొరతతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటోంది. పాత మున్సిపల్ కార్యాలయం వెనుక ఉన్న ఈ కేంద్రంలో గత నెల రోజులుగా సాధారణ రక్తపోటు (బీపీ) మాత్రలు సహా అనేక ముఖ్యమైన ఔషధాలు అందుబాటులో లేవు. జిల్లాలోని వివిధ మండలాల నుంచి పదవీవిరమణ చేసిన ఉద్యోగులు, ప్రభుత్వ ఉద్యోగులు, జర్నలిస్టులు ఈ కేంద్రానికి వచ్చి వైద్య పరీక్షలు చేయించుకుంటున్నారు. అయితే, డాక్టర్లు నాలుగుబి ఐదు రకాల మందులు రాస్తున్నప్పటికీ, ఫార్మసీలో మిగతా మందులు లేవని చెప్పి కేవలం ఒకటి లేదా రెండే మందులు అందిస్తున్నారు. "ఒకట్రెండు మాత్రల కోసం ఇన్ని కిలోమీటర్లు ప్రయాణించి రావాలనా ? అని ఓ వృద్ధురాలు వాపోయారు. పింఛన్‌పై జీవించే ఆమెకు ఈ విధమైన అసౌకర్యం వల్ల ఆవేదన వ్యక్తం చేశారు.వెల్‌నెస్ సెంటర్ వైద్యుల మాటల్లో కూడా నిరాశే కనిపిస్తుంది. "మేము మందులు ఆర్డర్ చేశాం, కానీ ఇప్పటివరకు సరఫరా కాలేదు" అంటూ వారు విచారం వ్యక్తం చేస్తున్నారు.ప్రతి రోజు వందల మంది ఈ సెంటర్ ద్వారా ఈ ఆరోగ్య సేవలు పొందుతున్నారు. చాలా మంచి సేవలు అందించే సెంటర్ గా మంచి పేరుంది అయితే ఇప్పుడు " బీపీ మాత్రలు లేని పరిస్థితి చాలా దుర్భరంగా ఉంది" అని ఓ ప్రభుత్వ ఉద్యోగి ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి మందుల సరఫరా పునరుద్ధరించాలని, అవసరమైన చర్యలు తీసుకోవాలని రోగులు డిమాండ్ చేస్తున్నారు

# నందిపేటలో మహిళ దారుణ హత్య



నందిపేట మండలంలోని ఐలాపూర్ రోడ్డుపై గుర్తు తెలియని వ్యక్తులు ఓ మహిళను హత్య చేశారు. బండరాళ్ల సమీపంలో మృతదేహం లభ్యమవడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. హత్య జరిగిన తీరును పోలీసులు ప్రాథమికంగా పరిశీలించగా, ఉరి వేసినట్లు చంపినట్లు ఆనవాళ్లు గుర్తించారు. నందిపేట్ ఎస్ ఐ చిరంజీవి తెలిపిన వివరాల ప్రకారం హత్యకు గురైన సాదా సుమలత (42), షాపూర్ గ్రామానికి చెందిన ఆమె కూలీగా జీవనం సాగిస్తున్నారు. మే 26న సిహెచ్ కొండూరు గ్రామంలో బంధువుల ఇంటికి ఫంక్షన్‌కు హాజరై, తిరిగి ప్రయాణం లో నందిపేట్ సంతలో కూరగాయల కోసం వెళ్లారు. అయితే రాత్రి ఇంటికి తిరిగి రాకపోవడంతో ఆమె కుమారుడు సాదా సంజయ్, బంధువులతో కలిసి వెతకగా, ఐలాపూర్ వెళ్ళే రోడ్డుపై రైతు ఫారం సమీపంలోని బండరాళ్ల వద్ద ఆమె మృతదేహాన్ని గుర్తించారు. సంజయ్ ఫిర్యాదు మేరకు నందిపేట్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఘటనా స్థలాన్ని పరిశీలించిన పోలీసులు నిందితుల కోసం క్లూస్ టీమ్‌తో గాలింపు చర్యలు చేపట్టనున్నట్లు సమాచారం.

# కాలబైరవ స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే హరీష్ రావు



**రామారెడ్డి మే 27 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండలం ఇసనపల్లి, రామారెడ్డి మండల కేంద్రంలో కొలువై ఉన్న శ్రీ కాలభైరవ స్వామి ఆలయాన్ని భారీ నీటి పారుదల శాఖ మాజీ మంత్రి, తాజా ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు మంగళవారం ఉదయం సమయంలో స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ ప్రాంగణంలో ఆలయ పూజారి శ్రీనివాస్ శర్మ సమక్షంలో పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అదేవిధంగా ఆలయం విశిష్టత గురించి ఈవో ప్రభు గుప్తా వివరించారు. దైవదర్శనానికి రావడం మొదటిసారి అని అన్నారు. అధికారికంగా కాకుండా రావడం జరిగిందని..? కార్యకర్తలకు ఇలాంటి సమాచారం లేకుండానే దైవదర్శనం ఘనంగా దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో బుర్ల ప్రభు గుప్తా, జూనియర్ అసిస్టెంట్ లక్ష్మణ్, ఆలయ పూజారి శ్రీనివాస్ శర్మ , ఆఫీస్ సబార్డినేటర్ నాగరాజు, భరత్, బిఆర్ఎస్ నాయకులు ఉమ్మడి మండల మాజీ జడ్పిటిసి పడిగల రాజేశ్వరరావు, రామారెడ్డి మండల మాజీ ఎంపీపీ దశరథ్ రెడ్డి, సత్యం రావు, తదితరు నాయకులు పాల్గొన్నారు.

# ప్రాణాలు తీసి ఫ్యాక్టరీ నిర్మాణం చేపట్టాలి



**కామారెడ్డి టౌన్ ప్రజా జ్యోతి న్యూస్ మే 27:** కామారెడ్డి సదాశివనగర్ మండలం తమ ప్రాణాలను హరించే ఫ్యాక్టరీ నిర్మించడం కాదని, తమను చంపి ఫ్యాక్టరీ నిర్మించాలని సదాశివనగర్ మండలం జనగామ రైతులు డిమాండ్ చేశారు. ఫ్యాక్టరీ వద్ద రైతులు ఆందోళన చేపట్టారు. ఫ్యాక్టరీ నిర్మాణాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. రెండేళ్ల క్రితం జూట్ పరిశ్రమ పేరిట ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ నిర్మిస్తున్నామని గత ప్రభుత్వం ఫ్యాక్టరీ నిర్మాణానికి పూనుకుంటే నాడు ప్రతిపక్ష నాయకునిగా ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు రైతులకు మద్దతుగా భూములు కోల్పోకుండ హైకోర్టు నుంచి స్టే తెచ్చారన్నారు. ప్రస్తుతం అదే ఎమ్మెల్యే ఫ్యాక్టరీ నిర్మాణానికి ప్రారంభోత్సవం చేసారని విమర్శించారు. జూట్ పరిశ్రమ, పప్పు ధాన్యాలు, రైస్ మిల్లులు అని చెప్పి ప్రస్తుతం ఇథనాల్ ఫ్యాక్టరీ నిర్మిస్తున్నారని ఆరోపించారు. ఇథనాల్ ఫ్యాక్టరీ నిర్మాణం వల్ల ఆ కెమికల్ మొత్తం తమ గ్రామాన్ని చుట్టుముడుతుందని, ఫలితంగా భూములు కోల్పోతామని, నీరు కలుషితం అవుతుందని, ఊరంతా కొట్టుకుపోయే పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామానికి అరకిలోమీటర్ దూరంలోనే ఫ్యాక్టరీ నిర్మాణం జరుగుతుందన్నారు. వెంటనే ఇథనాల్ ఫ్యాక్టరీ నిర్మాణాన్ని ఆపేయాలని, లేకపోతే తమ ప్రాణాలు తీసి ఫ్యాక్టరీ నిర్మాణం చేపట్టాలని వేడుకున్నారు. ఇకనైనా ఎమ్మెల్యే స్పందించాలని, గ్రామాన్ని కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో సుమారు 40 మంది గ్రామ రైతులు పాల్గొన్నారు.

## పాఠశాలల ప్రారంభానికి ముందే యూనిఫాంలు సిద్ధంగా ఉంచాలి

– జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్





**కామారెడ్డి ప్రతినిధి, మే 27 (ప్రజా జ్యోతి)** దోమకొండ మండల కేంద్రంలో నిర్వహిస్తున్న యూనిఫాం కుట్టు కేంద్రాన్నీ కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే విద్యార్థులకు పంపిణీ చేసే యూనిఫాం లను సిద్ధం చేయాలని అన్నారు. జిల్లాలో 72,081 యూనిఫాం లకు గాను, 34428 మంది మగపిల్లలు, 37653 మంది ఆడపిల్లలకు యూనిఫాం పంపిణీ చేయవలసి ఉందని తెలిపారు. ఇప్పటి వరకు సిద్ధం చేసిన వివరాలు, విద్యార్థుల కొలతలు, కుట్టు విధానం, కటింగ్ విధానాన్ని కలెక్టర్ పరిశీలించారు.జిల్లాలో 183 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మహిళా సంఘాల ద్వారా ఏర్పాటు చేయడం జరిగిందని, ఇప్పటి వరకు 3.20 కోట్ల రూపాయలు బెనిఫిట్ పొందడం జరిగిందని తెలిపారు. అనంతరం ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో నిర్మిస్తున్న ఇందిరమ్మ మోడల్ ఇంటి నిర్మాణాన్ని కలెక్టర్ పరిశీలించారు. నిర్మాణం.పనులు త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలోని బోర్వెల్ రేచర్జీ స్ట్రక్చర్స్ ను కలెక్టర్ పరిశీలించారు.మండలంలో కేటాయించిన రేచర్జీ స్ట్రక్చర్స్ లను త్వరగా నిర్మించాలని, రైతులను ప్రోత్సహించాలని తెలిపారు.అనంతరం ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను కలెక్టర్ పరిశీలించారు. మహిళా సంఘాల సభ్యులు వ్యాపార రంగంలో రాణించి ఆర్థికంగా ఎదగాలని తెలిపారు.ఈ కార్యక్రమాల్లో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, మండల ప్రత్యేక అధికారిణి, జిల్లా ఉద్యాన అధికారిణి జ్యోతి, డిపిఎం రమేష్,తహసీల్దార్, ఎంపీడీఓ, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## రెండు లక్షల జీవన బీమా చెక్కు అందజేత




**ఆర్మూర్,మే 27ఆర్ సి (ప్రజాజ్యోతి)** ప్రధానమంత్రి జీవన బీమా యోజన ఖాతాదారుడైన మెట్టు రాజు అనారోగ్యం కారణంగా మరణించడం జరిగింది మెట్టు రాజు,స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రాజారాం నగర్ బ్రాంచ్,నందు పీఎంజేజేవైబివై బీమా చేసుకోవడం జరిగింది బీమా సొమ్మును నామిని అయినా ఆయన భార్యకు మెట్టు మానస,కు 2 లక్షల రూపాయలు ఇన్సూరెన్స్ డబ్బులు అందజేయడం జరిగిందిఇట్టి కార్యక్రమంలో బ్యాంక్ మేనేజర్ సంతోష్ కుమార్, స్టాప్ రాజేందర్,కిరణ్,అనూష,శృతి,సజూన్, సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

### రైతులకు అవసరమైన ఎరువులు,
## విత్తనాలను అందుబాటులో ఉంచాలి

– ధర్పల్లి తహసిల్దార్ శాంత



**ధర్పల్లి, మే 27(ప్రజా జ్యోతి)** మండల పరిధిలోనీ హొన్నాజీ పేట్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ను మంగళవారం స్థానిక తహసిల్దార్ శాంత తనిఖీ చేశారు.ఎరువులు స్టాక్ రిజిస్టర్ ను పరిశీలించారు. సొసైటీ పరిధిలో ఉన్న రైతులకు ఏ మేరకు ఎరువులు అవసరమని సొసైటీ సిబ్బందిని ప్రశ్నించారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న స్టాక్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఎరువుల కొరత లేకుండా, సక్రమంగా ఎరువులను సరపర చేయాలని ఆదేశించారు.ఎరువుల పంపిణీలో ఎలాంటి అవకతవకలు జరగకుండా జాగ్రత్త వహించాలని చెప్పారు.రైతుల అవసరాల మేరకు ఎరువులు విత్తనాలు సకాలంలో అందుబాటులో ఉంచేలా చర్యలు చేపట్టాలని సూచించారు

# జీలుగా విత్తనాల పంపిణీ

– మండల వ్యవసాయ అధికారి భాను శ్రీ



**రామారెడ్డి, మే 27 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండలంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పరిధిలోని రామారెడ్డి మండల కేంద్రంలో రైతులకు సబ్సిడీ 50% పచ్చి రొట్టె విత్తనాలు 200 బస్తాలు జీలుగు ఉదయం తొమ్మిది గంటల సమయంలో పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఒక బస్తా 30 కేజీ లు 2137.5/-ప్రస్తుతం అందుబాటులో ఉన్న బ్యాగ్ లు 200 జీలుగ విత్తనాలు పొందడానికి రైతులు వ్యవసాయ పాస్ బుక్ జిరాక్స్, ఆధార్ కార్డ్ జిరాక్స్,తో వచ్చి వ్యవసాయ విస్తరణ అధికారీ తో పర్మిట్ రాయించూ కుని పిఎసిఎస్ సిబ్బందికి డబ్బులు చెల్లించి విత్తనాలు పొందాలని తెలిపారు.

# ఆర్మూర్ సబ్ రిజిస్ట్రార్
## కార్యాలయంలో డిజిటల్ సిగ్నేచర్ పద్ధతి ప్రారంభం



**(నిజామాబాద్ ప్రతినిధి)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పారదర్శక పరిపాలన లక్ష్యంగా డిజిటల్ వ్యవస్థలపై దృష్టి సారిస్తోంది. ఈ క్రమంలో ఆర్మూర్ సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో డిజిటల్ సిగ్నేచర్ విధానాన్ని ప్రయోగాత్మకంగా ప్రారంభించింది. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా అమలవుతోన్న స్లాట్ బుకింగ్ విధానంలో ఆర్మూర్ కార్యాలయం ముఖ్యమైన స్థానాన్ని సంపాదించుకుంది. ప్రస్తుతం ఆర్మూర్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తిగా డిజిటలైజేషన్ దిశగా సాగుతోంది. పాతకాలపు సంతకం స్థానంలో ఆధునిక సాంకేతికతకు ప్రాధాన్యం ఇస్తూ, ప్రజలకు వేచి ఉండే అవసరం లేకుండా రిజిస్ట్రేషన్ ప్రక్రియ వేగంగా, పారదర్శకంగా పూర్తవుతోంది. దాంతో ప్రజలకు సులభతరం కాగా, అధికారులు కూడా క్రమబద్ధంగా సేవలు అందిస్తున్నారని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. సబ్ రిజిస్టర్ మహేందర్ రెడి తెలిపిన వివరాల ప్రకారం, రోజుకు సగటున 40 నుంచి 45 డాక్యుమెంట్లు ఎలాంటి అంతరాయం లేకుండా రిజిస్ట్రేషన్ లు అవుతున్నాయి. తాజాగా డిజిటల్ సిగ్నేచర్ పద్ధతి ప్రారంభించడంతో రిజిస్ట్రేషన్ ప్రక్రియ మరింత వేగవంతమైంది. ఆన్‌లైన్ ద్వారా అందిన డాక్యుమెంట్లపై డిజిటల్ సంతకంతోనే ధృవీకరణ జరగడంతో పని సమయం తగ్గింది. ఈ విధానం ఉద్యోగుల పనిభారం తగ్గించడమే కాకుండా, నాణ్యతలోనూ మెరుగుదల తీసుకొచ్చిందని అధికారులు తెలిపారు. విక్రయదారుని , కొనుగోలు దారుని సంతకాన్ని ఫోర్జరీ చేసే భయం ఉండదు అని ఈ కొత్త విధానంపై ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. రిజిస్ట్రేషన్ పనులు వేగంగా పూర్తవడంతో వారు సాంకేతికతకు కృతజ్ఞతలు తెలుపుతున్నారు. ఇదే విధంగా ఇతర కార్యాలయాల్లోనూ ఈ విధానాన్ని త్వరలో విస్తరించాలని కోరుతున్నారు.


# నందిపేటలో చాచా నెహ్రూ వర్ధంతి



**(నందిపేట ప్రతినిధి)** నందిపేట మండల కేంద్రంలో భారత తొలి ప్రధాని పండిత్ జవహర్ లాల్ నెహ్రూ వర్ధంతిని కాంగ్రెస్ పార్టీ ఘనంగా నిర్వహించింది. ఈ కార్యక్రమాన్ని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మంద మహిపాల్ ఆధ్వర్యంలో నిర్వహించగా, ఆయన నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, నెహ్రూ స్వాతంత్ర్య సమరయోధులు మాత్రమే కాకుండా, స్వతంత్ర భారత నిర్మాణానికి తన జీవితాన్ని అంకితం చేసిన మహానాయకుడని కొనియాడారు. నెహ్రూ బాలలపై అపారమైన ప్రేమ చూపించిన వ్యక్తి కనుక దేశవ్యాప్తంగా ప్రజలు ఆయనను "చాచా నెహ్రూ"గా ప్రేమగా పిలుస్తారని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను సాధించడమే నిజమైన నివాళి అవుతుందని, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అదే దిశగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నేతలు, యువ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పర్మిషన్‌లేని నారాయణ విద్య సంస్థను మూసివేయాలి







**కామారెడ్డి టౌన్ ప్రజా జ్యోతి న్యూస్ మే 27:** కామారెడ్డిలో నారాయణ విద్యా సంస్థకు పర్మిషన్ లేకుండా అడ్మిషన్లు తీసుకుంటున్నారని ఏబీవీపీ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో కరపత్రాలకు చించివేసి నిప్పు పెట్టడం జరిగింది . ఈ సందర్భంగా ఏబీవీపీ విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ కామారెడ్డి జిల్లా కేంద్రంలోని నారాయణ విద్యా సంస్థకు ఎలాంటి పర్మిషన్ లేకుండా విద్యార్థుల యొక్క అడ్మిషన్లు తీసుకోవడం జరుగుతుందని ఇప్పటివరకు 140 మంది విద్యార్థులను అడ్మిషన్ తీసుకోవడం జరిగిందని, ఉపాధ్యాయుల యొక్క సెలక్షన్ కూడా జరుగుతున్నాయని, పర్మిషన్ లేకుండానే నారాయణ సంస్థ యొక్క టెస్ట్ బుక్స్ ఉన్నాయని, తరగతుల యొక్క ఫీజులు కూడా చూపించడం జరుగుతుందని , నారాయణ విద్యాసంస్థకు అధికారులను అడుగుతే ఎలాంటి పర్మిషన్ ఇవ్వడం లేదని చెప్పడం జరిగిందని, పర్మిషన్ ఇవ్వకుండా ఇంత పెద్ద మొత్తంలో అడ్మిషన్లు జరుగుతున్నాయని, వెంటనే అధికారులు నారాయణ విద్య సంస్థను మూసివేయాలని , విద్యార్థులు తల్లిదండ్రులు కూడా నారాయణ విద్యా సంస్థకు ఇప్పటివరకు ఎలాంటి పర్మిషన్ రాలేదని, తల్లిదండ్రులు విద్యార్థులను నారాయణ సంస్థలో చేర్పించే ముందు ఆలోచించాలని, నారాయణ విద్య సంస్థకు ఎలాంటి పర్మిషన్ లేదని, దయచేసి విద్యార్థి తల్లిదండ్రులు అర్థం చేసుకోవాలని కోరారు. పాఠశాల ప్రిన్సిపాల్ ను వివరణ కోరగా పర్మిషన్ తప్పకుండా వస్తుందని , అని చెప్పుకొస్తున్నాడని, దీనిపైన మండల విద్యాశాఖ అధికారి ఎల్లయ్య వివరణ కోరగా నారాయణ విద్యాసంస్థకు ఇప్పటివరకు ఎలాంటి పర్మిషన్ ఇవ్వడంలేదని, పర్మిషన్ లేని నారాయణ విద్య సంస్థలో విద్యార్థులను చేర్పించవద్దని తల్లిదండ్రులు ఆలోచించుకోవాలని కోరారు.

# చివరి గింజ వరకు వరి పంటను కొనుగోళ్లు చేయాలి

– జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్





**కామారెడ్డి ప్రతినిధి, మే 27 (ప్రజా జ్యోతి)** బీబీపేట్ మండలం లోని మంగళవారం తుల్జాపూర్ గ్రామంలోని వరి కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు. వరి కోతలు పూర్తవడంతో కొనుగోళ్లు ఈ సారి 15 రోజులకు ముందుగానే పూర్తి అయ్యాయని కేంద్రం ఇంచార్జీ తెలిపారు. బీబీపేట్ మండలంలో ఏర్పాటుచేసిన కేంద్రాలలో యాదారం కొనుగోలు మరో వారం రోజులు తెరిచి ఉంటుందని, మిగతా కేంద్రాల్లో కొనుగోళ్లు పూర్తి అయ్యాయని తెలిపారు. రైతుల పండించిన చివరి గింజ వరకు కొనుగోలు చేయాలని అధికారులను ఆదేశించారు.రైతులకు నాణ్యత గల విత్తనాలు, ఎరువులు అమ్మాలని కలెక్టర్ తెలిపారు. బీబీ పేట్ మండల కేంద్రంలోని లక్ష్మి నరసింహ ట్రేడ్స్ ఫెర్టిలిసర్స్, పెస్టిసైడ్స్, విత్తనాల దుకాణాన్ని కలెక్టర్ సందర్శించారు. ప్రభుత్వం అనుమతించిన విత్తనాలు, ఎరువులను మాత్రమే రైతులకు అమ్మాలని తెలిపారు. దుకాణంలో రికార్డులు, ఈ పాస్ మిషన్ లను కలెక్టర్ పరిశీలించారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను త్వరగా నిర్మించుకోవాలని కలెక్టర్ తెలిపారు. బీబీపేట్ గ్రామంలోని దుబ్బల స్వరూప ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ముగ్గు పోసి కొబ్బరికాయ కొట్టి, మంజూరు పత్రాన్ని కలెక్టర్ అందజేశారు. అనంతరం ఎంపీడీఓ కార్యాలయంలో నిర్మించిన మోడల్ ఇందిరమ్మ ఇంటిని కలెక్టర్ పరిశీలించారు. పనులు పూర్తిగా త్వరగా చేయాలని తెలిపారు. రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని, ఆసుపత్రి పరిసరాలు శుభ్రంగా ఉంచాలని కలెక్టర్ మెడికల్ ఆఫీసర్ ను ఆదేశించారు. ఆసుపత్రిలోని సిబ్బంది హాజరు పట్టికను పరిశీలించారు.పలువురు సిబ్బంది హాజరురెజిస్టర్లో సంతకాలు చేయలేదని, విధుల్లో లేని వారి వివరాలు అడిగి తెలుసుకున్నారు. సూపర్ వైజర్ అనధికార సెలవులో ఉండడం వలన అతనిని సస్పెండ్ చేయాలనీ జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి ఆదేశించారు. అదనపు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి, ప్రోగ్రామ్ ఆఫీసర్స్ విధుల్లో లేరని వారికి నోటీస్ లు జారీచేయాలని తెలిపారు. అనంతరం ఆసుపత్రిలోని వాక్సిన్ రూమ్, ఐపి రూమ్, ఐపి వార్డ్ లను, ఆసుపత్రి వెనుక గల ఖాళీ స్థలాన్ని పరిశీలించారు. ఖాళీ స్థలంలోని చెత్తను తొలగించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని మెడికల్ ఆఫీసర్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా సహకార అధికారి రామ్ మోహన్, జిల్లా వ్యవసాయ అధికారి తిరుమల ప్రసాద్, గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయపాల్ రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి చంద్ర శేఖర్, మెడికల్ ఆఫీసర్ భాను ప్రియ, తహసీల్దార్ సత్యనారాయణ, ఎంపీడీఓ పూర్ణ చందర్, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కొరకే మండల కమిటీలు

**- క్యాంప్ కార్యాలయంలో నెహ్రూ వర్ధంతి వేడుకలు**
**- పూలమాల వేసి నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మైనంపల్లి హన్మంతరావు**

మెదక్ (ప్రజాజ్యోతి)
కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కొరకే మండలాల కమిటీలను ఏర్పాటు చేయడం జరుగుతుంది కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మైనంపల్లి హన్మంతరావు



అన్నారు. మంగళవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నెహ్రూ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఫిషరిస్ చైర్మెన్, కమిటీ అబ్జర్వర్ మెట్టు సాయికుమార్, జాతీయ కార్యదర్శి ఊట్ల వరప్రసాద్ ల సమక్షంలో వివిధ మండలాలకు సంబంధించిన కమిటీ నాయకుల పేర్ల జాబితాను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, వివిధ మండలాల నాయకులు బొజ్జ పవన్, సుప్రభాత్ రావ్, బ్లాక్ కాంగ్రెస్ మెదక్ అధ్యక్షులు హఫీజ్ మోల్సాబ్, రమేశ్ రెడ్డి, తాజా మున్సిపల్ చైర్మెన్ తొడుపునూరి చంద్రపాల్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ మేడి మధుసూదన్ రావు, తాజా మాజీ కౌన్సిలర్ లు దుర్గప్రసాద్, లింగం, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, పాపన్నపేట మండల పార్టీ అధ్యక్షులు గోవింద్, శంకర్, హావేలి ఘణపురం మండల అధ్యక్షులు లక్కరు శ్రీనివాస్, అశోక్ రెడ్డి, ఉమర్, మైసన్, మన్సూర్, బానీ, రాగి అశోక్, శివ రామక్రిష్ణ, అమరసేనా రెడ్డి, హరిత, స్వరూప, ఆరీఫ్, నాగరాజు లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజారోగ్య రక్షణే లక్ష్యం

**ఎమ్మెల్యే మైనం పల్లి రోహిత్**

మెదక్ (ప్రజాజ్యోతి), 27 మే:
మెదక్, రామయంపేట్ మున్సిపాలిటీల అభివృద్ధి, ప్రజారోగ్య రక్షణ శానిటేషన్ లో భాగంగా పటిష్ట కార్యచరణ ప్రణాళిక ద్వారా చర్యలు చేపడుతున్నట్లు



మెదక్ నియోజకవర్గ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు తెలిపారు. ఈ సందర్భంగా మెదక్ నియోజకవర్గ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేస్తూ మెదక్ ,రామయంపేట్ మున్సిపాలిటీల పటిష్ట పర్యవేక్షణకు మెదక్ ఆర్డీవో రమాదేవి కు ప్రత్యేక బాధ్యతలు అప్పగించడం జరిగిందని తెలిపారు. మెదక్ నియోజకవర్గంలో వర్షాకాలం దృష్టిలో పెట్టుకొని శానిటేషన్ పై స్పెషల్ డ్రైవ్ చేపట్టామని చెప్పారు. ప్రజలకు కీటక జనిత వ్యాధులు, మలేరియా, డెంగ్యూ విష జ్వరాలు ప్రజలకు సోకకుండా ఉండేందుకు మెదక్, రామాయంపేట మున్సిపాలిటీలు శానిటేషన్ లో భాగంగా పటిష్ట కార్యాచరణ ప్రణాళికలు ద్వారా ముందుకు పోతున్నామన్నారు.

# టీడీపీ కి పూర్వ వైభవం తీసుకొస్తాం

**మహానాడు లో ఆర్గనైజింగ్ సెక్రటరీ మల్లేష్ గౌడ్**

మెదక్ (ప్రజాజ్యోతి ) మే 27 :
మెదక్ జిల్లా లో టీడీపీ కి పూర్వ వైభవం తీసుకొస్తామని మెదక్ పార్లమెంట్ ఆర్గనైసింగ్ సెక్రటరీ ఎండబెట్ల మల్లేశం గౌడ్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం



కడపలో జరుగుతున్న మహానాడులో టీడీపీ నాయకులు మెదక్ పార్లమెంట్ ఆర్గనైసింగ్ సెక్రటరీ ఎండబెట్ల మల్లేశం గౌడ్, సిద్దిపేట నియోజక వర్గం ఇంచార్జి పాశికంటి సత్యనారాయణ, గజ్వేల్ ఇంచార్జ్ రమేష్ గుప్తా, మరియు టీడీపీ నాయకులు పాల్గొన్నారు. అయన మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో చంద్రబాబు నాయకత్వంలో తెలంగాణాలో టీడీపీ పూర్వవైభవం తీసుకురావడానికి మావంతు కృషి చేస్తామన్నారు. మరియు ఎన్టీఆర్ 102 వ జయంతి ఉత్సవాలకు పెద్ద ఎత్తున కార్యకర్తలు శ్రేణులు అభిమానులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ ఎక్స్ ప్రెస్....బస్సు రద్దు

నంగునూరు( ప్రజా జ్యోతి)

సికింద్రాబాద్ నుంచి నంగునూరు మండల కేంద్రం ద్వారా ఖాతా -ధూల్మిట్ట - లింగాపూర్ కు నడిచే ఎక్స్ ప్రెస్ బస్సు రద్దు చేశారని ఆయా గ్రామాల ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ బస్సు అని ఈ మండలాల ప్రజలకు పేరు ప్రఖ్యాతులు సంపాదించుకుంది. ఈ ఎక్స్ ప్రెస్ బస్సు రద్దు కావడంతో సిద్ధిపేట వరకు వెళ్లి మరో బస్సు ఎక్కాల్సిన పరిస్థితి ఏర్పడింది. నిత్యం ఈ బస్సు ద్వారా దూర ప్రాంతాలకు వెళ్లే అవకాశం ఉ ంటుందని పేర్కొన్నారు. నంగునూరు మండల కేంద్రం గుండాగట్ల మల్యాల, కొండం రాజు పల్లి, ఖాతా, జాల పల్లి, ధూల్మిట్ట ,లింగాపూర్ నైట్ అవుట్ బస్సు తీసేసి ఆర్డినరీ బస్సు నడిపిస్తున్నారు. రెండు మండలాల పరిధిలో ఉన్న గ్రామాల నుంచి సికింద్రాబాద్ కు చాలా మంది ప్రయాణికులు ఉంటారు. రెగ్యులర్ గా నడుస్తున్న బస్సును తీసేసి ఆర్టీడినరీ నైట్ అవుట్ బస్సును కండక్టర్ లేకుండా బడి బస్సు ను నడిపిస్తున్నారని ప్రయాణికులు తెలియజేశారు. గతంలో ఎక్కువగా నడిచే బస్సులను సిద్దిపేట ఆర్టీసీ అధికారులేరద్దుచేశారనిప్రయాణికులువాపోతున్నారు. ఈ రూట్ లో నడిచే బస్సులను వేరే రూట్ లోకి మళ్ళించారని ఆర్టీసీ అధికారులే చెబుతున్నారు. ఏ రూట్ లో రాని పైసలు ఈ రూట్ లోకి వస్తే ఎక్కువగా ఆదాయం వస్తుంది. ఇప్పటికైనా రద్దు చేసిన ఎక్స్ ప్రెస్ బస్సు పునరుద్ధరణ చేయాలని ఆయా గ్రామాల ప్రయాణికులు విజ్ఞప్తి చేశారు

# చేర్యాల మండల బిజెపి నాయకులకు వికలాంగుల వినతి

చేర్యాల,మే28(ప్రజాజ్యోతి):
చేర్యాల,కొమురవెల్లి,మద్దూరు,దూల్మిట్ట మండలాల వికలాంగులు మంగళవారం చేర్యాలలో వికలాంగుల కమ్యూనిటీ భవనం ఏర్పాటు కొరకు పూర్తి మద్దతు తెలపాలని చేర్యాల మండల బిజెపి పార్టీ నాయకులకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వికలాంగులు మాట్లాడుతూ చేర్యాల,కొమురవెల్లి,మద్దూరు, ధూల్మిట్ట మండలాలలోని దాదాపుగా రెండువేల మంది వికలాంగులు ఉన్నారని తెలిపారు. మా సాధక బాధకాల గురించి అలాగే ప్రతి నెల మేము నిర్వహించుకునే సమావేశాల కొరకు అలాగే వికలాంగులను సమాజంలో గుర్తింపు కొరకు,అలాగే మా అభివృద్ధికి అన్ని విధాలుగా నాలుగు మండలాలు కలుపుకొని చేర్యాలలో వికలాంగుల కమ్యూనిటీ భవనం ఎంతో



అవసరం ఉన్నదన్నారు. చేర్యాలలో వికలాంగులకు ప్రభుత్వ స్థలం కేటాయించి భవన నిర్మాణం పూర్తి అయ్యేవరకు బిజెపి పార్టీ పూర్తి మద్దతు తెలిపి,సహాయ సహకారాలు అందించాలని కోరుతున్నామన్నారు. అనంతరం బిజెపి చేర్యాల మండల అధ్యక్షుడు వడ్లకొండ సంజీవులు గౌడ్ సానుకూలంగా స్పందించి వికలాంగుల విషయాలలో ఎల్లవేళలా మద్దతు అలాగే సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల జాయింట్ యాక్షన్ కమిటీ జనగామ నియోజకవర్గ అధ్యక్షుడు జేరిపోతుల నరసింహులు,ఉపాధ్యక్షుడు మోటం గణేష్,ప్రధాన కార్యదర్శి తుమ్మలపల్లి అనిల్,కోశాధికారి పర్వతం మల్లయ్య,సంయుక్త కార్యదర్శి మేకల ఆండాలు,కార్యవర్గ సభ్యులు తాంద్ర సత్తయ్య తుమ్మలపల్లి అనిల్ కుమార్,సింగారపు యాదగిరి పాల్గొన్నారు.

# వరకట్నం వేధింపులు భరించలేక వివాహిత ఆత్మహత్య

**- చాట్లపల్లి లో ఘటన**

జగదేవపూర్: మే 27(ప్రజాజ్యోతి)

వరకట్నం వేధింపులకు వ్యాహిత ఆత్మహత్య చేసుకొని చేసుకున్న సంఘటన మండల బంగారం, పల్సర్ బైక్ కట్నంగా ఇచ్చారు. తర్వాత వారికి ఒక పాప జన్మించింది. గత కొద్ది రోజుల నుంచి మృతురాలి భర్త పుట్టింటి నుంచి అదనంగా కట్నం మృతురాలు రాత్రి 10 గంటలకు తన చాట్లపల్లిలో తన బెడ్ రూమ్ లో చీరతో ఫ్యాన్ కు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది. మృతురాలి తల్లి గొల్లపల్లి





పరిధిలోని చాట్లపల్లి గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది చంద్రమోహన్ కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి. జనగామ జిల్లా వెంకిర్యాల గ్రామానికి చెందిన శిరీష వయస్సు (21)ను జగదేవపూర్ మండల పరిధిలోని చాట్లపల్లి గ్రామానికి చెందిన గడ్డమీది వంశీధర్ కు 2021 సంవత్సరంలో పెళ్లి జరిగింది. పెళ్ళి సమయంలో రూ. 2 లక్షల నగదు, మూడున్నర తులాల తీసుకురమ్మని భార్యను ఇబ్బంది పెట్టారు. గతంలో ఒకసారి రూ. 50 వేలు, మరొకసారి లక్ష రూపాయలు ఇచ్చారు. అయినా వంశీధర్ లో మార్పు రాకుండా బాగా తాగుడుకు అలవాటు పడ్డారు. తన పుట్టింటి నుంచి మరింత అదనంగా కట్నం తీసుకురమ్మని వేధింపులు మొదలుపెట్టాడు. ఇదే క్రమంలో సోమవారం రాత్రి 9 గంటలకు కట్నం కోసం తన భార్యతో గొడవ పడగా భర్త ఇబ్బందులు భరించలేక రేణుక ఫిర్యాదు మేరకు జగదేవపూర్ ఎస్ఐ చంద్రమోహన్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. గజ్వేల్ ఏసిపి నరసింహులు సిఐ మహేందర్ రెడ్డితో కలిసి చాట్లపల్లి గ్రామానికి చేరుకుని నేరస్థలాన్ని సందర్శించి వివరాలు సేకరించారు. అలాగే గజ్వేల్ లోని ప్రభుత్వ ఆసుపత్రినిలో గల మృతదేహాన్ని పరిశీలించారు.

# పైలేట్ గ్రామంలో అభివృద్ధి పరుగులు

- **ప్రభుత్వ పథకాలు అమలు**
- **సంతోషం వ్యక్తం చేస్తున్న ప్రజలు**
- **ఇందిరమ్మ ఇళ్లు వేగంగా, పేదలు ఖుషీ**
- **నిరుపేదలకు ఆత్మీయ భరోసా అందజేత**

జగదేవపూర్: మే 27(ప్రజాజ్యోతి)
ప్రభుత్వ పథకాలు వందశాతం అమలు చేయాలని లక్ష్యంగా ప్రభుత్వం మండలానికి ఒక గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేశారు. జగదేవపూర్ మండలంలో లింగారెడ్డి పల్లి గ్రామాన్ని ఎంపిక చేశారు. రెండు నెలల కింద గ్రామంలో





అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల లిస్టు, రేషన్ కార్డులు, రైతు భరోసా, ఆత్మీయ భరోసా పథకాలను అమలుకు శ్రీకారం చుట్టారు. గ్రామస్తుల సమక్షంలో పథకాల కు అర్హులను గుర్తించారు. గ్రామంలో ఇల్లు లేని ప్రతి ఒకరికి ఇందిరమ్మ ఇళ్లు అందిస్తామని హామీ ఇచ్చారు. మొదటి విడతలో 77 మంది అర్హులను గుర్తించి ఇందిరమ్మ ఇళ్ల నియామక పత్రాలను అందించారు. అలాగే 35 మందికి నూతనంగా రేషన్ కార్డులను అందించారు. రేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ అని చెప్పారు. అలాగే ఆత్మీయ భరోసా కింద గ్రామంలో భూమిలేని ఉపాధి కూలీలను 19 మందిని గుర్తించారు. అలాగే ఊరంతా రైతు భరోసా అందిస్తామని చెప్పి రైతులందరికి ఎకరానికి 12 వేల చొప్పున ఖాతాలో జమ చేశారు. ఎకరాలకు పరిమితం లేకుండా చిన్న సన్నకారు రైతులతో పాటు పెద్ద రైతులకు కూడా అందించారు. వందశాతం ప్రభుత్వ పథకాలు అమలు కావడంతో గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

వేగంగా ఇందిరమ్మ ఇళ్లు...

లింగారెడ్డి పల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయి. 77 మంది లబ్ధిదారులకు ప్రస్తుతం 17 మంది ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు ప్రారంభించారు. కొంతమంది బేస్ మెంట్ స్థాయిలో పనులు ఉండగా మరి కొంత మంది గోడల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. ప్రతిరోజు మండల స్థాయి అధికారులు ఎంపీడీవో రాంరెడ్డి, హౌసింగ్ ఏఈ విశాఖ గ్రామంలో అభివృద్ధి పనులను పర్యవేక్షిస్తున్నారు. ఇండ్ల నిర్మాణ పనులను పర్యవేక్షిస్తూ లబ్ధిదారులకు పలు సలహాలు సూచనలు ఇస్తున్నారు. అలాగే మిగతా లబ్ధిదారులు కూడా ఇండ్ల నిర్మాణ పనులను ప్రారంభించాలని అవగాహన కల్పిస్తున్నారు. ఇప్పటికి గ్రామంలో ఏడుముల కవిత , లీలా ఇద్దరు లబ్ధిదారులకు బేస్మెంట్ బిల్లు లక్ష రూపాయలు ప్రభుత్వం వారి ఖాతాలో జమ చేసింది. మరో రెండు మూడు రోజుల్లో బేస్మెంట్ పూర్తి చేసిన వారందరికీ లక్ష రూపాయల బిల్లు మొదటి విడతగా అందించడం జరుగుతుందని అధికారులు చెప్తున్నారు. ఇందిరమ్మ ఇళ్లు కొనసాగడంతో మేస్త్రీలు కూడా సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఇందిరమ్మ ఇళ్ల వల్ల తమకు ఉపాధి లభిస్తుందని హర్షం వ్యక్తం చేస్తున్నారు.

నిరుపేదలకు ఆత్మీయ భరోసా...

గ్రామంలో గుంట భూమిలేని నిరుపేదలను అధికారులు గుర్తించారు. ఉపాధి పనులు నిర్వహిస్తూ భూమిలేని పేదలను 19 మందిని అధికారులు గుర్తించారు. వారికి నెలకు వేయి రూపాయల చొప్పున ప్రభుత్వం ఆత్మీయ భరోసా పథకం కింద అందిస్తుంది. 19 మందికి మొదటి విడతగా రూ. 6 వేల రూపాయలు తమ ఖాతాలో జమ చేసింది. రెండో విడత త్వరలోనే మళ్లీ అందిస్తామని అధికారులు చెబుతున్నారు. ఆత్మీయ భరోసా అందించడంతో నిరుపేదలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం గుంట భూమి లేని నిరుపేదలకు ఆత్మీయ భరోసా అందించడం హర్షనీయమని తెలిపారు. ప్రభుత్వానికి రుణపడి ఉంటామని ఆత్మీయ భరోసా అందుకున్న మహిళలు తమ ఆనందాన్ని వ్యక్తపరిచారు.

కాంగ్రెస్ తోనే ఇందిరమ్మ రాజ్యం...

హస్తం పేదల నేస్తం అని కాంగ్రెస్ తోనే ఇందిరమ్మ రాజ్యం సాధ్యమని గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుధాకర్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పేర్కొన్నారు. గ్రామంలో జరుగుతున్న ఇందిరమ్మ నిర్మాణ పనులను ఇందిరమ్మ కమిటీ సభ్యులు నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. గ్రామంలో నిర్మాణానికి గుర్తించిన లబ్ధిదారులకు కలిసి ఇండ్ల నిర్మాణ పనులు ప్రారంభించాలని చెప్తున్నారు. గ్రామంలో పెంకుటిల్లు లేని గ్రామంగా తీర్చిదిద్దుకుంటామని ఆ దిశగా ఇందిరమ్మ ఇళ్లు ప్రతి ఒక్కరికి అందించడం జరుగుతుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి పైలెట్ ప్రాజెక్టు కింద తమ గ్రామాన్ని ఎంపిక చేసి వందశాతం ప్రభుత్వ పథకాలు అమలు చేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఎల్లప్పుడు రుణపడి ఉంటామని కాంగ్రెస్ చేస్తున్న అభివృద్ధి పథకాలను ప్రతి ఇంటికి తీసుకెళ్తామని చెప్పారు.

# రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తికి ఎమ్మెల్యే పరామర్శ

చేర్యాల మే27(ప్రజాజ్యోతి):
చేర్యాల పట్టణ కేంద్రంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ చేర్యాల మున్సిపాలిటీ పరిధిలోని 4వ వార్డుకు చెందిన గందె వేణును పరామర్శించారు జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి. ఈ సందర్భంగా బాధితుడి నివాసంలో బాధితుడిని పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని ధైర్యం చెప్పారు.



# నెహ్రూ 61 వ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ నాయకుల నివాళులు

సిద్దిపేట( ప్రజా జ్యోతి )
భారతదేశ తొలి ప్రధానమంత్రి. భారతరత్న జవహర్లాల్ నెహ్రూ దార్శనిక నాయకుడు అని సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పూజల హరికృష్ణ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు అత్తు ఇమామ్ అన్నారు. సిద్దిపేటలో జవహర్లాల్ నెహ్రూ వర్ధంతి



సందర్భంగా పట్టణంలోని నెహ్రూ పార్కు వద్దనున్న ఆయన విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పూజల హరికృష్ణ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు అత్తు ఇమామ్ పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటయోధుడు నెహ్రూ భారతదేశానికి మెరుగైన సేవలు అందించారని అయన దేశానికి అందించిన సేవలు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయని అన్నారు. నెహ్రూ పార్లమెంటరీ ప్రజాస్వామ్యం లౌకికవాదం మరియు సైన్స్ అండ్ టెక్నాలజీని ప్రోత్సహించారు అని అన్నారు. స్వాతంత్రంలో ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న భారతదేశాన్ని కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆర్థికంగా టెక్నాలజీ పరంగా ముందుకు తీసుకువెళ్లిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందని అన్నారు. అలాంటి భారతదేశాన్ని ఆర్థికంగా ముందుకు వెళ్లకుండా మోడీ ప్రభుత్వం అదానీ అంబానీలకు కట్టబెడుతూ దేశ ప్రజలను మోసం చేస్తున్నారు అని ఆరోపించారు. భారతదేశాన్ని మోదీ భ్రష్టు పట్టిస్తున్నాడు అని అన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మోడీ దాచుకుని దోచుకున్న అవినీతి సొమ్ము అంతా కక్కిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బొమ్మల యాదగిరి ముద్దం లక్ష్మి గంప మహేందర్ రావు కలిముద్దీన్ పూజల గోపికృష్ణ తప్పేట శంకర్ రాములు మీసం మహేందర్. ఎల్లం యాదవ గ్యదారి మధు గాయాజుద్దీన్ వహాబ్ అజ్మత్ మంద పాండు రజిని సన మంద వనజ బొగ్గు బాల్ రెడ్డి తదితరులు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎనిమిది లారీలకు 55 క్వింటాళ్ల ధాన్యం తరుగు

నంగునూరు( ప్రజా జ్యోతి )

సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం సిద్దన్నపేట మార్కెట్ యార్డులో నంగునూరు వ్యవసాయ ప్రాథమిక సహకారం సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో ధాన్యం విక్రయించి నెలరోజులు దాటుతున్నప్పటికీ డబ్బులు జమ కాకపోవడంతో పాటు ఎనిమిది లారీల ధాన్యంలో 55 క్వింటాళ్ల ధాన్యాన్ని తరుగు చూపిస్తున్నారని దీనిపై తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ రైతులు మంగళవారం మండల తహసీల్దార్ కు ఫిర్యాదు చేశారు. స్థానిక బీజేపీ నేతల ద్వారా మెదక్ పార్లమెంటు సభ్యుడు మాధవనేని రఘునందన్ రావు దృష్టికి తీసుకువెళ్లారు.



ఈ కొనుగోలు కేంద్రంలో నెల కిందట 13 మంది రైతులు 939 సంచులలో 373.6 క్వింటాళ్ల ధాన్యాన్ని విక్రయించారు. రైతుల అకౌంట్లో డబ్బులు చేయడానికి అవసరమైన ఓటిపి కూడా రైతుల ఫోన్ నెంబర్ కు వచ్చి నెల దాటుతోంది. అయినప్పటికీ రైతుల ఖాతాల్లో డబ్బులు జమ కాలేదు. వెంటనే తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ మంగళవారం మండల తహసీల్దార్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా స్థానిక బీజేపీ నాయకులు మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఎంపీ సమస్య పరిష్కరించాలని ఆదేశం సిద్దన్నపేట మార్కెట్ యార్డులో నంగునూరు పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో జరిగిన వడ్ల తూకం(వెయిట్ లాస్) విషయంలో స్థానిక మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు దృష్టికి రైతులు స్థానిక బీజేపీ నాయకుల ద్వారా తీసుకెళ్లారు. ఫోన్ కాల్ తో స్పందించిన ఎంపీ రఘునందన్ రావు జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారితో పాటు, స్థానిక తహసీల్దార్ తో మాట్లాడి ఎనిమిది లారీల ధాన్యంలో 55 క్వింటాళ్ల వడ్ల తూకం తరుగు సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. ఓటీపీ వచ్చిన రైతులకు మంగళ వారం సాయంత్రం వరకు రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేస్తున్నట్లు తెలిపారు. ఓటీపీ రాని రైతులకు రెండు రోజులో ఓటీపీ పంపి, డబ్బులు జమ చేసేలా కృషి చేస్తానన్నారు. ఫోన్ కాల్ కు స్పందించి సమస్య పరిష్కారానికి కృషిచేసిన ఎంపీ రఘునందన్ రావుకు రైతులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైతులు పరకాల తిరుపతి రెడ్డి, గజ్జెల మధుసూదన్ రెడ్డి, ఉల్లి చిన్న మల్లయ్య, వెంకట్ రామ్ రెడ్డి , పుల్లగూర్ల కనకా రెడ్డి, వస్తాదుల బాబురావు, కత్తుల సత్తిరెడ్డి, గోరబోయిన శ్రీనివాస్, సొప్పరి సారయ్య, బొల్లు రాజు, దేవర మహిపాల్, నాంపల్లి రాజయ్య, గుండబోయిన రవి, మలికి రాజు, గొట్టం రాజు, కొంగరి రాజు, వడ్డేపల్లి శ్రీధర్, తాటి కొండ రాజు, పరశురాములు పాల్గొన్నారు

## శని జయంతి పురస్కరించుకుని ఎంకతల గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ శంకర భారత్ మహరాజ్ ఆశ్రమం శ్రీ శనేశ్వర స్వామి





**మోమిన్ పెట్ మే 27 (ప్రజా జ్యోతి) :** దేవాలయంలో స్వామి వారికి ప్రత్యేక తైలాభిషేకాలు జరిగాయి.శని జయంతి పురస్కరించుకుని ఆలయంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో అన్న దాత విఘ్నేశ్వర్ గౌడ్,కార్య నిర్వాహన అధికారి వి.నరేంద ర, ఆలయ మాజి చైర్మన్ పి మహిపాల్ రెడ్డి, మర్పల్లి మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ పి.శ్రీకాంత్ గౌడ్, వెంకటేశం, చిలపల్లి విష్ణువర్ధన్ రెడ్డి, బొడ్డు పాపి రెడ్డి, మరియు అలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధి కూలీ మృతి

### పనికి వెళ్లి వస్తుండగా కుప్పకూలిన వ్యక్తి యాలాల మండలం తిమ్మాయిపల్లిలో ఘటన



**యాలాల్ మే 27 ప్రజాజ్యోతి :** ఉపాధి పనులకు వెళ్లిన ఓ కూలి కుప్పకూలి కిందపడి మృతి చెందాడు సంఘటన తాండూరు నియోజకవర్గం యాలాల మండలం చోటుచేసుకుంది గ్రామస్తులు తెలిపిన ప్రాథమిక సమాచారం మేరకు మండలంలోని తిమ్మాయపల్లి గ్రామానికి చెందిన అన్నారం హనుమంతు (38) మంగళవారం ఉదయం గ్రామంలో జరిగే ఉపాధి పనులకు వెళ్లాడు పనులు ముగించుకొని తిరిగి వస్తున్నగా అకస్మతగా కింద పడిపోయాడు గమనించిన స్థానికులు తాండూరులో జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు పరిశీలించిన వైద్యులు అప్పటికే హనుమంతు మృతి చెందినట్లు నిర్ణయించారు అయితే హనుమంతు గుండెపోటు రావడంతో మృతి చెందినట్లుగా అనుమానం వ్యక్తం చేస్తున్నారు జరిగిన సంఘటనపై యాలాల్ పోలీసులు ఆశ్రయించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## నిరుద్యోగులు జాబ్ మేలకు తరలి రండి

- ఈనెల 29న జరిగే మెగా జాబ్ మేళానుసద్వినియోగం చేసుకోవాలి
- సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్



**బషీరాబాద్ మే 27 ప్రజా జ్యోతి :** తాండూర్ నియోజకవర్గ నిరుద్యోగ యువతీ యువకులకు గొప్ప సువర్ణ అవకాశంగా తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో తాండూర్ పట్టణంలోని వినాయక కన్వెన్షన్ హాల్‌లో ఈనెల 29న ఉదయం 9 గంటల నుంచి 5 గంటల వరకు జరిగే మెగా జాబ్ మేళాను తాండూర్ నియోజకవర్గం నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగంచేసుకోవాలని సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్ ఒక ప్రకటనలో మాట్లాడుతూ ఈ మెగా జాబ్ మేళాను తెలంగాణ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ ఎంప్లాయిమెంట్ జనరేషన్ అండ్ మార్కెటింగ్ మిషన్ (ఈజీఎంఎం) సహకారంతో 50 కంపెనీలతో దాదాపుగా పది వేల ఉద్యోగాలు కల్పిస్తున్నారని అన్నారు. ఈ మెగా జాబ్ మేళాలో విద్యా అర్హతగా పది,ఇంటర్,డిగ్రీ , పీజీ, బిటెక్ చదువుకున్న నిరుద్యోగులకు మార్కెటింగ్, ఐటీ, బ్యాంకింగ్, నర్సింగ్ తదితర రంగాలలో ఉద్యోగం కల్పిస్తారని తెలియజేశారు. ఈ అవకాశంతో నిరుద్యోగులు ఆయా రంగాలలో ఉద్యోగం పొంది ఆర్థికంగా ఎదగాలని పేర్కొన్నారు. ఈ మంచి అవకాశాన్ని తాండూర్ నియోజకవర్గంలో నాలుగు మండలాల్లో యువత ముందుకు వచ్చి వారికి వచ్చిన అవకాశాన్ని వదులుకోవద్దని సూచించారు. ఇట్టి జాబ్ మేళా నిర్వహించిన తాండూర్ ఎమ్మెల్యే బియ్యాని మనోహర్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు అని సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్ అన్నారు.

## ఆలయానికి హనుమాన్ భక్త బృందం స్వాముల విరాళం



**కూకట్ పల్లి, మే 27 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ లోని శ్రీశ్రీశ్రీ వీరాంజనేయ శివాల యంలో మండల, అర్ధమండల, పాము మండల హనుమాన్ దీక్షలు పాటించిన హనుమాన్ భక్త బృందం స్వాములు ఆలయ అభివృద్ధి కోసం 18,000 రూపాయలను విరాళంగా అందజేశారు. ప్రతి సంవత్సరం ఆలయ ప్రాంగణం లోని కమిటీ హాల్ లో స్వాములు దీక్ష చేసుకునేందుకు అన్ని వసతులను కల్పిస్తూ సహకరిస్తున్న బస్తీ వెల్ఫేర్ అసోసియేషన్, ఆలయ కమిటీ సభ్యులు, ఇతర నేతలకు స్వాములు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం 18 వేల రూపాయల నగదును బస్తీ వెల్ఫేర్ సమక్షంలో ఆలయ కమిటీ అందజేశారు . ఈ సందర్భంగా చంద్రారెడ్డి మాట్లాడుతూ హనుమాన్ దీక్ష చేపట్టే స్వాములు ఆలయ అభివృద్ధి లో భాగస్వామ్యం పంచుకోవడం అభినందించదగ్గ విషయం అన్నారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ పేర్ని ధర్మారావు, బస్తి ప్రధాన కార్యదర్శి భగవంత రెడ్డి, కోశాధికారి నర్సింహులు ముదిరాజ్, సభ్యులు హనుమంత రెడ్డి, శంకర్ రెడ్డి, తాటి కిరణ్ కుమార్, బాల్ రెడిలతో పాటుగా హనుమాన్ భక్త బృందం సభ్యులు పాల్గొన్నారు.

## డ్రైవర్ జితేంద్రకి రావలసిన వేతనం ఇప్పించిన బిఆర్‌టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి



**కూకట్ పల్లి, మే 27 (ప్రజా జ్యోతి) :** మేడ్చల్ నియోజక వర్గంలోని పూడూరులో" బాలాజీ ట్రాన్స్ పోర్ట్"లో జితేంద్ర అనే డ్రైవర్ గత కొన్ని సంవత్సరాలుగా డీసీఎం డ్రైవర్‌గా పని చేయడం పనిచేస్తున్నాడు. కొన్ని అనివార్య కారణాల వల్ల ఓనర్ హర్షవర్ధన్ డ్రైవర్ జితేంద్ర నీ డ్యూటీలో నుంచి తీసివేశాడు. "బాలాజీ ట్రాన్స్ పోర్ట్"లో ఓనర్ హర్షవర్ధన్, జనవరి, ఫిబ్రవరి రెండు నెలల మొత్తం వేతనం 45 వేల రూపాయలు ఇవ్వాల్సి ఉండగా అవి ఇవ్వకుండా డ్రైవర్ జితేంద్రని ఇబ్బంది పెడుతూ రావలసిన మొత్తం వేతనం ఇవ్వకుండా దుర్భాషలాడి అతని బెదిరించి పంపించేవాడు. అతనికి ఏం చేయాలో అర్థం కాక ఎవరైతే మనకు న్యాయం చేస్తారో అని తోటి డ్రైవర్ మిత్రుల ద్వారా తెలుసుకొని బిఆర్‌టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి అతని కార్యాలయం వద్దకు వెళ్లి డ్రైవర్ జితేంద్ర కి జరిగిన అన్యాయం గురించి చెప్పుకున్నాడు. ఆ తర్వాత వెంటనే స్పందించిన రవి హుటాహుటిన బాలాజీ ట్రాన్స్ పోర్ట్ ఓనర్ హర్షవర్ధన్ దగ్గరికి వెళ్లి అతని తో మాట్లాడి జితేంద్ర కి రావలసిన వేతనం గురించి మాట్లాడి రావలసిన జనవరి, ఫిబ్రవరి రెండు నెలల వేతనం మొత్తం 45 వేల రూపాయలు డ్రైవర్ జితేంద్ర కి ఇప్పించాడు. డ్రైవర్ జితేంద్ర, మాట్లాడుతూ నాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ ఎస్వీ నాయకులపై కేసు నమోదు

- కోర్టుకు హాజరైన బిఆర్ఎస్వీ పట్టణ అధ్యక్షుడు సందీప్ రెడ్డి
- మరో ముగ్గురు బిఆర్ఎస్వీ నాయకులు




**తాండూర్ మే 27 ప్రజా జ్యోతి :** గతేడాది ఆగస్టు1 న బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, తాండూరు మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి పిలుపుమేరకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. దీంతో అప్పట్లో తాండూరు పట్టణ పోలీసులు బిఆర్ఎస్వీ తాండూర్ పట్టణ అధ్యక్షుడు పట్లోళ్ళ సందీప్ రెడ్డి, అధికార ప్రతినిధి దత్తత్రేయ, యువ నాయకులు నర్సింహ్, వినోద్ కుమార్ లపై కేసు నమోదు చేశారు. దీంతో మంగళవారం రోజు అట్టి కేసు విషయమై తాండూరు మున్సిఫ్ కోర్టు లో హాజరు అయినట్లు బిఆర్ఎస్వీ పట్టణ అధ్యక్షుడు పట్లోళ్ళ సందీప్ రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కోసం ఎన్నో ఉద్యమాలు చేశామని ఉద్యమకారులకు కూడా ఈ ప్రభుత్వంలో సరైన న్యాయం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల కోసం అమలు చేయనున్న సంక్షేమ పథకాలను అమలు పరచాలని కోరుతూ ఉద్యమాలు చేస్తే మా పైన కేసులు నమోదు చేస్తారా అంటూ ప్రశ్నించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన 100 రోజులలోపే పేద ప్రజల కోసం ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తామని అప్పట్లో హామీ ఇచ్చారని చెప్పారు. ఆరు గ్యారెంటీ సంక్షేమ పథకాలలో మహిళల కు నెలకు రూ 2,500ల రూపాయలు,చదుకున్న మహిళాలకు స్కూటీలు,రూ 500 లకే గ్యాస్ సిలిండర్, ఋణ మాఫీ వంటి పథకాలను అందరికి అమలు చేయాలంటూ ప్రశ్నించినందుకు ఇలాంటి చర్యలకు పాల్పడ్డారని గుర్తు చేశారు. అధికారంలో ఎప్పుడు కాంగ్రెస్సే ఉంటుందనేది కలలు కంటున్నారని గుర్తు చేశారు. ప్రజల తీర్పు ఎప్పుడూ ఎటువైపు ఉంటుందో కూడా తెలియని పరిస్థితులు నేడు ఉన్నాయన్నారు. మళ్లీ రాష్ట్రంలో బిఆర్ఎస్ కే అధికారం కట్టబెట్టడం ఖాయమన్నారు. మాపై అనవసరంగా కేసులు నమోదు చేసి కోర్టుకు రప్పించడం సరైంది కాదని పేర్కొన్నారు. తాండూరు మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి నాయకత్వంలో మరిన్ని ఉద్యమాలు చేయక తప్పదని హెచ్చరించారు.

# అల్లాపూర్ పల్లె దవఖానాలో వైద్య పరీక్షలు

- టీబీ ముక్త్ భారత్ అభియాన్‌పై గ్రామ ప్రజలకు అవగాహన
- ఆరోగ్యానికి హానికరమైన అలవాట్లు మానుకోవాలి
- జినుగూర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు రసీదు



**తాండూర్ మే 27 ప్రజా జ్యోతి :** వికారాబాద్ జిల్లా తాండూరు మండలం అల్లాపూర్ పల్లె దవఖానలో డాక్టర్ కల్పన ఆధ్వర్యంలో టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి జిన్గూర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు రషీద్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా డాక్టర్ రషీద్ మాట్లాడుతూ రక్తపోటు, హెచ్ఐవి, ఓల్డ్ టీబీ, మధుమేహం వంటి వ్యాధులు ప్రబలకుండా ఉండేందుకుగాను ఆల్కహాల్, దూమపానం, వంటి తదితర చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా ప్రజలు టీబీ లక్షణాలున్నట్లు గుర్తించిన వ్యక్తులకు ప్రత్యేకంగా పరీక్షా నిర్వహించి నిర్ధారణ చేయడం జరుగుతుందని చెప్పారు. అట్టి పరీక్షలలో వ్యాధి ఉన్నట్లు వైద్యులు నిర్ధారణ చేసిన అనంతరం రోగులకు 6 నెలల వరకు ఉచితంగ మందులు అందించడంతో పాటు నెలకు రూ 1000 రూపాయలు ఇవ్వటం జరుగుతుందని తెలిపారు. టిబి లక్షణాలు ఉన్న రోగులు ఎవరు కూడా భయపడాల్సిన అవసరం లేదన్నారు. వైద్యుల సూచనల మేరకు సమయానికిమం దులు వాడి తగు జాగ్రత్తలు తీసు కుంటే పూర్తిగా తగ్గిపోతుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో నర్సింగ్ కళాశాల సూపర్వైజర్ నీలమ్మ,



అల్లాపూర్ పల్లె దవాఖాన వైద్యురాలు కల్పనా, ఏఎన్ఎం నర్మద, ఎన్జీవో సూపర్వైజర్ హర్షవర్ధన్ రెడ్డి, ల్యాబ్ టెక్నీషియన్ ఎం సత్యనా రాయణ, ఆశ కార్యకర్తలు అనంతలక్ష్మి, వెంకటమ్మ, నాగమణి, గ్రామ పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సేవా దృక్పథంతో రోగులకు వైద్యం అందించాలి

- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



**వికారాబాద్ ప్రతినిధి, మే 27(ప్రజా జ్యోతి) :** సేవా దృక్పథంతో రోగులకు వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. మంగళవారం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ఆసుపత్రి నిర్వహణ, మౌలిక వసతులు కల్పన తదితర అంశాలపై వైద్య అధికారులు, సిబ్బందితో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆసుపత్రి నిర్వహణ ప్రజలకు సౌకర్యవంతంగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రైవేటు ఆసుపత్రులకు దీటుగా ప్రభుత్వం ఆసుపత్రిలో వైద్య సేవలు అందించాలని కలెక్టర్ తెలిపారు. రోగులకు సౌకర్యవంతంగా ఉండేలా కౌంటర్లను ఏర్పాటు చేయాలన్నారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు ఆహ్లాదంగా ఉండే విధంగా ఆవరణలో మంచి మొక్కలతో సుందరీకరణ చేపట్టాలని కలెక్టర్ సూచించారు. ప్రతి బ్లాక్ లో అందుబాటులో ఉండే వివిధ విభాగాల వైద్యుల వివరాల సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని కలెక్టర్ అధికారుల సూచించారు. చిన్న చిన్న సమస్యలతో రోగులకు అసౌకర్యం కల్పించకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఆసుపత్రిలో కావలసిన సౌకర్యాలపై ప్రతిపాదనలు సిద్ధం చేసి సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, ఏరియా ఆసుపత్రులలో బ్లాక్ ల వారీగా ప్రతి గదికి (సంఖ్య) నంబరింగ్ చేయాలని కలెక్టర్ అధికారులు సూచించారు. ఆస్పత్రుల్లో గోడల పైన పోస్టర్లను ప్రదర్శించకుండా ఆసుపత్రి ఆవరణ శుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారుల సూచించారు. పట్టణ కేంద్రంలోని ఏరియా ఆసుపత్రి ఆవరణలో ఉన్న మార్చురీ (శవాల గది) ని విస్తీర్ణం చేసి మరమ్మత్తు పనులు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని పంచాయతీరాజ్ శాఖ ఇఇ ఉమేష్ ను ఆదేశించారు. ఏరియా ఆసుపత్రికి పూర్తిగా శుభ్రం చేసి వైట్ వాష్ చేయించాలని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా ఏరియా ఆసుపత్రిలోని పరిసరాలను అదేవిధంగా వివిధ విభాగాల గదులను కలెక్టర్ పరిశీలించారు. కలెక్టర్ తో పాటు వైద్య కళాశాల ప్రిన్సిపల్ మల్లిఖార్జున్, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ రామచందర్ రావు, డిసిహెచ్ఎస్ డాక్టర్ ఆనంద్, వైద్య అధికారులు ఉన్నారు.

## మానవతా దృక్పథంతో మజ్జిగ పంపిణీ చేయడం అభినందనీయం

- ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్




**కూకట్ పల్లి, మే 27 (ప్రజా జ్యోతి) :** వేసవిలో బాటసారుల ఉప శమనం కోసం మానవతా దృక్పథంతో మజ్జిగను పంపిణీ చేయడం అభినం దనీయమని ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ అన్నారు. వేసవి కాలం సందర్భంగా కూకట్ పల్లి భాగ్యనగర్ కాలనీలోని కూకట్ పల్లి ఆంధ్రప్రభ విలేకరి దాసరి రాహుల్ ప్రదీప్ వారి కార్యా లయం వద్ద ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమం గత నెల రోజులుగా వారి అమ్మా, నాన్న అయిన దాసరి శ్రీనివాస్ రావు, మైనేని ప్రసన్న జ్ఞాప కార్థం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా మంగళవారం రోజు నిర్వహించిన ఈ కార్య క్రమానికి ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ హాజరై మజ్జిగ, అరటి పండ్లు ను పంపిణీ చేశారు. వారితోపాటు పి ఎల్ ప్రసాద్, పోశెట్టి గౌడ్, కాశీనాథ్ యాదవ్ పాల్గొన్నారు, ఈ కార్యక్రమానికి కాలనీవాసులు, వ్యాపార సముదాయంలో పనిచేసేవారు, ఆటో డ్రైవర్లు, ప్రయాణికులు ప్రతి రోజు 700 నుంచి 900 వందల మంది వరకు మజ్జిగను సేవిస్తున్నారు. ఎండలు తీవ్రత పెరిగిన నేపథ్యంలో ప్రయాణికులు మజ్జిగ సేవించి ఉపశమనం పొందుతున్నారు, "మానవ సేవే మాధవ సేవ" మానవత దుప్రదంతో వేసవి పొడవునా మజ్జిగ పంపిణీ చేస్తున్న రాహుల్ ప్రదీప్ ను వారి స్నేహితులు తెల్ల హరికృష్ణ, బుల్లెట్ రవి, రాకేష్, టెన్ టీవీ హరి, అర్జున్, రవీందర్, మహేష్, మారుతి, అనిల్, శంకరయ్య తదితరులను ఈ సందర్భంగా పలువురు వారిని అభినందించారు.

## శరవేగంగా అభివృద్ధి చెందుతున్న కొంపల్లి మున్సిపాలిటీని ప్రణాళిక బద్ధంగా మరింత అభివృద్ధి పరచాలి

**సమీక్షా సమావేశంలో అధికారులకు ఆదేశించిన బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**



**కుత్బుల్లాపూర్ మే 27(ప్రజా జ్యోతి) :** కొంపల్లి మున్సిపాలిటీ కార్యాలయంలో కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులు, ప్రజా సమస్యలపై బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ సమీక్ష సమావేశం నిర్వహించారు. కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ట్రాఫిక్ సమస్య, నత్తనడకన కొనసాగుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులు, అభివృద్ధి పనులు, శానిటేషన్ సమస్యలతో పాటు పలు సమస్యలపై అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ.... గత పదేళ్ల కాలంలో గ్రేటర్ హైదరాబాద్ నగరానికి దీటుగా శివారు మున్సిపాలిటీలైనా కొంపల్లి, దుండిగల్, నిజాం పేట్ కార్పొరేషన్ ప్రాంతాలు గణనీ యంగా అభివృద్ధి చెందా యని, శరవేగంగా అభివృద్ధి చెందుతున్న కొంపల్లి మున్సిపాలిటీని ప్రణాళికాబద్ధంగా మరింత అభివృద్ధి పరచాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి మున్సిపా లిటీ స్పెషల్ ఆఫీసర్ చంద్రమోహన్ రెడ్డి, కమిషనర్ కృష్ణారెడ్డి, మేడ్చల్ ఏసిపి వెంకట్ రెడ్డి, సిఐ హనుమాన్ గౌడ్, ఇంజనీరింగ్, ఇరిగేషన్‌లతో పాటు పలు విభాగాలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

## చాచా నెహ్రూ ఆదర్శ నేత.... పిల్లలు అంటే ఆయనకు ప్రాణం

- ఐక్యమత్యం కోసం పనిచేసిన ఆదర్శనేత చాచా నెహ్రూ - కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి



**కూకట్ పల్లి, మే 27 (ప్రజా జ్యోతి) :** చాచా నెహ్రూ ఆదర్శ నాయకుడని ఆయన పాలనను ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఉందని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన 61 వ వర్ధంతి సందర్భంగా చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత స్వతంత్ర గ్రామంలో చాచా నెహ్రూ కీలకంగా పాల్గొన్నారని అన్నారు. ప్రజల ఆదరాభిమానాలతో చాచా నెహ్రూను మహాత్మా గాంధీ భారత ప్రధానిగా ఎంపిక చేశారని కొనియాడారు. చాచా నెహ్రూ ను ఈ తరం రాజకీయ నేతలు ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. సామ్రాజ్యవాద బాధితులుగా (భారతదేశం ఒక వలస రాజ్యం) మనం ఐకమత్యంగా ఉండాలని భావించి, చైనీయులు సోదరులు)అనే మాటలలో నెహ్రూ తన భావాన్ని వ్యక్తం చేశారనీ అన్నారు. అభివృద్ధి చెందుతున్న దేశాల మధ్య సోదర భావం, ఐకమత్యానికి ఆయన అంకితం అయ్యారు. నెహ్రూ స్వాభావికంగా ఒక సామ్యవాద దేశం మరొక సామ్యవాద దేశం పై పోరుసల్పదని భావించారన్నారు. ఏ సందర్భంలో నైనా భారతదేశం చొరబడలేని మంచు గోడలైన హిమాలయాల వెనుక సురక్షితమని భావించారు. చైనా ఉద్దేశాలు, సైనిక సామర్థ్యాల ముందు రెండూ కూడా తప్పని తేలాయి. చైనా ఆక్రమించుకున్న వివాదాస్పద ప్రాంతాల్లో వారిని ఎదుర్కోవాలనే ఆలోచనను - "వారిని (చైనీయులను)బయటకు విసిరేయండి"-అనే జ్ఞప్తికి ఉంచుకోదగిన ప్రకటనలో సైన్యాన్ని ఆదేశించారు-చైనా ముందస్తు దాడిని ప్రారంభించిందన్నారు. పోరుగు దేశాలతో ఇవ్వాల్సిన మర్యాద ఇచ్చేవారు ఆ దేశం తోక ఆడిస్తే చూసి ఊరికనే వారు కాదని గుర్తు చేశారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు తమ్మినేని ప్రవీణ్ కుమార్, మేకల మైకల్, ఫణీంద్ర కుమార్, అరవింద్ రెడ్డి, దేవ సహాయం, పొన్నం రజిత, యమునా, రామకృష్ణ రెడ్డి,గిరి నాయుడు, వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ రమబాయ్ గొప్ప మానవతవాది

- సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్



**కుత్బుల్లాపూర్ మే 27(ప్రజాజ్యోతి) :** అంబేద్కర్ సతీమణి రమా బాయ్ 89వ వర్ధంతి సందర్భంగా షాపూర్ నగర్‌లో వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రామాబాయ్ ఓపిక వల్లే అంబేద్కర్ చదువుకొని, ఈ దేశ ప్రజల కోసం అత్యున్నతమైన రాజ్యాంగం రాయగలిగారని,తన నలుగురి సంతానంలో 3 చనిపోయినప్పటికి ఎంతో దుఃఖం ఉన్నప్పటికి అన్నింటిని దిగమించుకొని అంబేద్కర్ సహకరించరాని అలాంటి గొప్ప మానవత వాది జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోని పనిచెయ్యాలని కార్యకర్తలను కోరారు. ఈ సమావేశానికి మండల కార్యదర్శి స్వామి, సహాయ కార్యదర్శులు హరినాథ్,రాములు, కార్యవర్గ సభ్యులు నర్సింహారెడ్డి, నాగయ్య, కనకయ్య,విట్టల్,ఎల్లం తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వము ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

**మునిపల్లి మే 27(ప్రజా జ్యోతి) :** 2023 లో రాష్ట్రములో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీలను అమలు చేయాల నీ ఆటో యూ నియన్ సంఘం నాయకులు శ్యామేలు డిమాండు చేశారు.ప్రజా జ్యోతి తో ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఓట్లను రాబట్టేందుకు అనేక వాగ్దానాలు చేసిన కాంగ్రేసు గెలుపొందాక పూర్తీగా మర్చిపోవడం సరైంది కాదన్నారు.నర్సాపూర్ నుంచి హైదరాబాద్ వరకు ఆటో డ్రైవర్ల సంఘాలు ఐక్య కార్యాచరణ, ప్రణాళికను సిద్ధం అవుతోంది అని అన్నారు. డిమాండ్ల సాధనకు పోరాటాలు చేయటం తప్పటము లేదన్నారు.

తెలంగాణ రాష్ట్ర సాధన లో అమరులైన ఆటో డ్రైవర్లు సంఘనాయకులు ఆత్మ శాంతి,డిమాండ్ల సాధనకు నివాళులు అర్పిస్తూ రాష్ట్ర అసెంబ్లీ నీ ముట్టడిస్తామని హెచ్చరించారు. ప్రభుత్వము మహిళలకు కల్పించిన ఉచిత బస్సు సవుకర్యముతో. వ్యాపారాలు కాక తమ కుటుంబాలు రోడ్డున పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఆటో డ్రైవర్లు ఐక్యంగా ఉండి తమ హక్కులను సాధించుకోవాలని పిలుపు ఇచ్చారు.ఈ కార్య క్రమంలో ఆటో డ్రైవర్లు లక్ష్మణ్,నర్శీములు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# 2లక్షల 50వేల రూపాయల ల్ఓసీ అందజేసిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

జగిత్యాల్ టౌన్,మే 27, (ప్రజాజ్యోతి)
జగిత్యాల పట్టణ 6వ వార్డు కి చెందిన కొలగాని గంగ భర్త రాజేందర్ వెన్నెముక సంబంధిత వ్యాధితో భాదపడుతుండగా గంగ ఆరోగ్య పరిస్థితిని స్థానిక



నాయకులు కోలగాని సత్యం జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే నిమ్స్ లో శస్త్ర చికిత్స నిమిత్తం సీఎం సహాయ నిధి ద్వారా 2 లక్షల 50వేల రూపాయల ల్ఓసీ మంజూరు చేసి మంగళవారం రోజున వారి కుటుంబ సభ్యులకి జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్ లో అందజేసిన జగిత్యాల శాసన సభ్యులు డా.సంజయ్ కుమార్. 2 లక్షల 50 వేల ల్ఓసీ రావడానికి కృషి చేసిన ఎమ్మెల్యేకి గంగ కుటుంబ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కొలగాని సత్యం కూతురు రాజేష్ ఓద్ది రామ్మోహన్ రావు కత్రోజీగిరి చిట్ల మనోహర్ జంగిలీ శశి తదితరులు పాల్గొన్నారు.

# క్షయ వ్యాధి ప్రాణాంతకం కాదు

## -టీబి సూపర్వైజర్ మహేష్

జగిత్యాల రూరల్, మే 27, ప్రజాజ్యోతి:
క్షయ వ్యాధి ప్రాణంతకం కాదని, దీనికి చికిత్స ఉందని టీబి సూపర్ వైజర్ మహేష్ మాట్లాడుతూ టీ బి ముక్తభారత్ కార్యక్రమం జిల్లాలోని బుగ్గారం



మండలం చిన్నాపూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలోమహేష్ మాట్లాడుతూ క్షయ వ్యాధి రాకుండా పలు జాగ్రత్తలు పాటించాలని ప్రజలను కోరారు. క్షయ ప్రాణాంతకం కాదని ట్రీట్మెంట్ చికిత్స ఉందని డాక్టర్ల ద్వారా నిరూపితమైందని తెలియచేశారు ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ టీ మహేందర్ , పంచాయతీ కార్యదర్శి సిద్దం సతీష్ కుమార్, సిహెచ్ఓ శ్రీనివాస్ , హెల్త్ స్టాప్ మహేష్, శోభన్, వెంకటేష్, మహేందర్, ఎంఎల్ హెచ్పి సౌమ్య, ఏఎన్ఎం జయసుధ , ఆశ కార్యకర్త సునంద, వెలుగొండ ఆశా కార్యకర్తలు చిన్నాపూర్ ప్రజలు పాల్గొనగా వైద్య సిబ్బంది టీ బి పరీక్షలు నిర్వహించారు.

# బయో మైనింగ్ ను పరిశీలించిన ప్రత్యేక అధికారి

మెట్ పల్లి ప్రతినిధి, మే 27, ప్రజా జ్యోతి :

మండల రెవెన్యూ ఏ.సి.ఎల్.బి మున్సిపల్ ప్రత్యేక అధికారి బిఎస్ లతా దంపింగ్ యార్డ్ లోని బయో మైనింగ్ ద్వారా వచ్చే ఎరువు పరిశీలించి, రేగుంట



లో ఉన్నటువంటి నర్సరీని పరిశీలించారు. బిఎస్ లతా మాట్లాడుతూ రాబోయే వర్షాకాలం దృశ్య ప్రజలకు ఇచ్చే రకరకాల పూల మొక్కలను నాటాలని రోడ్డుకు ఇరువైపులా అవెన్యూ ప్లాంటేషన్ నాటాలని ఆదేశించినారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ టి మోహన్, ఆర్డీవో ఎన్ శ్రీనివాస్, ఎమ్మార్వో శ్రీనివాస్, డి ఈ నాగేశ్వరరావు, ఏఈ తిరుపతి, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు, ముజీబ్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్ తో రెండు పాడి గేదెలు మృతి



కొనరావుపేట:మే. 27(ప్రజాజ్యోతి)
మండలం లోని నిమ్మపెల్లి గ్రామంలో కూస చిన్న రాంరెడ్డి అనే రైతు కు చెందిన రెండు పాడి గెదలు విద్యుత్ షాక్ గురై మృతి చెందాయి బాధిత రైతు తెలిపిన వివరాల ప్రకారం రోజు మాదిరిగానే గేదలను గ్రామ శివారులో మేతకు తీసుకువెళ్లాడు ఈ క్రమంలో విద్యుత్ స్తంభం నుండి వైర్లు కింద పడి ఉ ఒడగ గేదెలకు తగలడ%శ%తో తో షాక్కు గురై అక్కడికక్కడే మృతి చెందాయి గమనించిన రైతు గేదలు మృతి చెందడం తో బోరున వినిపించాడు సుమారు లక్ష యాబై వేల రూపాయల నష్టం జరిగిందని బాధితుడు వాపోయాడు తనకు నష్టపరిహారం అందెల కృషి చేయాలని ప్రభుత్వాన్ని కోరడు

# భాదితులకు అండగా ఉంటాం

## సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి

కోనరావుపేట:మే. 27(ప్రజా జ్యోతి)
మండల కేంద్రంలోని బావుసాయిపేట గ్రామానికి చెందిన పంబాల భూమయ్య గతంలో కరెంటు షాక్ తో మృతి చెందగా సెస్ ధ్వారా తన కుటుంబానికి మంజూరుయిన రూ 5లక్షల చెక్కును భార్య అనితకు సెస్ వైస్ చెర్మన్ దేవరకొండ తిరుపతి అంద చేశారు. ఇందులో సెస్ ప్రతినిధులు బైరాగోని మల్లయ్య షేక్ రహీమ్, సెస్ ఏఈ దివ్య, గంగాధర్ తిరుపతి యుసాఫ్, షాదుల్ పాల్గొన్నారు



# కొండగట్టు కేంద్రంగా రేషన్ బియ్యం దందా

- ఇక్కడనుండే మహారాష్ట్రకు ఎగుమతి
- మైనార్లతో బియ్యం సేకరణ
- సన్నాలైన అమ్మేస్తున్నారు
-"మామూలోళ్ళ"లాగా సంబంధిత అధికారులు

మల్యాల ,మే 27,ప్రజా జ్యోతి:
జగిత్యాల జిల్లా మల్యాల మండలం ముత్యంపేట గ్రామం కొండగట్టు కేంద్రంగా రేషన్ బియ్యం దందా జోరుగా సాగుతుంది. సంపన్నుల లాగా పేద ప్రజల కడుపు సన్నపు బియ్యం అన్నంతో నింపాలన్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వలా ఆకాంక్షను దెబ్బతీసే విధంగా కొంతమంది అక్రమార్కులు రేషన్ బియ్యం దందాను కొనసాగిస్తున్నారు . దొడ్డు బియ్యం అన్నం తినలేక దొడ్డు బియ్యం అమ్ముకొని సన్నబియ్యం కొనుక్కునే పరిస్థితి ఉందన్న వాదన విన్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వలు రేషన్ బియ్యం దందాకు చెక్ పెట్టాలనే ఉద్దేశంతో పేదలకు సన్నబియ్యం పంపిణీ మొదలుపెట్టింది. రేషన్ దుకాణాలలో సన్న బియ్యం పంపిణీ చేసిన రేషన్ బియ్యం దందా ఆగడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని పలు గ్రామాల నుంచి సేకరించిన బియ్యాన్ని ముత్యంపేట గ్రామం కొండగట్టు పరిసర ప్రాంతాల్లో నిలువచేసి ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేసి కొంతమంది అక్రమార్కులు సొమ్ము



చేసుకుంటున్నారు.
- ఇక్కడనుండే మహారాష్ట్రకు ఎగుమతి
మండలంలో పంపిణీ చేసిన రేషన్ బియ్యాన్ని కొండగట్టు పరిసర ప్రాంతాల్లో నిలువ చేస్తున్నట్లు స్థానిక ప్రజలకు తెలుపుతున్నారు. నిలువ చేసిన బియ్యాన్ని గుట్టుచప్పుడు కాకుండా అర్ధరాత్రి సమయంలో లోడ్ చేసి ఇక్కడనుండే మహారాష్ట్ర ఎగుమతి చేస్తున్నట్లు వినికిడి . దీనికి తగ్గట్టుగానే గతంలో విశ్వసనీయ సమాచారం మేరకు సివిల్ సప్లై అధికారులు పోలీస్ లు కొండగట్టు పరిసర ప్రాంతాలను జల్లెడ పట్టగా ఒక నిర్మానుష ప్రాంతంలో గుడిసె లో 63 బస్తాల రేషన్ బియ్యాన్ని గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. అయితే ఆ గుడిసె వేసింది ఎవరు? అందులో బియ్యం నిలువ చేసింది ఎవరు? అనేది ఇప్పటివరకు తెలియ రాలేదు.



- మైనర్లతో బియ్యం సేకరణ
పైసే పరమావధిగా భావించే అక్రమార్కులు మైనర్ లతో రేషన్ బియ్యం సేకరణ చేపిస్తున్నారు. రేషన్ బియ్యం సేకరిస్తున్న సమయంలో పోలీసులు పట్టుకున్నట్లయితే మైనరు లా పై కేసు పెట్టకుండా కౌన్సిలింగ్ ఇచ్చి వదిలేస్తారనే ధీమాతో అక్రమార్కులు మైనర్ లకు డబ్బుల ఆశ చూపించి ఈ రొంపిలోకి లాగుతున్నారు.వారు నడిపే ద్విచక్ర వాహనానికి నెంబర్ ప్లేట్లు ఉండవు. వారికి డ్రైవింగ్ లైసెన్స్ ఉండదు.మండల కేంద్రంలోని అధికారిక క్షేత్రమైన బ్లాక్ చౌరస్తా నుండి ఫిట్నెస్ లేని ద్విచక్ర వాహనాలతో చెక్కర్లు కొడుతు ఓవర్ లోడ్ బియ్యం సంచులు వేసుకొని వెళ్లిన వారిని ప్రశ్నించే నాథుడే కరువయ్యాడు.
- సన్నాలైన అమ్మేస్తున్నారు
రేషన్ దుకాణాలలో పంపిణీ చేసిన సన్నబియ్యాన్ని కొంతమంది దళారులకు అమ్మేస్తున్నారు. గతంలో దొడ్డు బియ్యం 12 నుంచి 15 రూపాయల వరకు కొనుగోలు చేసిన అక్రమార్కులు సన్నబియ్యాన్ని 20 నుంచి 25 రూపాయల వేల కట్టి సేకరిస్తున్నట్లు సమాచారం. సంక్షేమ పథకాలకు రేషన్ కార్డుతో ముడి పెట్టడంతో ప్రతి ఒక్కరు రేషన్ కార్డును తీసుకుంటున్నారు. రేషన్ కార్డ్ ఉండి బియ్యం తీసుకోకపోతే కార్డు రద్దు అవుతుందన్న భయంతో రేషన్ బియ్యాన్ని తీసుకొని బ్లాక్ మార్కెట్లో అమ్మేస్తున్నారు. దీనివల్లే దొడ్డు బియ్యం సన్న బియ్యం ఏవైనా రేషన్ బియ్యం దందా మూడు పువ్వులు ఆరు కాయలు అన్నట్లుగా సాగుతూ వస్తుంది.
-"మామూలోళ్ళు" లాగా సంబంధిత అధికారులు
రేషన్ బియ్యం దందా జోరుగా సాగుతున్న సంబంధిత అధికారులు మాత్రం "మామూలోళ్ళ"లాగా వ్యవహరించడం ఏంటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు రేషన్ బియ్యం దందాపై ఉక్కు పాదం మోపాలని,రెక్కీ నిర్వహించి రేషన్ బియ్యం నిల్వ చేసిన స్థలాలను గుర్తించి సంబంధిత వ్యక్తులపై కేసులు బుక్ చేసి కఠిన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# అల్లిపూర్ గ్రామాన్ని మండలంగా చేస్తామని మాట ఇచ్చి మరిచిన అన్ని పార్టీల నాయకులు

## అధికార పార్టీలో ఉన్నా ఇద్దరు పెద్ద నాయకుల స్పందన కరువయిది

## అల్లిపూర్ గ్రామానికి మండలంకు కావలసిన అన్ని వసతులు, గవర్నమెంట్ ల్యాండ్స్ ఉన్న ముందుకు రాని ప్రభుత్వం

## చుట్టుపక్కల ఉన్న 10 గ్రామాల తాజా మాజీ సర్పంచులు అల్లిపూర్ గ్రామాన్ని మండలం గా చేయాలని తీర్మానం చేసారు

రాయికల్ మే 27 (ప్రజా జ్యోతి)

జగిత్యాల జిల్లాలోని రాయికల్ మండలం లోని గత ఎన్నికల్లో అల్లిపూర్ మండలం పై అన్ని పార్టీల నాయకులు హామీ ఇచ్చినప్పటికీ నేటికి అమలు అవ్వలేకపోవడం బాధకారం గతంలో బీఆర్ఎస్ పార్టీ రాయికల్ మండలంలో మరొక్క మండలం చేయాలనీ తిన్మారం చేయగా జగిత్యాల లో భారీ బహిరంగ సభ లో కెసిఆర్ ఒడ్డె లింగపూర్ పేరును ప్రతిపాదించారు. కానీ ఆ గ్రామం మౌలికవసతులు లేకపోవడం చుట్టుపక్కల ఉన్న బీసీ నాయకులు అక్కడ మండలం ఒప్పుకోకపోవడం,జగిత్యాల జిల్లాకు దూరంగా ఉండడంతో చాలా గ్రామాలు వ్యతిరేకిచ్చాయి. దానికి అనుగుణంగా గత శాసనసభ ఎన్నికల్లో అన్ని పార్టీ నాయకులు అల్లీపూర్ గ్రామాన్ని మండలం చేస్తామని మాట ఇచ్చారు. అల్లీపూర్ రాయికల్ మండలం లో మేజర్ గ్రామంగా ఉన్నది. అల్లీపూర్ మొత్తం వైశాల్యం 2523 హెక్టార్లు ఉన్నది. అల్లీపూర్ లో వ్యవసాయేతర వినియోగంలో ఉన్న భూమి 259 హెక్టార్లు ఉండగా, ఫారెస్ట్ 311 హెక్టార్లు, బంజరు భూమి 260 హెక్టర్లు, గా ఉండి మేజర్ విలేజ్ గా ఉన్నది. చుట్టుపక్కల ఉన్న గ్రామాలన్నీ 10 గ్రామాల తాజా మాజీ సర్పంచులు గత ఎన్నికలకు ముందు గత ప్రభుత్వనికి, ఇప్పటి ప్రభుత్వానికి తీర్మాన కాపీలు ఇచ్చినప్పటికీ ఎక్కడేసిన గొంగడి అక్కడే అన్నట్లు నేటికీ యమునా తీరుగా ఉన్నది. కానీ మా ఎన్నో ఏళ్ల నిరక్షణ మా యొక్క అల్లిపూర్ మండల కల ఎప్పుడు తీరును మా కల ఎప్పుడు నెరవేరును. అని వాపోతున్న అల్లీపూర్ గ్రామస్తులు. అల్లిపూర్ పై ప్రేమ



అనురాగాలు వలకబోస్తున్న రాజకీయ నాయకులందరూ కూడా త్వరలోనే మా ఆశలన్నీ ఆవిరి కాకుండా ఉజ్వల భవిష్యత్తుపై ఉదయించే సూర్యుడిలా మండలం ప్రకటిస్తారని ఆశిస్తున్నాం అన్నారు. మండలమైతే ఎందరికో ఉపాధి అవకాశాలతో పాటు మిగతా చుట్టుపక్క గ్రామాలకు కూడా రవాణా సౌకర్యం అందుబాటులో ఉంటుంది. జిల్లాకు దగ్గర ఉన్నదున పరిపాలనపరంగా సౌలభంగా ఉంటుందని దీనిని దృష్టిలో పెట్టుకొని ఇప్పటికైనా ఈ ప్రభుత్వం త్వరలోనే అల్లిపూర్ మండలాన్ని ప్రకటిస్తారని ఆశిస్తున్నాం అని అన్నారు.
గ్రామాస్థుల మాటలు అల్లిపూర్ గ్రామం కోసం మేము ఎన్నో ధర్నాలు, రాస్తారోకోలు, చేసాము. అందరి నాయకులు దగ్గరకి ఎన్నోసార్లు పోయి అల్లీపూర్ గ్రామాన్ని మండలంగా ప్రకటించాలని కొరము. అల్లిపూర్ మండలం అయితే చుట్టుపక్కల గ్రామాలు అభివృద్ధి చెందుతాయి. యువకులకు ఉపాధి దొరుకుతుంది. గ్రామస్తుడు (ఏలుముల



భూమయ్య )
అల్లీపూర్ గ్రామస్తుడు అందూర్తి గంగరాజాం మాకు అల్లిపూర్ మండలం కావాలని ఎన్నో రోజుల నుంచి కొట్లాడుతున్నము. మండలం కావడం వలన చుట్టుపక్కల ఉన్న గ్రామాలకు. పోలీస్ వ్యవస్థ అందుబాటులో ఉంటూ, రెవెన్యూ వ్యవస్థ అందుబాటులో ఉండటం వలన ప్రజలకు ఇబ్బంది లేకుండా ఉంటది.
అందుర్తి గంగారాం
ఎమ్మార్పీఎస్ రాయికల్ మండల అధ్యక్షులు దొబ్బల వేణుగోపాల్
అల్లీపూర్ గ్రామాన్ని నూతన మండలం గా త్వరగా ఏర్పాటు చేయాలి ప్రభుత్వం నూతన మండలా ల లిస్ట్ ఇచ్చిన దాంట్లో అల్లిపూర్ గ్రామం కూడా ఉంది రాబోవు రోజుల్లో జూలై లో ఎలక్షన్ లు వస్తె మండలం గా ప్రకటించిన మా గ్రామం పరిస్థితి ఎటు వైపు గ్రామ స్థాయి ఎలక్షన్స్ జరుపుతార లేక మండల స్థాయి ఎలక్షన్స్ జరుపుతారా అర్థం కానీ పరిస్థితి లో



ఉన్నాం దయచేసి జూన్ 15 లోపు మండల కేంద్రంగా గుర్తించి పనులు వేగవంతం చేస్తే మా చుట్టూ ప్రక్కల ఉన్న గ్రామాలకు మరియు మాకు ఒక అవగాహన ఉంటుంది లేక గ్రామ పంచాయతీ ఎలక్షన్స్ కన్నా ముందు ఎంపీటీసీ జడ్పీటీసీ ఎన్నికలు జరిగితే మేము అనగా అల్లిపూర్ గ్రామ మరియు చుట్టూ గ్రామాలు నష్టపోతాయి అనీ ప్రాధేయ పడుతున్నాం అల్లిపూర్ గ్రామం చుట్టూ ప్రక్కల గ్రామాల అన్నిటికీ అందుబాటులో ఉంటుంది నిత్యం ప్రజలు అల్లిపూర్ గ్రామానికి రాకుండా ఉండలేరు ఏ అవసరానికి అయినా కావున ప్రభుత్వం మరియు జిల్లా కలెక్టర్ గారు త్వరగా ఈ మండల ఏర్పాటు కోసం అడుగులు వేయాలని కోరుకుంటూ ఎమ్మార్పీఎస్ రాయికల్ మండల అధ్యక్షులు దొబ్బల వేణుగోపాల్

# క్రీడలు మానసిక ఉల్లాసాన్ని అందిస్తాయి.

## గెలుపొందిన విజేతకు బహుమతి అందజేసిన చల్మెడ



కోనరావుపేట: మే. 27(ప్రజా జ్యోతి)

క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని, యువత క్రీడల్లో రాణించాలని వేములవాడ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ చల్మెడ లక్ష్మీనరసింహారావు అన్నారు. కోనరావుపేట మండలం నిజామాబాద్ గ్రామంలో బావుసాయిపేట మాజీ సర్పంచ్ కేంద గంగాధర్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ ను నిర్వహించగా, ఈ టోర్నీకి ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ చల్మెడ లక్ష్మీనరసింహారావు హాజరై టోర్నమెంట్ ను వీక్షించారు. టోర్నీలో గెలుపొందిన మొదటి విజేత ఫ్రంట్ లైన్ వారియర్స్, రన్నరప్ బహుమతి సుప్రీమ్ స్పాటన్స్ కు బహుమతి అందజేశారు. అనంతరం మాట్లాడుతూ ఆటలో గెలుపు ఓటమి సహజమేనని, క్రీడాకారులు క్రీడా స్పూర్తి పెంపొందించుకోవాలని తెలిపారు. క్రికెట్ టోర్నమెంట్ ను నిర్వహించిన నిర్వాహకులు గంగాధర్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి, సింగిల్ విండో వైస్ చైర్మన్లు భూమిరెడ్డి కాశవేని మహేష్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మల్యాల దేవయ్య, నాయకులు గోపు పరశురాములు, మంతెన సంతోష్, వంశీ, లక్ష్మణ్, మహేందర్, మల్లేశం, శ్రీనివాస్, కాదాసు సంతోష్, జీవన్ గౌడ్, చెకుట మల్లేశం, శివతేజ, తదితరులు పాల్గొన్నారు.


# ఇందిరమ్మ ఇండ్ల ప్రొసిడింగులు అందచేత

కొనరావుపేట:మే. 27. (ప్రజా జ్యోతి)
మండలంలోని సుద్దాల గ్రామపంచాయతీ ఆవరణలో ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆదిశ్రీనివాస్ సహకారంతో ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ ,కాపీలను అందజేశారూ ఈ సందర్భంగా మాట్లాడుతూ నిరుపేద లబ్ధిదారులుగా 29 మంది సభ్యులను తీసుకోవడం జరిగిందనీ మంజూరైన ఇందిరమ్మ ఇళ్లను వెంటనే పూర్తి చేయాలని తెలిపారు గ్రామంలో వచ్చిన ఇందిరమ్మ ఇండ్లను వెంటనే పూర్తి చేస్తే మరికొన్ని వచ్చే విధంగా సహకరిస్తానని ఎమ్మెల్యే తెలిపారు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకునేవారు నిర్ణిత గడువు లోగా పూర్తి చేయాలని తెలిపారు గ్రామానికి 29 ఇందిరమ్మ ఇండ్లను ఇచ్చి సహకరించిన మన వేములవాడ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆదిశ్రీనివాస్ కు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు ఎన్నో ఏండ్ల కల నెరవేరిన సమయం వచ్చిందని తప్పకుండా ఇండ్లు నిర్మించుకుంటామని లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు కచ్చకాయల బాలరాజు సుంకరి రెడ్డి దొబ్బల దేవయ్య నీరటి అరుణ సంజీవ్ బుర్ర జ్యోతి రమేష్ పంచాయతీ కార్యదర్శి అభిలాష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సుంకర పరశురాములు ఉప్పుల గంగయ్య బాధ వేణి శ్రీనివాస్ మాసం జనార్ధన్ ఎర్రవెల్లి సందీప్ బుర్ర మల్లేశం బొడ్డు స్వామి దొబ్బల సంజీవ్ గంగయ్య గ్రామస్తులు పాల్గొన్నారు



# నూతన తాసిల్దార్ ను సన్మానించిన యూత్ కాంగ్రెస్ నాయకులు

వీణవంక మే 27(ప్రజాజ్యోతి)
వీణవంక మండలానికి సాధారణ బదిలీలో భాగంగా తాసిల్దార్ గా అంబటి రజిత బాధ్యతలు చేపట్టగా యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా కార్యాలయానికి వచ్చే వారికి సకాలంలో పనులు



చేయాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు శీలం సురేందర్ రెడ్డి,ఉపాధ్యాక్షులు గంధం బాలాసామి,ప్రధాన కార్యదర్శి సాగంటి చంద్రశేఖర్,దాసారపు రాకేష్,సెక్రటరీ ఓరెం అఖిల్, యువజన నాయకులు ఆవాల రామకృష్ణ,మడ్డి కిషోర్ , మురహరి అజయ్ చింతల గణేష్,ఎన్ ఎస్ యూ ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి గుండేటి మహేష్,దాసారపు వెంకటేష్ యూత్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు మందల అనిల్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# సమతా సైనిక దళ్ నాయకుడికి అమ్మమ్మ వియోగం

ఎన్టిపిసి,(ప్రజా జ్యోతి), మే 27:
పెద్దపల్లి జిల్లా రామగుండం మూడో డివిజన్ న్యూ పోరెడ్డిపల్లికి చెందిన ఎన్టిపిసి పట్టణ కమిటీ సమతా సైనిక దళ్ ప్రధాన కార్యదర్శి, సమతా ఫౌండేషన్ సభ్యుడు చీమల ఆనంద్ అమ్మమ్మ కోట దుర్గమ్మ (85) గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం నాడు మృతి చెందారు. విషయం తెలుసుకున్న సమతా సైనిక దళ్, నేతకాని సంఘం నాయకులు,బంధువులు, మిత్రులు, ఆత్మీయులు చీమల ఆనంద్ నివాసానికి వెళ్లి కోట దుర్గమ్మ భౌతికాయానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అంతే మా వీడుకోలు కార్యక్రమంలో పాల్గొని మృతురాలు పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు. ఈ కార్యక్రమంలో సమత సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్వల్ దుర్గం నగేష్, బిఎస్పి నాయకులు పేగ నరేష్, సమతా సైనిక దళ్ నాయకులు గూడూరి లవన్ కుమార్, జిమ్మిడి శాంతి కుమార్, జిమ్మిడి అశోక్, సానపురి శ్రీనివాస్, చందనగిరి శివప్రసాద్, ఆత్రం హరీష్, నేతకాని సంఘం రామటంకి మల్లేష్, రామటంకి రమేష్, జాడి రాజేష్, జిమ్మిడి శ్రీను, చందనగిరి తిరుపతి, మాల, మాదిగ కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## సీఎం రిలీఫ్ ఫండ్ పేద ప్రజలకు గొప్ప వరం

**జిల్లా కాంగ్రెస్ నాయకులు కోట రాంబాబు**
**టెలికాం అడ్వైజరి కమిటీ సభ్యులు ఉమ్మినేని క్రిష్ణ**

**బోనకల్,మే 27,(ప్రజాజ్యోతి):** మండల పరిధిలోని తూటికుంట్ల గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న బాధిత కుటుంబ సభ్యులకు ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి సిఫార్సు తో ముఖ్యమంత్రి సహా నిధి ద్వారా మంజూరైన చెక్కులను మంగళవారం





వివిధ గ్రామాలకు చెందిన 30 మంది లబ్ధిదారులకు 11 లక్షల రూపాయల విలువ గల చెక్కులను జిల్లా కాంగ్రెస్ నాయకులు కోట రాంబాబు చేతుల మీదుగా పంపిణీ చేశారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం సహాయనిధి పేద ప్రజలకు గొప్ప వరం లాంటిదని అన్నారు,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఎంపీకి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో టీఏసి సభ్యులు ఉమ్మినేని కృష్ణ,ఆత్మ కమిటీ డైరెక్టర్ తుళ్లూరి లక్ష్మీనారాయణ,నల్లమోతు సత్యనారాయణ,మార్కెట్ కమిటీ డైరెక్టర్ అనుమోలు వెంకటేశ్వరరావు,కన్నేటి సురేష్,గొడుగు కృష్ణ, బోయినపల్లి మురళి,సాదినేని రాంబాబు,బండి వెంకటేశ్వర్లు,చంద్ర వెంకట్రావు,నర్సయ్య శాస్త్రి, చిగులుపాటి కృష్ణ,గాలి కృష్ణ,తుళ్లూరి రామయ్య, కమతం లక్ష్మయ్య,తుళ్లూరు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## నూతన తహసిల్దార్ రమాదేవిని మర్యాద పూర్వకంగా కలిసిన బిఆర్ఎస్ నాయకులు

**బోనకల్, మే 27,(ప్రజాజ్యోతి):** నూతన తహసిల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన మద్దెల రమాదేవిని బీఆర్ఎస్ మండల నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శాలవతో సత్కరించి,పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల ప్రజలకు రెవెన్యూ కార్యాలయం పరిష్కార మార్గంగా ఉండాలని, ప్రజా సమస్యల పరిష్కరించడంలో తాసిల్దార్ అనునిత్యం కృషి చేయాలని, న్యాయమైన



ప్రజా సమస్యల పరిష్కారం కొరకు మండల బిఆర్ఎస్ పార్టీ సహకరిస్తుందని ఆ పార్టీ నేతలు హామీ ఇచ్చారు.బిఆర్ఎస్ పార్టీ బోనకల్ మండల అధ్యక్షులు చేబ్రోలు మల్లికార్జునరావు మాజీ జెడ్పిటిసి భానోత్ కొండ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బంధం శ్రీనివాసరావు,వేమూరి ప్రసాద్,పారా ప్రసాద్,గద్దెల వెంకటేశ్వర్లు ,కంచర్ల బాబు,మాజీ సర్పంచ్ రవీంద్రబాబు,ఎనిగేలా మురళి, మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ ముడావత్ సైదా శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో ఉన్నారు.

## ఎన్టీఆర్ జయంతి వేడుకలు ఘనంగా జరుపుకోవాలని పిలుపునిచ్చిన ఖమ్మం నగర కమిటీ



తెలుగుదేశంపార్టీ వ్యవస్థాపకులు మాజీ ముఖ్యమంత్రి వర్యులు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతి ఈ నెల 28న ఘనంగా జరపాలని ఆ పార్టీ పార్లమెంట్ అడాహాక్ కమిటీ సభ్యులు వడ్డె%శీ%. విజయ్ తెలియజేశారు. ఖమ్మం నగరంలోని అన్ని డివిజన్లో అన్న జన్మదిన వేడుకలు ఘనంగా చేయాలని అన్నారు.ఈ నెల 27,28,29 తేదీల్లో కడపలో తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు అలాగే యువ మంత్రి వర్యులు లోకేష్ బాబు నేత్రుత్వంలో తెలుగువారి పండగ మహానాడు ఘనంగా జరుపుకుంటున్నామని దానిలో భాగంగా ఖమ్మం నగర కమిటీ పరిధిలోని అన్ని డివిజన్ లలోని కార్యకర్తలు ఆ మహనీయుని జయంతి ని ఘనంగా జరపుకోవాలని వారు కార్యకర్తలను కోరారు. మరియు జెండా ఎగురవేసి ఆ మహనీయునికి ఘన నివాళులుఅర్పించాలని. అలాగే తెలుగుదేశం అధినేత జాతీయ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు మంత్రి నారా లోకేష్ బాబు చేస్తున్న అభివృద్ధి పార్టీ చేసిన చేస్తున్న కార్యక్రమాలను ప్రజలకు తెలియజేయాలని అన్నారు.

## విజయవంతంగా ముగిసిన ఖమ్మం జిల్లా ఫోటోగ్రాఫి బంద్

రఘునాధపాలెం, ప్రజా జ్యోతి:
ఖమ్మం జిల్లా ఫోటోగ్రఫీ యూనియన్ అధ్యక్షులు వెంకట్, ఖమ్మం టౌన్ అధ్యక్షులు కమతం రఘు, ఆధ్వర్యంలో మే 27 న ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఫోటో స్టూడియోల బంద్ ప్రకటించడం జరిగింది. దీనికి మద్దతుగా నగరం లో 200 ఫోటోగ్రాఫర్ లతో బైక్ ర్యాలీ జరిగింది. కెమెరా ల ధరలు, ఫోటోగ్రాఫి సంబందించిన వివిధ వస్తువుల ధరలు అన్ని పెరగటం తో ఫోటో గ్రాఫి రేట్లు కూడా పెంచుకోవాల్సిన ఆవశ్యకత ఏర్పడింది. ఖమ్మం జిల్లా ఫోటోగ్రాఫి సంఘం అధ్యక్షులు మారగాని వెంకట్ అభిప్రాయపడ్డారు. కావున పెరిగిన ధరలతో సహాకరించవల్సిందిగా కస్టమర్స్ ని కోరడమైనది. ఈ కార్యక్రమం లో ఖమ్మం జిల్లా యూనియన్ కోశాధికారి నీరుడు తిరుపతి రావు,జిల్లా నాయకులు ఒమేగా శ్రీకాంత్, లాస్య అంజి, ఖమ్మం టౌన్ ప్రధాన కార్యదర్శి కే యస్ బాబా,టౌన్ కోశాధి కారి ముడుసు రంజిత్ , ఖమ్మం జిల్లా ఎల్ఈడి ఓనర్స్ అధ్యక్షులు ఆర్ సి సైదులు , స్టూడియో ఓనర్లు, సీనియర్ ఫోటోగ్రాఫర్స్ పాల్గొని బంద్ నీ విజయవంతం చేసారు.



## ఇందిరా మహిళ డెయిరీ కార్యాచరణ వేగవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**ఇందిరా మహిళా డెయిరీ, రాజీవ్ యువ వికాసం, మహిళా మార్ట్ ప్రారంభోత్సవాలపై అధికారులతో సమీక్ష చేసిన జిల్లా కలెక్టర్**

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**
స్థానిక ఇందిరా మహిళా డెయిరీకి సంబంధించి కార్యాచరణ ను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి ఇందిరా మహిళా డెయిరీ, రాజీవ్ యువ వికాసం, మహిళా మార్ట్ ప్రారంభోత్సవంపై అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇందిరా మహిళా డెయిరీ లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పూర్తిచేయాలన్నారు. యూనిట్ల కొరకు పశు గ్రాసం పెంపకానికి చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఇదివరకే ఉన్న గేదెల పాల ఉత్పత్తి పెరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. నాణ్యమైన పశుగ్రాసం పెంపుకు చర్యలు తీసుకోవాలని, ఇందుకై ప్రతి గ్రామంలో రైతులను గుర్తించి వారికి పశు గ్రాసం విత్తనాలు తదితర సహకారం అందజేయాలని, లబ్ధిదారులు, పశుగ్రాస రైతులను టై అప్ చేయాలని అన్నారు.ప్రతి నెల1000 గేదెలు కొనుగోలుకు కార్యాచరణ చేయాలని, జులై నుండి కొనుగోలు ప్రారంభం కావాలని కలెక్టర్ అన్నారు. కొనుగోలుకు వారం వారిగా కార్యాచరణ చేసి, ఏ వారం ఏ ఏ లబ్ధిదారులకు అందజేస్తుంది ప్రణాళిక చేయాలన్నారు.యూనిట్ల గ్రౌండింగ్ పిదప, యూనిట్ల పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ అన్నారు. యూనిట్లు ఉన్నవి లేనివి తనిఖీలు చేస్తూ, వాటికి కావాల్సిన చికిత్సలు,



మందులు అందజేయాలని, పాల ఉత్పత్తి పెరిగేలా లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని అన్నారు. యూనిట్ల ఇన్సూరెన్స్ కొరకు ఇన్సూరెన్స్ కంపెనీలతో చర్చించాలన్నారు.రాజీవ్ యువ వికాసం లబ్ధిదారుల వివరాలు కార్పొరేషన్, బ్యాంకుల వారిగా సిద్ధం చేయాలన్నారు. స్వీకరించిన దరఖాస్తులు పరిశీలన పిదప ఆయా బ్యాంకులకు అందజేయాలన్నారు. ఇప్పటివరకు 7722 ప్రతిపాదనలు బ్యాంకులకు పంపగా, 5183 లకు సమ్మతి అందినట్లు తెలిపారు. జూన్ 2 న అన్ని వర్గాలకు సంబంధించి రాజీవ్ యువ వికాసం మంజూరులు అందజేతకు చర్యలు చేపట్టాలన్నారు.ఖమ్మం నగరంలో అన్ని హంగులతో మహిళా మార్ట్ ప్రారంభోత్సవానికి సిద్ధం అయినట్లు కలెక్టర్ అన్నారు. ఇంకనూ మిగులు ఏర్పాట్లు ఉంటే బుధవారం ఉదయం లోగా పూర్తి చేయాలన్నారు.ఈ సమీక్ష లో డిఆర్డీవో ఎన్. సన్యాసయ్య, ఇడి ఎస్సి కార్పొరేషన్ నవీన్ బాబు, జిల్లా మార్కెటింగ్ అధికారి అలీమ్, జిల్లా బీసీ సంక్షేమ అధికారిణి జ్యోతి, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, జిల్లా గిరిజన సంక్షేమ అధికారిణి విజయలక్ష్మి, ఎల్డిఎం శ్రీనివాస రెడ్డి, జిల్లా ఉద్యానవన అధికారి మధుసూదన్, జిల్లా పశుసంవర్ధక అధికారి డా. శ్రీనివాస రావు, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి డా. పురందర్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య మహిళా క్లినిక్ ను సంధర్శించిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కళావతి భాయ్

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:**
మంగళవారం ఉదయం పది గంటలకు ఖమ్మం అర్బన్ లోని పాత మునిసిపాలిటీలో ఏర్పాటుచేసిన ఆరోగ్య మహిళా క్లినిక్ ను జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. బి.





కళావతి బాయి సందర్శించి మెడికల్ ఆఫీసర్, నర్సింగ్ ఆఫీసర్, వైద్యశాఖ సిబ్బంది అందిస్తున్న ఓ.పి. సేవలను పరిశీలించారు. జిల్లాలోని వివిధ పి.హెచ్.సి.లు, యూ.పి.హెచ్.సి.ల ద్వారా ప్రతి మంగళవారం డాక్టర్లచే రెఫర్ చేసి పంపించబడిన మహిళలతో డి.ఎం.హెచ్.ఓ. డా. బి. కళావతి బాయి మాట్లాడుతూ ఆరోగ్య మహిళా కార్యక్రమం ద్వారా అందిస్తున్న సేవలను వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆరోగ్యమే లక్ష్యంగా ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి ప్రతి మంగళవారం ఉచితంగా కార్పోరేట్ ఆసుపత్రుల స్థాయిలో మహిళలకు నిపుణులైన వైద్యులు, వైద్య సిబ్బందిచే లాబోర్ట్రటరీ పరీక్షలు, సేవలు, మందులు మరియు ఆరోగ్యం పట్ల అవగాహన కల్పిస్తోందని తెలిపారు.మహిళలకు అందించే 8 రకాల సేవలు డయాబెటిస్ (మధుమేహం ), రక్తపోటు, రక్తహీనత, ఇతర సాధారణ పరీక్షలతో పాటు ఓరల్, సర్వైకల్, రొమ్ము క్యాన్సర్ కు సంబంధించిన స్క్రీనింగ్ టెస్టులు, థైరాయిడ్ టెస్ట్, అయోడిన్ లోపం, ఫోలిక్ యాసిడ్, ఐరన్, విటమిన్ బీ 12, విటమిన్ డి పరీక్షలు, సూక్ష్మ పోషకాల లోపాలను గుర్తించి తగిన మందులను అందజేస్తున్నారు.మూత్రకోశ సంబంధిత ఇన్ఫెక్షన్లు, పెల్విక్ ఇన్ఫ్లమేటరీ వ్యాధులకు సంబంధిచిన టెస్టులు, చికిత్సలు, నెలసరి సమస్యలపై పరీక్షలు చేసి వైద్యం అందిస్తున్నారు. పిల్లలు కాని మహిళలకు సంతాన సమస్యలపై ప్రత్యేకంగా పరీక్షలు చేసి అవగాహన కలిగిస్తూ, అవసరమైనవారికి అల్ట్రాసౌండ్ పరీక్షలు కూడా చేస్తున్నారు. మోనోపాజ్ దశకు సంబంధించిన టెస్టులు కూడా నిర్వహించి, రిపోర్ట్స్ ఆధారంగా అవసరమైన వారికి హార్మోన్ రీప్లేస్మెంట్ థెరపీ కూడా చేస్తున్నారు. అంటువ్యాధుల పరీక్షలు చేసి, అవసరమైన వారికి వైద్యం అందిస్తున్నారు. బరువు నియంత్రణ, యోగా, వ్యాయామం వంటివాటిపై అవగాహన కలిగిస్తున్నారు.జనన నియంత్రణ, లైంగికంగా సంక్రమించే అంటువ్యాధులు, రొమ్ము క్యాన్సర్ కోసం మామోగ్రఫీ, అండాశయ , ఇతర క్యాన్సర్ల స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించి మందులు అందిస్తున్నారు. హార్మోన్ పరీక్షలు నిర్వహించి చికిత్సలు కూడా చేస్తున్నారు కాబట్టి వివిధ ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న మహిళలు ఈ ఆరోగ్య మహిళా క్లినిక్ లను సందర్శించి ఆరోగ్యాన్ని పొందాలని, ఇక్కడ ఆరోగ్యం పట్ల ఇస్తున్న ఆరోగ్యవిద్య పట్ల అవగాహనా ఏర్పరచుకొని ఆరోగ్యంగా ఉండడమే కాకుండా వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, నివారణ చర్యలను తెలుసుకొని పాటించాలని, ఆరోగ్యవంతమైన మహిళలు కుటుంబానికి, సమాజానికి, దేశానికి వరం అని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. బి. కళావతి బాయి తెలిపారు. కార్యక్రమంలో డా. దేవిశ్రీ, డా. మెహెనాజ్, గురువమ్మ తదితరులు ఈరోజు సేవలు అందించారు.తదుపరి జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. బి. కళావతి బాయి పల్లె దవాఖాన ' ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్, కోర్టుల సముదాయంలోని ప్రభుత్వ డిస్పెన్సరిని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. బి. కళావతి బాయి సంధర్శించి అందుతున్న సేవల గురించి పేషంట్లతో వాకబు చేశారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

కొత్తగూడెం కలెక్టరేట్, మే 27, ప్రజా జ్యోతి :
వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులను నియంత్రించేందుకు అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఐ డి ఓ సి కార్యాలయం



సమావేశ మందిరంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, వైద్య శాఖ అధికారుల తో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వైద్యశాఖ అధికారులు జిల్లాలో సీజనల్ వ్యాధులు నియంత్రణకు చేపడుతున్న చర్యలు, తీసుకుంటున్న జాగ్రత్తలు గురించి కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వానకాలంలో మలేరియా, ఫైలేరియా, మెదడు వాపు, డెంగీ, చికెన్ గున్యా, టైఫాయిడ్, డయేరియా, అతిసార వంటి వ్యాధులు ప్రబలే అవకాశం ఉందన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో వ్యాధులను అరికట్టవచ్చని తెలిపారు. వర్షపు నీటిని నిల్వ ఉంచకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని సూచించారు.నీరు ఎక్కువగా నిల్వ ఉన్న ప్రాంతాల్లో మలేరియా వ్యాధిని వ్యాప్తి చెంది దోమలు పెరుగుతాయని, నీరు నిల్వ ఉండకుండా చూడాలని అన్నారు. అపరిశుభ్రత దృశ్య సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం లేకుండా, ప్రతి డ్రైన్ ను శుభ్రంగా ఉంచడం, ప్లాస్టిక్ ను తొలగించడం, బ్లీచింగ్, ఫాగింగ్ చేయడం చేయాలన్నారు. ప్రతి శుక్రవారం డ్రై డేను పాటించి శుభ్రం చేయడంతో వ్యాధులను అరికట్టవచ్చని తెలిపారు. శుభ్రమైన ఆహారాన్ని తినాలని, ఆకు కూరలు, కూరగాయలు వండే ముందు శుభ్రంగా కడగాలని, ఉడికించిన ఆహారాన్ని తినాలని ప్రజలకు అవగాహన కల్పించాలి. ఫీవర్ సర్వే, చేయాలని వైద్య శిబిరాల నిర్వహణ చేయాలని ఆయన తెలిపారు. అన్ని ఆసుపత్రులలో వ్యాధి నిర్ధారణ కిట్లు ,మందులు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని పాఠశాలలో విద్యార్థులకు వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించి, నిర్వహించిన పరీక్షల వివరాలు రిజిస్టర్ లో నమోదు చెయ్యాలి. అశ్వస్థతకు గురి అయిన విద్యార్థులకు తగిన వైద్యం అందించాలి. వసతి గృహాలలో కిచెన్ షెడ్ లు ,పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలి. పరిశుభ్రత, సీజనల్ వ్యాధుల నియంత్రణపై వాట్సాప్ సందేశాలు గ్రూపుల్లో పోస్ట్ చేయడం ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగు చర్యలు సూచించారు. ఎక్కడైతే నీరు నిల్వలు ఉంటాయో అక్కడ ఇంకుడు గుంతలు నిర్మాణాలు , అజోళ్ల పెంపకం చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడీ ట్రైబల్ వెల్ఫేర్ మణెమ్మ, జిల్లా వైద్యశాఖ అధికారి భాస్కర్ నాయక్, డీసీ హెచ్ ఓ రవిబాబు, జిల్లా విద్య శాఖ అధికారి వెంకటేశ్వర చారి, జిల్లా మలేరియా అధికారి స్పందన, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, బీసీ సంక్షేమ అధికారి ఇందిరా, పాల్వంచ మునిసిపల్ కమిషనర్ సుజాత, మిషన్ భగీదరా ఈ ఈ లు తిరుమలేష్, నళిని, జిల్లా అదనపు వైద్యశాఖ అధికారి జయలక్ష్మి , జిల్లా అధికారులు, జిల్లా వైద్య శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## భవిత కేంద్రాలను ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలి

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**భవిత కేంద్రాల నిర్వహణ, బడి బాట లపై సమీక్షించిన జిల్లా కలెక్టర్**

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి
స్థానిక జిల్లాలోని భవిత కేంద్రాలను ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో అధికారులతో భవిత కేంద్రాల నిర్వహణపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో 8 భవిత కేంద్రాలు, 14 నాన్ భవిత కేంద్రాలు ఉన్నాయన్నారు. రాబోయే 20 రోజుల్లోపు 8 భవిత కేంద్రాల్లో



టాయిలెట్లు, వాష్ రూమ్ లు ఏర్పాటు చేయాలన్నారు. ఆకర్షణీయ పెయింటింగ్ వేయాలన్నారు. కేంద్రానికి కావాల్సిన పరికరాలు సమకూర్చాలన్నారు.ఎంత మంది పిల్లలకు రవాణా సౌకర్యం కావాలో గుర్తించి, రవాణా సౌకర్యానికి రూట్ మ్యాప్ సిద్ధం చేయాలన్నారు.జిల్లాలో బడి బాట కార్యక్రమం పకడ్బందీగా కార్యాచరణ చేయాలన్నారు. జీరో నమోదు పాఠశాలలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఇంటింటికి వెళ్లి, తల్లిదండ్రులతో ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాలు, బోధనపై చైతన్యం తేవాలన్నారు. పాఠశాలల్లో మిగులు వసతుల కల్పన పనులు వెంటనే చేపట్టాలన్నారు. రి పెయింటింగ్, టాయిలెట్లు, సుందరీకరణ పనులు ఉంటే బడి బాట కార్యక్రమానికి ముందే చేపట్టాలన్నారు.రెసిడెన్షియల్ పాఠశాలల్లో భోజనం పై అధికారులు దృష్టి పెట్టాలన్నారు. రుచి శుచికరమైన భోజనం పిల్లలకు అందేలా చూడాలన్నారు. సిబ్బంది, పిల్లలతో కలిసి భోజనం చేసేలా చర్యలు చేపట్టాలన్నారు.ఈ సమీక్షలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్.సత్యనారాయణ, సీఎంఓ రాజశేఖర్, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మదన్ లాల్ మరణం పట్ల మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ముళ్లపాటి సీతారాములు తీవ్ర దిగ్బ్రాంతి

వైరా (ప్రజాజ్యోతి)
బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, వైరా నియోజకవర్గానికి మాజీ శాసనసభ్యులు బానోత్ మదన్ లాల్ అకాల మరణం ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీకి తీరని లోటుగా ముళ్లపాటి సీతారాములు పేర్కొన్నారు.



మదన్ లాల్ శాసన సభ్యునిగా , పార్టీ అభివృద్ధికి, బలమైన నాయకత్వాన్ని స్థాపించేందుకు చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు.అయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు

## గిరిజన మహిళా సమాఖ్యల ద్వారా ఇసుక ర్యాంపుల ఏర్పాటుకు అన్ని చర్యలు తీసుకోవాలి

**మైనింగ్ శాఖ ఎండి భవేష్ మిశ్రా ఐ ఏ ఎస్**

కొత్తగూడెం కలెక్టరేట్, మే 27, ప్రజా జ్యోతి :
జిల్లాలో పీసా యాక్ట్ ప్రకారం మహిళా సమాఖ్య ల ద్వారా ఇసుక ర్యాంపుల ఏర్పాటు నిర్వహణకు అన్ని చర్యలు చేపట్టాలని మైనింగ్ శాఖ ఎండి భవిష్య మిశ్రా ఐ ఏ ఎస్ అన్నారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయం సమావేశం మందిరంలో గిరిజన సమైక్యల ద్వారా ఇసుక ర్యాపుల ఏర్పాటు , నిర్వహణ కు తీసుకోవలసిన చర్యల పై జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, భద్రాచలం ఐ టిడిఏ పి. ఓ రాహుల్, ములుగు ఐటీడీఏ పీవో చిత్ర మిశ్ర తో కలిసి టిజీ ఎం డి సి, ఐ టి డి ఏ , మైనింగ్ శాఖ



అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో భాగంగా ముందుగా జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ జిల్లాలో ఉన్నటువంటి ఇసుక ర్యాంపుల వివరాలు, ప్రస్తుతం ఇసుక రాంపుల నిర్వహణలో చేపడుతున్న పద్ధతులపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మైనింగ్ శాఖ ఎండికి వివరించారు. అనంతరం మైనింగ్ శాఖ ఎండి భవేష్ మిశ్రా మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజన సొసైటీల ద్వారా ఇసుక ర్యాంపుల నిర్వహణ చేపట్టడం ద్వారా గిరిజన కుటుంబాలు ఆర్థికంగా అభివృద్ధి చెంది వారి జీవనోపాధి పెంపొందించుకోవడానికి ఎంతగానో తోడ్పడుతుందన్నారు. గిరిజన మహిళా సంఘాల ద్వారా ఇసుక ర్యాంపుల నిర్వహణ కు ఐటిడిఏ ద్వారా అవసరమైన వాహనాలు , యంత్ర పరికరాలు సమకూర్చడం జరుగుతుందన్నారు. దీని ద్వారా గిరిజన మహిళా సమాఖ్యలకు మూడు రెట్ల అధిక ఆదాయం సమకూర్తుందన్నారు. ఇసుక ర్యాంపుల నిర్వహణకు ఏజెన్సీ ప్రాంతమైన గిరిజనులకు ఐటీడీఏ , మైనింగ్ శాఖ అధికారులు సరైన అవగాహన కల్పించాలన్నారు. ఏర్పాటు చేసే ప్రతి ఇసుక రాంపులలో మహిళా సమాఖ్యలకు తోడ్పాటు అందించే విధంగా ఐటిడిఏ నుండి ఒక అధికారి అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 8 , ములుగు జిల్లాలో మూడు ఇసుక ర్యాంపులు ఏర్పాటుకు అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. ములుగు , భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో రెండు వారాల్లో ఇసుక ర్యాంపులకు ఏర్పాటుకు ఉత్సాహవంతులైన మహిళా సమాఖ్య సభ్యులను గుర్తించాలన్నారు. ముందుగా ప్రయోగాత్మకంగా ములుగు , భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో ఒక ఇసుక ర్యాంపును ప్రారంభించే విధంగా వారికి శిక్షణ అందించాలని సూచించారు. గిరిజన మహిళలు సమర్థవంతంగా ఇసుక ర్యాంపుల నిర్వహణ చేయడానికి అన్ని విధాల ప్రోత్సాహకాలు అందిస్తామన్నారు. ఈ సమావేశంలో కొత్తగూడెం ఆర్డీవో మధు, భద్రాచలం ఆర్డీవో దామోదర్ రావు, స్పెషల్ ఆఫీసర్ అశోక్ కుమార్, తెలంగాణ ఖనిజాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు మేనేజర్ శంకర్ నాయక్, ఏడి మైన్స్ దినేష్ కుమార్ , సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సస్వంద సేవ సంస్థ స్థలం కేటాయింపు కొరకు మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కమిషనర్ ని కలిసిన సేవా సంస్థ నిర్వాహకులు

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

స్థానిక ఖమ్మం పట్టణంలో గత పది సంవత్సరాలుగా షైనింగ్ హ్యాండ్స్ ఫౌండేషన్ రిజిస్ట్రేషన్ నెం:133/2023 పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజాధరణ పొంది ఎటువంటి లాభాపేక్ష లేకుండా నిరుపేదలకు విద్య ఉపాధి విపత్తుల సమయాల్లో మా






బృందముతో సహాయక చర్యలు అదేవిధంగా అట్టి సమయాల్లో వారికి కావలసినటువంటి సామాగ్రి దుప్పట్లు మంచి సదుపాయాలు భోజనాన్ని అందించడం రక్తదానం అనాధలను అక్కున చేర్చడం దూరప్రాంతాల్లో విద్యను అభ్యసిస్తున్న నిరుపేద విద్యార్థులకు సైకిల్ పంపిణీ ముఖ్యముగా ట్రైబల్ ఏరియాలో విద్యకు పెద్దపీఠం వేస్తూ పుస్తకాల పంపిణీ స్కూల్ ఏర్పాటు చేయడం సోలార్ గ్యాస్ స్టవ్ మంచాలు అందించడం తదితర కార్యక్రమాలతో మేము మా స్వచ్ఛంద సేవా సంస్థను నడుపుతున్నాము మా సంస్థ నందు 30 మంది అనాథ వృద్ధులు పిల్లలు ఉన్నారు. వారిని చేరదీర్చాము కానీ మా సంస్థకు స్థలం లేక ఎన్నో అవస్థలు పడుతున్నాము మా యందు దయవుంచి సంస్థకు స్థలాన్ని కేటాయించగలిగితే మరింత సేవా కార్యక్రమాలు నిర్వహించగలము ఈ స్థల కేటాయింపు గురించి ఖమ్మం మున్సిపల్ కమిషనర్, ఖమ్మం మేయర్ ని మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో షైనింగ్ హ్యాండ్స్ ఫౌండేషన్ ఫౌండర్ ప్రవీణ్ నిమ్మటూరి,సెక్రటరీ కొత్తపల్లి పుష్ప,సలహాదారులు దామర్ల సత్యం,స్టేట్ ఇన్చార్జులు మహమ్మద్ అలీ,గుడిపల్లి సతీష్, ధర్మరాజు వెంకటేశ్వర్లు,లక్ష్మణ్,తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ చట్టాలను సమాజానికి అందజేయడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం

### వనపర్తి జిల్లా ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కలర్చన

**వనపర్తి ప్రతినిధి, మే 27 (ప్రజా జ్యోతి):**
రాజ్యాంగ చట్టాలను సమాజానికి అందజేయడం లో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని వనపర్తి జిల్లా ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి జి.కలర్చన అన్నారు. రాబోయే ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం మే 31 పురస్కరించుకొని వనపర్తి జిల్లా ఉర్దూ మీడియం




పాఠశాలలో మంగళవారం వేసవి కాల బోధన అభ్యసన వృత్యంతర నైపుణ్య శిక్షణ పొందుతున్న ఉపాధ్యాయుల కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి జి.కలర్చన ముఖ్య అతిథిగా హాజరయ్యి మాట్లాడారు. ఉపాధ్యాయులు జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆవిర్భావం, ఈ సంస్థ నందు పొందే ప్రయోజనాలు తెలియపరుస్తూ బాల్య వివాహాలను అరికట్టాలని బాల్య వివాహాల నిరోధక చట్టం గూర్చి, లైంగిక వేధింపుల పోక్సోచట్టం2012, మోటార్ వాహనాల చట్టం, మానవ అక్రమ రవాణా చట్టం, మహిళలు పని ప్రదేశాల్లో లైంగిక వేధింపులకు గాను పోష్ యాక్ట్ 2013, డ్రగ్స్, మత్తు పదార్థాలు, వీటన్నిటి పట్ల అవగాహన కల్గి సమాజంలో విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దే పాత్రలో ఉపాధ్యాయులు కీలకం అని తెలిపారు. మే 31 తేదీన పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా అవగాహన ప్రతిజ్ఞను విధిగా పాటించడం, అదే విధంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కల్పిస్తున్న ఎటువంటి ఫీజు చెల్లించకుండా ఉచిత న్యాయ సహాయం పొందాలని టోల్ ఫ్రీ నెంబర్ 15100 కు సంప్రదించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమం లో భాగంగా డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ జి.ఉత్తరయ్య, అసిస్టెంట్ శ్రీదేవి నిర్వాహకులు, ఉపాధ్యాయులు జి సుదర్శన్ రావు, పారా లీగల్ వాలంటరీ ప్రతాప్ రెడ్డి, ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలు క్షేత్రస్థాయి వరకు అర్హులైన లబ్దిదారులకు చేరాలి

### కేంద్ర ప్రభుత్వం నిధులతో అమలు చేస్తున్న పథకాల పై విస్తృత అవగాహన కలిగించాలి

### దిశ సమావేశం లో మహబూబ్ నగర్ ఎంపి డికె అరుణ

మహబూబ్ నగర్, మే 27 ( ప్రజా జ్యోతి ప్రతినిధి ):
కేంద్ర ప్రభుత్వం నిధులతో వివిధ శాఖల అమలు చేస్తున్న అభివృద్ధి పనులు,పథకాలు క్షేత్రస్థాయిలో అర్హులైన లబ్ధిదారులకు చేరే విధంగా అధికారులు సక్రమంగా అమలు చేయాలని మహబూబ్ నగర్ ఎం పి, దిశ చైర్ పర్సన్ డి కే.అరుణ అన్నారు. మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం(కలెక్టరేట్) లో జిల్లా అభివృద్ధి,పర్యవేక్షణ కమిటీ(దిశ) డి.కె అరుణ అధ్యక్షతన నిర్వహించి జిల్లాలో కేంద్రం అమలు చేస్తున్న వివిధ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు సమీక్షించారు. కేంద్రం ప్రభుత్వం నిధులతో రాష్ట్ర ప్రభుత్వ వాటా నిధులతో వివిధ పథకాలు ఎటువంటి లోపాలు లేకుండా నిరుపేదలకు, సన్న,చిన్న కారు రైతులకు ప్రయోజనం కలిగేలా పర్యవేక్షించి పకడ్బందీగా అమలు చేయాలని అన్నారు.. ఈ సమావేశం వ్యవసాయ శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, మార్కెటింగ్, విద్యాశాఖ, విధ్య సంక్షేమం, మౌలిక వసతుల అభివృద్ధి సంస్థ, పౌర సరఫరాల శాఖ, పశు సంవర్ధక శాఖ, అటవీ శాఖ,విద్యుత్ శాఖ, మహిళా శిశు సంక్షేమం, గిరిజన అభివృద్ధి శాఖల ద్వారా అమలు చేస్తున్న వివిధ పథకాలు సమావేశం లో సమీక్షించారు. రాష్ట్రీయ కృషి వికాస్ యోజన ద్వారా వ్యవసాయ యంత్రీకీకరణ పరికరాలు 50 శాతం సబ్సిడీ పై పంపిణీ చేయుటకు 252 యూనిట్ లకు 72 లక్షల 20 వేల రూ.లు నిధులు కేటాయించినట్లు జిల్లా వ్యవసాయ అధికారి వివరించారు.ఇందులో 13 రకాల వ్యవసాయ యాంత్రీకరణ పరికరాలు ఉన్నట్లు ఆయన తెలిపారు ఇందులో జనరల్ కేటగిరికి 53,65,548, ఎస్.సి.11,05,852, ఎస్.టి.కి 6,48,700 రూ.లు కేటాయింపు చేశారని తెలిపారు. ఈ పథకం కింద రైతులను ఏ విధంగా ఎంపిక చేస్తారని ఎం.పి. అడిగారు. దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు వ్యవసాయ అధికారి వివరించారు. ఎం.పి. డి కె.అరుణ మాట్లాడుతూ పథకం పై అర్హులైన లబ్దిదారులను ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు ఎటువంటి రాజకీయ జోక్యం, ఒత్తిడులు లేకుండా ఎంపిక చేయాలని సూచించారు. జిల్లా కలెక్టర్ స్పందిస్తూ మండల స్థాయిలో, జిల్లా స్థాయిలో ఎంపిక కమిటీ లు ఏర్పాటు చేయాలని, మండల స్థాయిలో పరిశీలన తర్వాత జిల్లా కమిటీకి ఎంపిక కు పంపాలని




ఆదేశించారు. ఈ పథకం కింద అర్హులైన పేదలకు లబ్ధి కలగాలని అన్నారు. రాజకీయ జోక్యం లేకుండా ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుసరించి మండల కమిటీలను ఏర్పాటు చేసి దరఖాస్తులు పరిశీలన చేసి జిల్లా స్థాయి కమిటీకి ఎంపికకు పంపాలని అన్నారు. మండలం వారీ జాబితా పంపించాలని అన్నారు. జాతీయ ఆయిల్ సీడ్ మిషన్ కార్యక్రమం కింద వంట నూనెల ఉత్పత్తికి 2025-26 నుండి వేరు శెనగ సాగుకు కేంద్రం ప్రభుత్వం అమలు చేస్తుందని జిల్లా వ్యవసాయ అధికారి తెలిపారు. వంట నూనెల దిగుమతులను తగ్గించి, విదేశీ మారక ద్రవ్యం ఆదా చేసి దేశీయంగా వంట నూనెల ఉత్పత్తికి ఈ కార్యక్రమం అమలు చేస్తుందని అన్నారు జిల్లాలో 1250 ఎకరాల్లో 3 సంవత్సరాలు పాటు రైతు ఉత్పత్తి సంఘాల ద్వారా వేరు శెనగ సాగు చేయటానికి రెండు సంస్థల్లను ఎంపిక చేసినట్లు తెలిపారు. ఎం.పి. డి.కె.అరుణ మాట్లాడుతూ జిల్లాలో వరి తర్వాత ఎక్కువగా పత్తి సాగు చేస్తారని,ప్రత్యామ్నాయ పంటల సాగు కింద భూ సారం పెరిగేందుకు డిమాండ్ ఉన్న వేరు శెనగ పంట ద్వారా పల్లి నూనె ఉత్పత్తికి ప్రాధాన్యం ఇచ్చి ప్రోత్సహించాలని అన్నారు. వ్యవసాయ రంగం లో నూతన ధోరణులు, సాగు యాజమాన్య పద్ధతులు గురించి రైతులకు అవగాహన సదస్సులు ద్వారా అవగాహన కలిగించాలని వ్యవసాయ అధికారికి సూచించారు.వైద్య ఆరోగ్య శాఖ ద్వారా సీజనల్ వ్యాధులు డెంగ్యూ,మలేరియా,మెదడు వాపు నియంత్రణకు దోమలు పెరగకుండా పారిశుధ్యం,నీరు నిలువ లేకుండా తగిన చర్యలు చేపట్టాలని అన్నారు వర్షాకాలం లో తగిన ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి అన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఈ నెలాఖరు వరకు వర్షా కాలం లో వచ్చే వ్యాధుల నియంత్రణకు పెద్ద ఎత్తున పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో బాగంగా చెత్త తొలగించడం,మురుగు నీరు నిల్వ లేకుండా డ్రైన్ లు,మంచి నీటి సోర్స్ వద్ద నీరు నిల్వ లేకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. క్యాన్సర్ వ్యాధి నివారణకు ముందుగానే గుర్తించి వైద్యచికిత్స అందించేందుకు క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంపు ల పై విస్తృత ప్రచారం గావించి పరీక్షలు నిర్వహించాలని అన్నారు. ముఖ్యంగా ప్రతి 15 రోజుల కొక సారి గ్రామ మహిళా సంఘాల సమావేశంలో డి.అర్.డి. ఏ సమన్వయంతో మెడికల్ ఆఫీసర్,ఆశా, ఏ.ఎన్.ఎం.లు అవగాహన కలిగించి క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించే తగు కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు.. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు జరిగేలా సి.సెక్షన్ తగ్గించేలా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు .మధ్యాహ్న భోజన పథకం,సమగ్ర శిక్ష కార్యక్రమాలు సమీక్షించారు. జిల్లాలో యాసంగి ధాన్యం సేకరణ సమీక్షించారు ధాన్యం సేకరణ సాఫీ గా నిర్వహించాలని,ధాన్యం సేకరణలో మహిళా సంఘాలకు వచ్చే కమిషన్ గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో నేషనల్ లైవ్ స్టాక్ మిషన్ కింద గుడ్లు,పాలు, మాంసం ఉత్పత్తి పెంచేందుకు 50 శాతం సబ్సిడీ తో కోటి రూ. ల వరకు బ్యాంక్ రుణం మంజూరు చేస్తున్నట్లు పశు సంవర్ధక శాఖ అధికారి తెలిపారు. ఇందుకు 108 మంది దరఖాస్తు చేసుకోగా కేవలం 7 మందికి మాత్రమే మొదటి విడత రుణం మంజూరు చేసినట్లు వివరించారు. గ్రామీణ ప్రాంతాలలో గొర్రెల పెంపకం జీవనాధారం కలిగిన వారికి 20 లక్షల మేర చిన్న యూనిట్ గా తీసుకొని లబ్ధి చేకూరే విధంగా బ్యాంకర్ లు రుణ సహాయం అందించాలని ఎం.పి.సూచించారు. వెటర్నరీ డాక్టర్ లకు మండల వారీగా టార్గెట్ నిర్దేశించి అమలు చేయాలని జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారికి సూచించారు. అటవీ శాఖ జింకల పార్క్ అభివృద్ధికి ప్రత్యేక ప్రాజెక్ట్ రూపొందించి సి.ఎస్.అర్.నిధులతో అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. పి.ఎం.సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన స్కీం ను బాగా విస్తృతం గా ప్రచారం గావించాలని అన్నారు నివాస రంగంలో రూఫ్ టాప్ సోలార్ అమర్చాలని లక్ష్యంతో రూపొందించినట్లు తెలిపారు. ఈ పథకం సెంట్రల్ ఫైనాన్షియల్ అసిస్టెన్స్ 60 శాతం ఒక్క కిలో వాట్ 30 వేల రూ.లు 2 కిలో వాట్ల వరకు సోలార్ రూప్ టాప్ కు అమర్చేందుకు అందిస్తోందని అన్నారు.అదనపు ఒక్కో కిలో వాట్ కు 40 శాతం 18 వేల రూ.లు 3 కిలో వాట్ ల వరకు అందిస్తుందని తెలిపారు ఈ పథకంపై గేటెడ్ కమ్యునిటీ లో సోలార్ రూఫ్ టాఫ్ అమర్చేందుకు బాగా అవగాహన కలిగించాలని, తద్వారా ఉచితంగా విద్యుత్ ఉత్పత్తి అయి విద్యుత్ పై ఆదా అవుతుందని అన్నారు. జిల్లాలో మహిళా శిశు సంక్షేమ శాఖ ద్వారా జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న వర్కింగ్ మహిళా హాస్టల్ లో అన్ని వసతులు కల్పించి ఎక్కువ సంఖ్య లో వర్కింగ్ మహిళలు చెర్ విధంగా చూడాలని అన్నారు. వారికి నామ మాత్ర రుసుము తో భద్రత కల్పించడం జరుగుతుందని అన్నారు. బ్యాంకర్ లు వివిధ ప్రభుత్వ శాఖలు ఎం.ఎస్.ఎం. ఈ,పి.ఎం.ఎఫ్.ఈ పథకాలకు రుణ సహాయం అందించాలని కోరారు. డబుల్ బెడ్ రూం పై సమీక్షిస్తూ డబుల్ బెడ్ రూం ఖాళీగా ఉన్న వాటి లో భూమి లేని నిరు పేదలకు కేటాయించాలని కోరారు. జిల్లాలో డి.ఎం.ఎఫ్ నిధుల ద్వారా ప్రధాన మంత్రి క్షేత్ర కళ్యాణ



యోజన పథకం అమలు, గనుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. జిల్లా లో మామిడి పండ్లు ద్వారా వాల్యూ ఆధారిత ఉత్పత్తులు కు ఉద్యాన శాఖ,పరిశ్రమల శాఖ లు ప్రణాళికలు రూపొందించాలని అన్నారు. మున్సిపాలిటీ లలో అమృత్ తదితర పథకాల పై సమీక్షించారు. ఈ సమావేశం లో జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వెంకటేష్,డి.అర్.డి. ఓ నర్సింహులు,వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా కె.కృష్ణ,జిల్లా సహకార అధికారి శంకరా చారి,జిల్లా అటవీ అధికారి సత్య నారాయణ,గనుల శాఖ సహాయ సంచాలకులు సంజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# విలేజ్ పోలీస్ ఆఫీసర్ విధానాన్ని పటిష్టంగా అమలు చేయాలి

### జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్

ఆదిలాబాద్ బ్యూరో మే 27, (ప్రజా జ్యోతి)
విలేజ్ పోలీస్ ఆఫీసర్ విధా నాన్ని ఫటిష్టంగా అమలు చే యాలని జిల్లా ఎస్పీ అఖిల్ మ హాజన్ ఐపిఎస్ తెలిపారు. మండల పరిధిలో ఎలాంటి అ సాంఘిక కార్యకలాపాలు జరు గ కుండా పర్యవేక్షించాలని, రా



నున్న గ్రామ పంచాయతీ ఎన్ని కలకు ప్రతీ ఒక్కరూ సంసిద్ధమై ఉండాలని, ప్రతీ ఒక్క సిబ్బంది విధులను నీతి నిజాయితీల తో నిర్వర్తించాలని అన్నారు. బ్లూ కోర్టు, డయల్ 100 సిబ్బం ది మండల పరిధిలోని ప్రతి ఒక్క గ్రామాన్ని వారానికి ఒక సారి సందర్శించాలని అన్నా రు. మంగళవారం ఎస్పీ తల మడుగు పోలీస్ స్టేషన్ ను, లక్ష్మీపూర్ చెక్ పోస్ట్ ను ఆకస్మి కంగా సందర్శించి పరిశీలించా రు. అనంతరం కోసాయి రైల్వే స్టేషన్ ను సందర్శించి పరిశీలిం చారు. బక్రీద్ సందర్భంగా ఆది లాబాద్ జిల్లా వ్యాప్తంగా 8 చెక్ పోస్టులను నిర్వహిస్తున్నట్లు అందులో భాగంగా మంగళ వారం తలమడుగు మండలం లక్ష్మీపూర్ చెక్ పోస్ట్ ను జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీ ఎస్ ఆకస్మికంగా పరిశీలించా రు.

బక్రీద్ సందర్భంగా జిల్లాలో కి అక్రమంగా అనుమతులు లే కుండా ఎలాంటి పశువుల ర వాణా జరగకుండా వివిధ శాఖ ల సమన్వయంతో చెక్ పోస్ట్ ల ను 24 గంటలు అప్రమత్తంగా ఉంటూ విధులను నిర్వర్తించా లని సూచించారు. తదుపరి తలమడుగు పోలీస్ స్టేషన్ ను పరిశీలించిన జిల్లా ఎస్పీ పోలీ స్ స్టేషన్ పరిసరాలను పోలీస్ స్టేషన్ లో ఉన్న వాహనాలను పరిశీలించి ఎస్సై డి రాధిక కు పలు సూచనలు చేశారు. పోలీ స్ స్టేషన్ పరిశీలన తదుపరి కో సాయి రైల్వే స్టేషన్ కు వెళ్లి రై లు రాకపోకలపై, అక్రమ రవా ణా పై ఆరా తీసి సిబ్బందికి ప లు సూచనలు చేశారు. అదేవి ధంగా సిబ్బందితో మాట్లాడు తూ సిబ్బంది ప్రతిరోజూ నిర్వర్తి స్తున్న విధులను పరిశీలించా రు. ప్రతి ఒక్క సిబ్బందికి గ్రా మాలను కేటాయించి విలేజ్ పోలీస్ ఆఫీసర్ వ్యవస్థను మరింత పటిష్టంగా నిర్వహిం చాలని, గ్రామాల లో జరుగు తున్న ప్రతి ఒక్క సమాచారం తెలుసుకునే విధంగా సమాచా ర వ్యవస్థను పెంపొందించు కోవాలని అన్నారు.గ్రామంలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా పర్యవేక్షిం చాలని, ప్రస్తుతం రానున్నది గ్రా మపంచాయతీ ఎన్నికలు గ్రా మాలను పోలీసుల పాత్ర కీల కంగా వ్యవహరించబడు తుం దని ప్రతి ఒక్కరు అప్రమత్తమై ఉంటూ విధులను నిర్వర్తించా





లని తెలిపారు. అదేవిధంగా మండల పరిధిలో ఎలాంటి రౌడీలకు ఆస్కారం లేకుండా రౌడీ షీట్లను ప్రతి నెల సందర్శి స్తూ ఉండాలని సూచించారు. పోలీస్ స్టేషన్ నందు రిసెప్షన్ పాత్ర కీలకంగా వ్యవహరిస్తుం దని, పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుల పట్ల సక్రమంగా వ్య వహరిస్తూ బాధితులకు సత్వ ర న్యాయం చేసే విధంగా సి బ్బందిని కేటాయించి పరిష్క రించాలని సూచించారు. ప్రతి రోజు ప్రమాదాల నివారణకు సాయంత్రం సమయాలలో డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహిస్తూ ప్రమాదాలను అరికట్టాలని తెలిపారు. ముఖ్యంగా మారు మూల గ్రామాలలో గంజాయి పండించడం వ్యాపారం, చేయ డం, సేవించడం, లాంటివి జర గకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని సూచించారు. స్టేష న్ లో ఉన్న రికార్డులను పరిశీలించి ఎప్పటికప్పుడు నవీకరి స్తూ ఎలాంటి పెండెన్సీ లేకుం డా ఉండాలని సూచించారు. రికార్డుల ను పూర్తిచేసే కోర్టు నందు చార్జిషీట్ దాఖలు చేసి బాధితులకు న్యాయం చేయ విధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై డి రాధిక, ఏఎస్ఐ ఎన్ లక్ష్మణ్, తలమ డుగు పోలీస్ సిబ్బంది తదిత రులు పాల్గొన్నారు.

## అవినీతిలో మునిగిన బిఆర్ఎస్ నేతలు

### నీతులు పలికితే జనం నమ్మరు

### లీక్కర్ కవిత ఎవరికి నీతులు చెబుతారు

### మండిపడ్డ బిజెపి నేత ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్

హైదరాబాద్,మే27(ప్రజాజ్యోతి): బీఆర్ఎస్ పార్టీపై బీజేపీ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ తీవ్రంగా విరుచుకుపడ్డారు. పదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని దోచిన బీఆర్ఎస్ ఇప్పుడు నీతి గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. లిక్కర్ కేసులో జైలు నుంచి వచ్చి కవిత ఎవరికి నీతి పాఠాలు చెబుతోందని అంటూ ప్రశ్నించారు. కుంభకోణాలకు సంబంధించి కేసీఆర్, కేటీఆర్‌లకు నోటీసులు వచ్చాయని, ఇవి రాజకీయ నోటీసులు కాకుండా అవినీతి ఆరోపణలపై విచారణ నోటీసులేనని స్పష్టం చేశారు. కేసీఆర్ ప్రధాన ప్రతిపక్ష నేతగా, ఎమ్మెల్యేగా విఫలమయ్యారు. కేటీఆర్ ఇప్పటికే అనేక విచారణలకు లోనవుతున్నారు. ఇదే సమయంలో హరీష్ రావు, కవిత వంటి నేతలు కూడా అవినీతి ఆరోపణలను ఎదుర్కొంటున్నారు. అందుకే ఈ నేతలు తక్షణం తమ పదవులకు రాజీనామా చేయాలని అన్నారు. ఈటల రాజేందర్‌కు వచ్చిన నోటీసులపై పార్టీ స్థాయిలో చర్చించి తదుపరి కార్యాచరణ చేపడతామని వెల్లడించారు. ఈటలపై విచారణ జరుగుతుంది. ఈ విచారణలో బీఆర్ఎస్ నేతల అవినీతి ఆరోపణలు బట్టబయలవుతాయని మేము ఆశిస్తున్నాం, అని ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ తెలిపారు. కవిత లేఖ బయటకు వచ్చిందన్నదే కాదు.. డీల్ బయటపడినందుకే వాళ్లకు భయం అంటూ బీఆర్ఎస్ నేతలను మరోసారి విమర్శించారు. నీతి ఆయోగ్ 10వ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొనడాన్ని స్వాగతిస్తున్నట్లు ప్రభాకర్ తెలిపారు. అయితే 9వ సమావేశానికి హాజరుకాలేదని గుర్తుచేస్తూ, అప్పుడు ముఖ్యమంత్రి ఎవరినిమిత్తం, ఎందుకోసం గైర్హాజరయ్యారనే ప్రశ్నను ఆయన లేవనెత్తారు. నీతి ఆయోగ్ సమావేశాల ఉద్దేశం రాష్ట్రాలు అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుందన్న దానిపై కేంద్రం నమ్మకం పెట్టుకున్నదని ఆయన అన్నారు. రేవంత్ రెడ్డి ఫెడరల్ స్ఫూర్తితో సమావేశంలో పాల్గొనడం సానుకూల పరిణామం.

## జూన్ 2నుంచి రాజీవ్ యువ వికాసం మంజూరు

మొదటిపేజీ తరువాయి..

ప్రొసీడింగ్స్ ఇవ్వాలని నిర్ణయించినట్లు- మంత్రి సీతక్క తెలిపారు. ఉపాధి అవకాశల కల్పన కోసం రాజీవ్ యువ వికాసం ద్వారా జూన్ 2న లబ్దిదారులకు మంజూరు పత్రాలు అందజేయనున్నామని వెల్లడించారు. రూ. లక్ష లోపు యునిట్లకు మొదటి దశలో ప్రొసిడింగ్స్ ఇవ్వాలని ప్రభుత్వ నిర్ణయించినట్లు- తెలిపారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సం సందర్భంగా రేవంత్ ప్రభుత్వం ఎంపి-కై-న లబ్దిదారులకు మంజూరు పత్రాలను అందించనున్నట్లు- ప్రకటించారు.నిరుద్యోగ యువతకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న ప్రభుత్వం తమదని మంత్రి సీతక్క పేర్కొన్నారు. ఒక వైపు ప్రభుత్వ ఉద్యోగాలను కల్పిస్తూనే.. మరో వైపు స్వయం ఉపాది అవకాశాలను కల్పిస్తున్నామన్నారు. మొదటి విడతలో రూ. లక్ష లోపు యునిట్లకు ప్రొసిడింగ్స్ ఇవ్వాలని ప్రభుత్వ నిర్ణయించిందని, దరఖాస్తు చేసుకున్న నిరుద్యోగులంతా రాజీవ్ యువ వికాసాన్ని సద్వినియోగం చేసుకోవాలని మంత్రి సీతక్క సూచించారు. నిరుద్యోగుల పాలిట వరంగా రాజీవ్ యువ వికాసం నిలుస్తోందని, బడుగు బలహీన వర్గాలు, పేద యువత జీవితాల్లో రాజీవ్ యువ వికాసం వెలుగులు నింపనుందని వ్యాఖ్యానించారు.



## శిల్పారామంలో ఆఫ్రికన్ల సందడి

మొదటిపేజీ తరువాయి..

ను సందర్శించారు. ఒగ్గు డోలు బృందంతో అధికారులు ఆఫ్రికన్ ప్రతినిధులు కు స్వాగతం పలికారు. అనంతరం శిల్పారామం లో తెలంగాణ కళా రూపాలను ఆఫ్రికన్ ప్రతినిధులకు ప్రదర్శించారు. కూచిపూడి, ఒగ్గుడోలు, పేరిణి నృత్యాల ను ఆసక్తిగా తిలకించారు. ప్రదర్శనలకు మైమరిచిపోయిన డెలిగేట్ లు కళాకారులతో కలిసి నృత్యం చేసారు. స్టాల్ లను సందర్శించారు. అంతకుముందు ఎలక్ట్రానిక్, హార్డ్‌వేర్ రంగంలో నూతన ఆవిష్కరణలు ప్రోత్సహించేందుకు ప్రభుత్వం నగరంలో ఏర్పాటు చేసిన టి -వర్క్ ను సందర్శించి నూతన ఆవిష్కరణ లు తిలకించారు. మైండ్ స్పేస్ లోని హార్న్ బిల్ స్టూడియో ను సందర్శించారు. పిల్లలను ఆకట్టుకునే కార్టూన్, సినిమాలకు గ్రాఫిక్స్ రూపకల్పన పై నిర్వాహకులు ఆఫ్రికన్ డెలిగేట్ లకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ముఖ్యంగా హనుమాన్ సినిమాకు హార్న్ బిల్ సంస్థ అందించిన విజువల్స్ ఎఫెక్ట్ ను తిలకించి చప్పట్లతో నిర్వాహకులను అభినందించారు. ఆఫ్రికన్ కంటెంట్ క్రియేటర్ ల హైదరాబాద్ పర్యటన కార్యక్రమాలను రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ సమన్వయం చేస్తుంది.



## వైరా మాజీ ఎమ్మెల్యే మదన్‌లాల్ కన్నుమూత

మొదటిపేజీ తరువాయి..

తెలిపారు. మదన్ లాల్ మరణంతో వైరా నియోజకవర్గంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. పలువురు నేతలు ప్రగాఢ సానుభూతి తెలిపారు. 2014 అసెంబ్లీ ఎన్నికల్లో వైరా నుంచి వైసీపీ తరపున ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. అనంతరం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. 2018, 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ నుంచి పోటీ- చేసి పరాజయం పొందారు. ప్రస్తుతం ఆయన బీఆర్ఎస్ వైరా నియోజకవర్గం ఇంచార్జిగా ఉన్నారు.



Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industria
Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967